ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 9 పేజీలు: 10+4 వెల: 6.50

నాకు స్ఫూర్తి ప్రదాత మన్మోహన్‌జీ: ప్రధాని మోడీ 5లో
ఇ-ఫార్ములా కార్‌రేస్ నిధుల విడుదలపై ప్రభుత్వం ఆగ్రహం 7లో






# నిలువెత్తు నిర్లక్ష్యం!
## అదే మేడిగడ్డ వైఫల్యం

**2019 లోనే తొలిసారి కొట్టుకుపోయిన బ్యారేజి**
**మరమ్మతులకు మొండికేసిన నిర్మాణ సంస్థ**
**విజిలెన్స్ నివేదికలో కీలక అంశాలు బహిర్గతం**
**క్షేత్రపరిశీలన చేసిన విజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్ రతన్**
**ఎన్ఆర్ఎస్ఎల సహకారంతో తనిఖీలు జరిపిన అధికారులు**
**బ్యారేజీ దిగువన డిజైన్ మార్పుతో మరింత నష్టం**
**ఇరిగేషన్ విభాగం కోరినా తప్పించుకుంటున్న ఎల్ అండ్ టి**
**చెల్లాచెదరైన సిసి బ్లాక్‌ల తొలగింపులో బాధ్యతారహిత్యం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 8,ప్రభాత వార్త:** మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు విచారణలో నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం, నిర్మాణసంస్థ లారెన్స్ అండ్ టూబ్రో కంపెనీ బాధ్యతారాహిత్యం అని పేర్కొంటూ ప్రభుత్వంకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మధ్యంతర నివేదికను సమరిసంచినట్లు తెలిసింది. 2019లోనే మేడిగడ్డ బ్యారేజి తొలిసారి కొట్టుకొనిపోయినట్లు విజిలెన్స్ పేర్కొంది. 2019లో వరద తగ్గగానే నవంబర్‌లో గేట్లు వేయడంతో >>2

# ఇది ప్రజాపాలన
## అన్ని హామీలు అమలు చేస్తాం..

**గత ప్రభుత్వ నిర్వాకాలు ప్రజలకు తెలిపాం**
**త్వరలో మరో రెండు గ్యారంటీల అమలు**
**50-100 ఎకరాల్లో హైదరాబాద్‌లో ఐసిటి**
**1000 నుంచి మూడు వేల ఎకరాల్లో 12 ఫార్మావిలేజ్ క్లస్టర్లు**
**ఉభయ సభల ప్రసంగంలో గవర్నర్ తమిళిసై**


గురువారం అసెంబ్లీలో ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ తమిళిసై. చిత్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పుడు జరిగేది ప్రజాపాలన అని రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందరరాజన్ అన్నారు. నప్రజల ఆకాంక్షలకు అనుగునంగా పరిపాలించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజల కోసం, ప్రజల ద్వారా ప్రజాపాలన జరుగుతోందని కితాబునిచ్చారు. నిజమైన ప్రజాస్వామ్య నిబద్ధతతో ప్రజలకు సేవకులుగా ఉండేవిధంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజు గురువారం ఉభయ సభల నుద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా తొలుత ప్రజాకవి కాళోజీ నారాయణ రావు కవితను ప్రస్తావించన తదుపరి మాట్లాడుతూ' తెలంగాణ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా కృషి చేస్తాం. మార్పు, ధర్మబద్ధమైన ప్రగతి కోసం ఒక ఉమ్మడి ఆకాంక్షగా ఇటీవల జరిగిన ఎన్నికలు నిలిచారు. తెలంగాణ ప్రజలు వారి ఆకాంక్షలు ప్రతిబింబించేలా నిజమైన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం గల పరిపాలనను కోరున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు పౌర హక్కులకు, ప్రజాస్వాఇమక పరిపాలనకు నిదర్శనం. ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రజా భవన్ ఎల్లవేళలా తెరిచే ఉంటుంది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిర్థిష్ట >>2


గవర్నర్ ప్రసంగాన్ని పరిశీలిస్తున్న సిఎం రేవంత్



## ఇసుక అక్రమ రవాణాపై
# సిఎం సీరియస్

**విజిలెన్స్, ఎసిబి విభాగాలతో తనిఖీలకు ఆదేశం**
**రాష్ట్రంలో ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీ: సిఎం రేవంత్**
**గనులు, భూగర్భ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి8:** రాష్ట్రంలో ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీని తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చటంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే విధి విధానాలుండే కొత్త పాలసీ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఏపీ,తమిళనాడు,కర్ణాటక తదితర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని చెప్పారు. గురువారం సచివాలయంలో గనులు,భూగర్భ ఖనిజ వనరుల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పుడు రాష్ట్రంలో అమల్లో ఉన్న ఇసుక పాలసీ అవినీతి దందాగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. అన్నిస్థాయిల్లో అక్రమాలు జరుగుతున్నాయని సిఎం అధికారులను అప్రమత్తం చేశారు. నిబందనలు ఉల్లంఘించి జరుగుతున్న ఇసుక క్వారీయింగ్,అక్రమ ఇసుకరవాణాను వెంటనే అరికట్టాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. 48 గంటల్లో అన్ని స్థాయిల్లో అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని డెడ్‌లైన్ విధించారు. రెండు రోజుల తర్వాత విజిలెన్స్, ఏసీబీ విభాగాలను రంగంలోకి దింపాలని అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో వెంటనే తనిఖీలు చేపట్టాలని, బాధ్యులైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టవద్దని సిఎం హెచ్చరించారు. అన్ని రూట్లలో ఉన్న టోల్ గేట్ల వద్ద నమోదైన డేటా ఆధారంగా ఇసుక లారీల అక్రమ రవాణా మొత్తం బయటకు తీయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న ఇసుక రీచ్లు,దంప్లన్నీ తనిఖీలు చేయాలని, తప్పులుంటే జరిమానాలు వేస్తే సరిపోదని, అంతకు మించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక రీచ్‌లన్నింటా సీసీ కెమెరాలున్నాయని అధికారులు ఇచ్చిన సమాధానంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది మార్చి1న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పాదయాత్రకు వెళ్లినప్పుడు మానేరు వాగులో తనుగుల ఇసుక క్వారీకి >>2

# 4 రోజుల బడ్జెట్ అసెంబ్లీ
## బిఎసి సమావేశంలో శ్రీధర్‌బాబు, హరీష్ మధ్య వాగ్వాదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి8:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు 4 రోజులపాటలు నిర్వహించాలని బిఏసీ సమావేశంలో నిర్ణయించారు. ఈనెల 9,10,12, 13వ తేదీల్లో బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిబ్రవరి 9వ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సభలో చర్చించనున్నారు. 10వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. 12,13న బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ జరగనుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత తొలిసారి కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మొట్టమొదటి బడ్జెట్ ఇది. అయితే బీఏసి సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, హరీశ్‌రావు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ భేటీకి గురువారం కెసిఆర్ స్థానంలో హరీశ్‌రావు హాజరయ్యారు. బిఏసీ జాబితాలో పేర్లు >>2



# ఒంటరిపోటీ
## తెలంగాణలో ఎవరితో పొత్తులు లేవు

**ఒక్కో సెగ్మెంట్ నుంచి దాదాపు ఐదుగురు అభ్యర్థుల ఎంపిక: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** తెలంగాణలో ఎవరితో పొత్తులు లేవని, 17 సీట్లలో ఒంటిరిగా పోటీ చేయనున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. గురువారం న్యూఢిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల కోసం బిజెపి నాయకత్వంలో మాట్లాడినట్లు, శుక్రవారం ఎన్నికల కమిటీ సమావేశం అవుతుందన్నారు. రాష్ట్రంలో బిజెపికి అనుకూలంగా వాతావరణం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓటేసిన వారు సైతం బిజెపికి అనుకూలంగా ఉన్నారన్నారు. ఈ రెండు పార్టీలు కుమ్మక్కై బిజెపి గెలవకూడదు అన్నట్లు పనిచేస్తున్నాయన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసినా, బిఆర్ఎస్ ఓటేసినా ఒక్కటే అన్నారు. ఈ రెండు పార్టీలు డూప్ ఫైట్ చేస్తున్నాయన్నారు.

దేశంలో చాలాకొద్ది రాష్ట్రాలలో మాత్రమే కాంగ్రెస్ పోటీలో ఉందని, అందులో తెలంగాణఒకటి అన్నారు. బిఆర్ఎస్ అరకొక సీటు గెలిచినా ఉపయోగం లేదని, గెలవకపోయినా తెలంగాణాకు వచ్చిన నష్టం లేదన్నారు. తెలంగాణలో మొత్తం 17 సీట్లకు బిజెపి సొంతంగా పోటీ చేస్తుందన్నారు. అసదుద్దిన్ ఓవైసి పోటీ చేసే హైదరాబాద్ సీటు కూడా గెలుచుకోవడం కోసం పనిచేస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అంశంపై శుక్రవారం కసరత్తు చేసి, ఒక్కో సెగ్మెంట్ ముగ్గురు నుంచి ఐదుగురు అభ్యర్థులను ఎంపిక చేస్తామని, ఒంటరిగానే 17 స్థానాలలో పోటీ చేస్తామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

**కెసిఆర్ కాలం చెల్లిన ఔషధం**
మనుగడ కోసం మాట్లాడుతున్నారు.. 7లో
మేడిగడ్డ చర్చ పక్కదారికే కెఆర్ఎంబి ఎత్తుగడ: సిఎం రేవంత్





రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం చూపినందుకు కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద గురువారం నిరసన తెలుపుతున్న ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, పంజాబ్ సిఎం మాన్, కేరళ సిఎం పినరయ్, ఫరూఖ్ అబ్దుల్లా, ఏచూరి, డి రాజా తదితరులు

# ఇసుక అక్రమ రవాణాపై సిఎం సీరియస్

>> వెళ్లిన సందర్భాన్ని గుర్తు చేసి... అక్కడ సీసీ కెమెరాలు లేవని అన్నారు. ఈనెల 3వ తేదీన రవాణా విభాగంతో నిజామాబాద్,వరంగల్ రూట్లలో ఆకస్మిక తనిఖీలు చేయించనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. 83 ఇసుక లారీలను తనిఖీ చేస్తే... 22 లారీలకు అనుమతి లేదని గుర్తించారు. ఒకే పర్మిట్, ఒకటే నెంబర్‌తో నాలుగైదు లారీలు ఇసుక రవాణా చేస్తున్నట్లు బయటపడిందని అన్నారు. ఈ లెక్కన 25శాతం అక్రమంగా ఇసుక తరలిపోతుందని సిఎం పేర్కొన్నారు. టిఎస్‌ఎండీసీ కేంద్రంగా జరుగుతున్న అక్రమాలను అరికట్టి,గనులు,భూగర్భ వనరుల విభాగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల అనుమతి లేకుండా నిర్వహించే స్టోన్ క్రషర్స్‌సీజ్ చేయాలని సిఎం ఆదేశించారు. భారీ కాంప్లెక్స్‌లు నిర్మించేటప్పుడు రోడ్లపై కంకర,బిల్డింగ్ మెటీరియల్ వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఆరు మీటర్ల కంటే లోతుగా భూగర్భంలో సెల్లార్లకు తవ్వకాలు చేపడితే నిబంధనల ప్రకారం పన్ను వసూలు చేయాలని ఖనిజ వనరుల శాఖను సిఎం ఆదేశించారు. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేటప్పుడే, అటువంటి భవనాల వివరాలు మైన్స్ అండ్ జియాలజీ విభాగానికి చేరేలా ఇంటిగ్రేటెడ్ ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని సూచించారు. గ్రానైట్,ఖనిజాల తవ్వకాలు,అక్రమ రవాణాను అరికట్టేందుకు జియో ట్యాగింగ్,జీపీఆర్‌ఎస్‌ను వినియోగించాలని సిఎం సూచించారు. గ్రానైట్‌తో పాటు ఇతర క్వారీలకు సంబంధించిన కేసులు ఏమేం ఉన్నాయి.ఏయే ఏజెన్సీల వద్ద ఉన్నాయి. ఇప్పుడున్న పురోగతిపై నివేదికను అందించాలని చెప్పారు. సిఎం వద్ద జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మైన్స్ అండ్ జియాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ మహేష్ దత్ ఎక్కా, మైనింగ్ విభాగం డైరెక్టర్ సుశీల్‌కుమార్‌తో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో పెరిగిన 4లక్షల ఓటర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి8:** పార్లమెంట్ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం తెలంగాణలో ఓటర్ల వివరాలను తెలియజేస్తూ తుది జాబితా విడుదల చేసింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో 4లక్షల మంది ఓటర్లు పెరిగినట్లు ఈసీ తెలిపింది. రాష్ట్రంలో మొత్తం 3,30,37,011 ఓటర్లు ఉన్నట్లు తెలియజేసింది. ఇందులో పురుషులు 1,64,47,132,మహిళా ఓటర్లు 1,65,87,244 మంది ఉన్నారు. 80 ఏళ్లు దాటిన వారు 4,54,230 మంది,దివ్యాంగులు 5,28,405,థర్డ్ జెండర్ ఓటర్లు 2,737 మంది ఉన్నట్లు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారు ఇప్పటికీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. తెలంగాణలో అత్యధికంగా శేరిలింగంపల్లిలో 7,47,726 మంది ఓటర్లు ఉంటే, రాష్ట్రంలో అత్యల్పంగా భద్రాచలంలో 1,51,940 మంది ఓటర్లు ఉన్నారని ముసాయిదా జాబితాలో ఎన్నికల సంఘం వెల్లడించింది.

## బిఆర్‌ఎస్‌కు బిగ్ షాక్
## కాంగ్రెస్‌లోకి పట్నం మహేందర్‌రెడ్డి? 11న మరికొందరు?
## సిఎం రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి దంపతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి8:** పార్లమెంట్ ఎన్నికల ముందు బిఆర్‌ఎస్‌కు ఊహించని షాక్ తగిలింది. ఇప్పటికే ఒక్కొక్కరుగా కీలక నేతలు,సిట్టింగ్‌లు పార్టీని వీడుతున్నారు. ఇప్పుడు ఏకంగా గతంలో మంత్రిగా పనిచేసిన,పార్టీ కీలక నేత బిఆర్‌ఎస్‌కు గుడ్‌బై చెప్పేస్తున్నారు. కాంగ్రెస్‌లోకి మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి వెళ్లనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి,ఆమె భర్త ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి(మాజీ



గురువారం సిఎం రేవంత్‌తో భేటీ అయిన మహేందర్ రెడ్డి దంపతులు

మంత్రి) గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. వారిద్దరూ మర్యాదపూర్వకంగా సిఎంను కలిసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,డీసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి తదితరులతో కలిసి సిఎం నివాసానికి వెళ్లిన మహేందర్‌రెడ్డి దంపతులు... ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి కూడా వీరితో పాటు ఉన్నారు. కాగా, ఈనెల 11వ తేదీన మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రచారం జరుగుతోంది. మరో మూడు రోజుల్లో మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, 15 మంది కార్పొరేటర్లు సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సర్వం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:08/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 339257
2nd Prize Rs.7000/- 03094
3rd Prize Rs.3500/-
11402 15580 29715 30573 36710
49058 52581 57877 74384 91005
4th Prize Rs.200/-
0766 1431 1598 3354 4756 5263 5985
6570 7099 9047
5th Prize Rs.100/-
0802 1057 2559 3086 3586 3785 4994
5103 5860 5886
6th Prize Rs.50/-
0007 1302 3362 4750 6413 7549 8991
0049 1324 3511 4793 6480 7724 9082
0095 1476 3540 4922 6496 7905 9319
0210 1736 3652 4946 6536 7946 9446
0221 1789 3676 4983 6612 8007 9579
0253 1844 3823 5132 6740 8062 9702
0329 1865 3825 5194 6749 8075 9833
0353 1994 3957 5485 6869 8102 9837
0386 2451 3976 5632 6876 8216 9840
0472 2480 4156 5651 6934 8334 9896
0590 2773 4302 5821 6969 8594
0701 2932 4336 5848 7051 8628
0746 3053 4572 5959 7264 8641
0774 3101 4582 6105 7287 8690
1301 3159 4707 6115 7545 8841

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 123100
2nd Prize Rs.7000/- 27180
3rd Prize Rs.3500/-
10173 10481 20201 38952 39820
48370 52430 55735 70148 83800
4th Prize Rs.200/-
0538 2690 2756 2892 5099 5262 6245
6960 7115 7614
5th Prize Rs.100/-
0358 0385 0560 4198 5662 6904 8220
8373 9717 9923
6th Prize Rs.50/-
0021 1214 3064 4483 5594 7510 8627
0066 1254 3127 4592 5834 7586 8761
0265 1457 3187 4621 5845 7616 9263
0409 1471 3237 4623 5939 7633 9333
0425 1473 3247 4651 6125 7758 9356
0430 1551 3490 4677 6338 7795 9364
0441 1770 3524 4740 6427 7884 9557
0485 1878 3624 4779 6484 8009 9667
0791 2064 3786 4827 6515 8036 9962
0839 2366 3957 4834 6523 8047 9992
0862 2433 4032 4867 6768 8066
0963 2547 4036 5085 6804 8157
0971 2623 4074 5213 6974 8232
1164 2837 4115 5446 7057 8409
1168 2890 4182 5577 7082 8467

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:08/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 291581
2nd Prize Rs.7000/- 19553
3rd Prize Rs.3500/-
09018 21920 33878 43702 45229
56668 69161 79370 85849 95169
4th Prize Rs.200/-
0929 1154 1231 1451 2640 3028 5611
7340 9132 9815
5th Prize Rs.100/-
0179 0533 2052 4065 5696 6243 6409
6909 7128 9981
6th Prize Rs.50/-
0057 1090 2826 4606 6169 7268 8782
0068 1288 2928 4785 6202 7280 8867
0200 1359 3012 5025 6639 7281 9127
0266 1388 3314 5135 6655 7331 9271
0272 1450 3338 5159 6667 7421 9337
0423 1559 3599 5241 6690 7776 9381
0429 1667 3723 5489 6745 7921 9791
0448 2003 3743 5655 6769 7972 9861
0449 2131 3755 5656 6773 8012 9921
0613 2171 3780 5661 6873 8034 9973
0674 2387 3798 5684 6996 8158
0772 2545 3961 5693 7033 8292
0916 2579 4430 5848 7089 8294
1009 2695 4474 5992 7146 8655
1052 2766 4482 6033 7233 8713

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 973412
2nd Prize Rs.7000/- 94052
3rd Prize Rs.3500/-
10468 21241 23860 37455 37656
44396 55140 66757 78385 88508
4th Prize Rs.200/-
0971 3598 5100 5510 5744 5828 7002
7273 7843 8297
5th Prize Rs.100/-
0867 1173 2199 2287 3836 4047 4410
4760 4952 5060
6th Prize Rs.50/-
0164 1253 2516 3788 5639 7127 9066
0166 1265 2575 3844 5712 7388 9129
0217 1644 2667 3895 5781 7757 9181
0261 1758 2690 3941 5903 7762 9203
0274 1812 2865 4026 6047 7925 9238
0345 1836 3089 4175 6059 7937 9372
0584 1854 3176 4510 6127 7959 9392
0728 1915 3239 4559 6163 8007 9588
0862 1942 3271 4647 6307 8240 9818
0933 1978 3328 4946 6388 8253 9835
0964 2014 3385 5099 6600 8318
1048 2049 3479 5237 6690 8320
1102 2138 3513 5379 6831 8516
1127 2171 3523 5473 6967 8589
1149 2172 3785 5477 7085 9049

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:08/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 558776
2nd Prize Rs.7000/- 35514
3rd Prize Rs.3500/-
05625 18635 29905 38034 44750
71984 82866 93297 98101 98478
4th Prize Rs.200/-
3428 4192 4283 4577 4632 5315 5546
5615 6070 9723
5th Prize Rs.100/-
0230 0856 1210 1843 4049 6008 8210
8481 8724 9870
6th Prize Rs.50/-
0045 1900 3102 5104 6559 8116 9129
0205 1930 3326 5186 6634 8125 9339
0344 1958 3335 5245 6818 8183 9341
0434 1976 3382 5252 6857 8271 9377
0592 2376 3436 5435 6952 8387 9622
0878 2394 3717 5496 7044 8438 9638
0879 2419 3731 5565 7105 8466 9662
0886 2428 3803 5645 7186 8626 9761
0982 2615 3965 5664 7217 8642 9808
0994 2658 3985 5720 7307 8647 9845
1030 2675 4013 5870 7372 8735
1043 2844 4047 6073 7575 8838
1053 2856 4452 6370 7841 9019
1105 2892 4730 6407 7846 9032
1598 3061 4881 6439 8022 9070

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 479359
2nd Prize Rs.7000/- 32197
3rd Prize Rs.3500/-
41778 42897 45481 79534 87255
87903 89321 91206 94294 97164
4th Prize Rs.200/-
1116 3196 4637 4652 5536 5757 6375
6992 8339 8501
5th Prize Rs.100/-
1810 2028 2247 2827 3220 3497 4738
7479 7573 8696
6th Prize Rs.50/-
0019 2080 3802 5069 6100 7861 8782
0045 2254 3823 5076 6246 7915 8859
0068 2429 3907 5267 6248 7916 9043
0144 2545 4005 5334 6345 7960 9173
0761 2568 4020 5399 6490 8194 9287
0779 2579 4025 5485 6677 8266 9484
0794 2743 4079 5535 6791 8291 9490
0838 2861 4163 5711 6906 8568 9636
1109 2890 4175 5748 6961 8624 9705
1120 3155 4483 5810 6981 8634 9894
1142 3193 4563 5876 7196 8641
1145 3256 4643 5963 7338 8687
1367 3560 4833 6037 7492 8735
1627 3672 4916 6051 7611 8769
1961 3792 4950 6090 7679 8778

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:08/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 617187
2nd Prize Rs.7000/- 83497
3rd Prize Rs.3500/-
11576 16810 20415 53199 59183
63191 65018 72284 89684 96007
4th Prize Rs.200/-
0148 0197 0237 2208 2894 4102 4640
6453 8203 9718
5th Prize Rs.100/-
0088 0353 1320 2226 2584 7100 7647
7937 8584 8786
6th Prize Rs.50/-
0071 1916 2830 4217 5545 7056 8728
0089 1966 2862 4589 5681 7139 8859
0325 2080 2918 4647 5709 7314 9084
0461 2161 2934 4650 5710 7398 9217
0609 2239 2995 4696 5804 7534 9463
0728 2531 3103 4710 5807 7603 9643
0911 2544 3119 5083 6019 7623 9678
0979 2572 3192 5201 6023 7670 9759
1023 2618 3405 5223 6090 7893 9871
1286 2681 3552 5292 6322 7928 9994
1647 2686 3784 5331 6429 8338
1742 2690 4013 5377 6776 8350
1756 2716 4084 5387 6825 8560
1778 2765 4132 5471 6943 8704
1784 2780 4163 5540 7036 8725

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 719133
2nd Prize Rs.7000/- 83972
3rd Prize Rs.3500/-
15620 15843 31582 35888 41973
43275 66302 66474 69142 84989
4th Prize Rs.200/-
0838 0917 1001 1373 1736 2881 3785
8236 9165 9958
5th Prize Rs.100/-
2138 4077 5367 6180 6268 6522 6654
6943 7256 9215
6th Prize Rs.50/-
0053 1289 3091 5113 6605 7976 9293
0226 1315 3122 5115 6652 8080 9385
0248 1413 3176 5126 6697 8227 9528
0438 1882 3262 5286 6837 8275 9533
0564 1915 3265 5479 6838 8276 9570
0605 2085 3385 5495 7217 8293 9637
0614 2096 3399 5543 7224 8446 9753
0794 2097 3603 5582 7345 8509 9785
0814 2270 3651 5661 7410 8595 9866
0852 2322 3969 5834 7443 8926 9910
1115 2359 4029 5862 7559 8939
1125 2453 4128 6080 7570 8944
1126 2526 4530 6220 7705 8958
1135 2884 4594 6350 7764 8994
1208 2943 4646 6441 7792 9282

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:08/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 833449
2nd Prize Rs.7000/- 43648
3rd Prize Rs.3500/-
21410 24214 27750 28672 37863
45869 50649 58547 60560 94219
4th Prize Rs.200/-
0303 0417 0565 2037 2824 4273 5964
7210 8731 8760
5th Prize Rs.100/-
0620 1997 2435 2741 3044 3230 3463
4473 5131 6870
6th Prize Rs.50/-
0339 2234 3402 4690 6406 8022 9448
0519 2296 3417 4722 6426 8176 9636
0567 2356 3471 4737 6452 8231 9790
0655 2496 3750 4746 6609 8357 9823
0778 2510 3819 4900 6882 8469 9884
0939 2511 3855 4923 7083 8568 9922
0957 2561 3880 5159 7094 8758 9926
1050 2585 3907 5307 7214 8836 9946
1116 2587 3999 5454 7465 8937 9985
1120 3105 4010 6014 7500 9044 9997
1232 3123 4181 6048 7565 9088
1444 3133 4403 6236 7593 9286
1582 3248 4515 6288 7631 9290
1967 3298 4630 6303 7794 9304
1988 3372 4663 6350 7918 9417

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 145678
2nd Prize Rs.7000/- 37461
3rd Prize Rs.3500/-
08979 11251 12774 15727 17412
26226 26334 28060 65663 90635
4th Prize Rs.200/-
2576 2966 3427 3768 4283 5006 5186
5534 6638 6919
5th Prize Rs.100/-
0426 1050 1117 2451 2503 3641 5488
6800 6922 8049
6th Prize Rs.50/-
0121 1593 2771 3851 5635 6749 8994
0357 1621 2800 4019 5669 6759 9442
0540 1622 2939 4021 5796 6860 9468
0678 1894 2991 4113 5799 7000 9727
0685 1925 2994 4238 5981 7032 9768
0699 1974 3072 4291 6054 7322 9789
0704 2291 3144 4382 6065 7347 9818
0820 2429 3237 4389 6067 7592 9864
0886 2504 3247 4658 6108 7896 9976
0989 2561 3280 5088 6128 8217 9992
1049 2572 3316 5136 6179 8513
1062 2591 3387 5288 6243 8680
1146 2597 3409 5390 6323 8705
1389 2675 3614 5514 6389 8770
1502 2761 3804 5618 6510 8958

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:08/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 436941
2nd Prize Rs.7000/- 71312
3rd Prize Rs.3500/-
14461 14769 25331 25799 36364
47663 58297 69513 82529 93287
4th Prize Rs.200/-
0742 1120 4425 5424 5707 5896 6880
7078 7429 8962
5th Prize Rs.100/-
3006 3209 3426 3729 3839 6105 6106
6640 6680 9252
6th Prize Rs.50/-
0338 1755 3268 4893 6153 7369 8944
0369 2012 3270 4918 6198 7372 9024
0417 2072 3394 4925 6215 7425 9110
0504 2079 3408 4981 6279 7555 9180
0602 2222 3573 5101 6410 7564 9402
0651 2247 3620 5334 6441 7726 9433
0715 2292 3899 5363 6535 7776 9580
0757 2333 4117 5402 6677 7864 9648
0967 2380 4126 5446 6845 8064 9718
0972 2428 4398 5632 7062 8144 9780
1219 2521 4581 5674 7160 8279
1263 2866 4661 5683 7185 8392
1609 2869 4670 5774 7215 8559
1640 2878 4780 5847 7247 8878
1753 2922 4880 5900 7259 8910


DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 824783
2nd Prize Rs.7000/- 79975
3rd Prize Rs.3500/-
13473 24388 35598 46400 46823
57797 68885 79450 81655 92407
4th Prize Rs.200/-
0256 1499 3759 3962 4945 5344 5883
6431 7871 8938
5th Prize Rs.100/-
0160 0408 2426 3725 5426 6135 6424
8914 9036 9875
6th Prize Rs.50/-
0067 1796 3593 4767 5728 7547 9190
0163 1811 3686 4795 5812 7624 9208
0214 1921 3755 4901 5974 7673 9209
0814 1939 3848 5176 6302 7682 9376
0827 2238 3959 5251 6349 8099 9414
1169 2281 4179 5342 6507 8241 9546
1268 2351 4192 5345 6582 8245 9647
1276 2446 4235 5351 6725 8386 9707
1417 2541 4344 5442 6759 8401 9740
1639 2583 4449 5457 6848 8571 9764
1647 2673 4530 5565 6883 8620
1674 2724 4554 5625 6947 8671
1687 3051 4568 5641 7072 8817
1712 3285 4576 5648 7131 8940
1737 3543 4638 5710 7465 9019

# నిలువెత్తు నిర్లక్ష్యం!

>> మేడిగడ్డ బ్యారేజిదిగువన సిసి బ్లాక్‌లు కొట్టుకొని పోయిన విషయం అధికారులు గుర్తించారు వాటిని మర్మతు చేయాలని కాఫర్ డ్యామ్ తొలగించాలని ఐదు సార్లు కాంట్రాక్టు సంస్థకు విన్నవించినా వారు పట్టించుకోలేదు.2020 మే 18న మరోమారు పెద్ద ఎత్తు మేడిగడ్డ బ్యారేజికి పగుళ్ళు కుంగుబాటుతో నష్టం కలిగినట్లు అధికారులు గురించారు. ఏడో నెంబర్ బ్లాక్ లో 16నుంచి 21 పియర్స్‌వరకు రాప్టలు కొట్టుకొని పోయామయి. పీట్స్ ఆర్ఆర్ పిచ్చింగ్‌లు తొలగించాలని ఏజన్సీ కోరినా కాంట్రాక్టు సంస్థ మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. సబ్‌కాంట్రాక్టర్‌కు ఈ పనులు ఒప్పగించడం వల్ల సబ్ కాంట్రాక్టర్ ఎల్ అండ్ టి ఆదేశాలు పట్టించుకోలేదు.దీనితో ఎల్‌అండ్ టిసంస్థ కూడా తన బాధ్యతను విస్మరించిందని విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది.. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు కారణాలను అధ్యయనం చేయడానికి విచారణకు వెళ్ళిన విజిలెన్స్ శాఖ ఇంజనీరు నిపుణులకు అనేక నిర్మాణ తప్పిదాలు,కాలానుగుణం చేయాల్సినతనిఖీలు చేయకపోవడం, సరైనరీతిలో ప్రాజెక్టు నిర్వహణజరగపోడం వల్ల కలిగిన అనర్థాలు వెలుగులోకి వచ్చాయి. అక్టోబర్ 21 మేడిగడ్డ కుంగుబాటు జరుగగా ఇప్పటికి ఇరిగేషన్ శాఖ, కాంట్రాక్టుకంపెనీ అనేక అంశాలను గోప్యంగా పెట్టడంతో విచారణ ఒక కొలిక్కి రాకుండా అడ్డుపడుతోంది. దీనితో విజిలెన్స్ అధికారులు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సహకారం తీసుకోవడాని నిర్ణయించుకున్నట్లుతెలిసిది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి నిర్మాణం తరువాత కాఫర్ డ్యామ్ పూర్తిగా కూల్చివేయాల్సి ఉండాల్సింది. దానిని కూల్చివేయలేదు. మరోవైపు నీటి పారుదలశాఖ అనుమతిలేకుండానే బ్యారేజి దిగువవైపు డిజైన్ మార్పు చేసి సిమెంట్ కాంక్రిట్ దిమ్మెలను ఏర్పాటు చేయడం కూడా భారీ మూల్యం చెల్లించుకొనే పరిస్థితితులు తలెత్తేలా చేశాయని విజిలెన్స్ విచారణలో వెల్లడైనట్లు సాంకేతిక నిపుణులు అంటున్నారు. బ్యారేజిలోకి నీరు సాఫీగా ప్రవహించేందుకు వీలుగా కాఫర్‌డ్యామ్ వ్యర్థాలను పేరుకుపోయిన మట్టిని తొలగించి ఆప్రాంతం మొత్తం నీటి నిల్వకు ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహ వేగంకు అనుకూలంగా అక్కడ డ్రెడ్జ్ చేయాల్సి వుండాల్సింది. అక్టోబర్ నెలలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి కుంగిపోవడంతో జనవరి 9న విజిలెన్స్ విచారణ వేయగా విజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్‌రతన్ తన బృందంతో క్షేత్ర పరిశీలకు వెళ్ళారు. అక్కడ లారెన్స్ అండ్ టూబ్రో కంపెనీ బ్యారేజి నిర్మాణం కోసం ముందస్తుగా నది ప్రవాహం అడ్డుకోవడానికి ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక నిర్మాణలు కాపర్ డ్యామ్ అవశేషాలు పూర్తిగా నది గర్భం నుంచి తొలగించలేదు. నీటి ప్రవాహదారుల వెంట అవి అలాగే వుండటం విజిలెన్స్‌అధికారులు ఒకింత అదరిపోయి ఆశ్చర్యంకు గురైనారు.కాఫర్‌డ్యామ్ పూర్తిగా తొలగించకపోవడంతో దాని మీదుగా నీటి ప్రవాహం అకస్మాత్తుగా బలంగా వేగంతో బ్యారేజి పియర్స్‌ను గేట్లను తాకడం వల్ల కూడా బ్యారేజి దెబ్బతినడానికి మూలకారణమైందనే అంచనాకు విజిలెన్స్ సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మేడిగడ్డ బ్యారేజి ప్రారంభమైన నాటి నుంచి కాఫర్ డ్యామ్ కూల్చివేసి నదిగర్భం నుంచి దానికికి సంబంధించిన మొత్తం సిమెంట్ కాంక్రిట్ వ్యర్థాలను తొలగించాలని ఇరిగేషన్ అధికారులు ఎల్‌అండ్‌టి సంస్థను కోరుతూ లేఖలు రాస్తున్నది.కాంట్రాక్టు ఏజెన్సిమాత్రం కూల్చివేశామని నమ్మబలుకుతూనే వస్తున్నది.ఫిబ్రవరి 2020లో ఫిబ్రవరి 2021లో కూడా తాత్కాలిక నిర్మాణాలు కాఫర్‌డ్యామ్ తొలగించాలని ఇరిగేషన్ అధికారులు కోరుతూ మళ్ళీ లేఖలు రాశారు. కానీ ఎల్ అండ్ టి అన్ని తొలగించామని నమ్మబలుకుతూనే వచ్చింది. విజిలెన్స్‌అధికారుల ఎల్ అండ్ టి బాధ్యతారాహిత్యంను నిరూపించడానికి ఉపగ్రహ ఛాయా చిత్రాలను ఆధారం చేసుకోవడాని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సహకారంతో బ్యారేజి నిర్మాణంకు ముందు, తరువాత కాఫర్‌డ్యామ్ ప్రాంతం ఉన్న చోట వాస్తవ పరిస్థితులపై దర్యాప్తు సంస్థ విచారణ చేసి వాస్తవాలను మూల్యాంకనం చేసినివేదించారు..మేడిగడ్డ కుంగడానికి రిమోట్‌సెన్సింగ్ విధానంతో ఐదు బలమైన కారణాలు విజిలెన్స్‌అధికారులు గుర్తించినట్లు నివేదికలో తెలిపారు.డ్యామేజి అయిన బ్లాక్‌లను వెంటవెంటనే రిపేర్ చేస్తే గత అక్టోబర్ నెలలో అంత పెద్ద భారీ నష్టం జరగకుండానివారించగలిగే వారమని విజిలెన్స్ ఇంజనీరు డిపార్టుమెంట్ నిపుణులు నివేదకలో పేర్కొన్నారు.

# 4 రోజుల బడ్జెట్ అసెంబ్లీ

>> ఉన్న వారే భేటీకి రావాలని మంత్రి శ్రీధర్‌బాబు అనగా, స్పీకర్ అనుమతి ఇస్తేనే భేటీకి వచ్చానని హరీశ్‌రావు తెలిపారు. కొత్త సంప్రదాయం తగదని శ్రీధర్‌బాబు అనడంతో గతంలోనూ వేరే వారు హాజరయ్యే సంప్రదాయం ఉందన్న హరీశ్‌రావు, ఒకవేళ లేదని నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఇరువురి మధ్య స్పీకర్ జోక్యం చేసుకుని బిఏసీ సమావేశాన్ని అర్థం చేసుకొని సహకరించాలని కోరడంతో హరీశ్‌రావు భేటీ నుంచి బయటకు వచ్చారు. మరోవైపు బడ్జెట్ సమావేశాలు నాలుగు రోజులే నిర్వహించడం పట్ల బిఆర్‌ఎస్ నేతలు మండిపడుతున్నారు. సభ కనీసం 12 రోజులు నిర్వహించాలని కోరింది. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడయా పాయింట్ వద్ద బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్ పెడుతున్నట్లు ప్రభుత్వం చెప్పిందని, సభను నాలుగు రోజులు కాకుండా కనీసం 12 రోజులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అవసరమైతే 13వ తేదీన మరోసారి బిఏసీ నిర్వహిస్తామని చెప్పారని కడియం శ్రీహరి వెల్లడించారు.




గురువారం న్యూఢిల్లీలో బిజెపి పదేళ్ల పాలనపై పోస్టర్‌ను విడుదల చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

# ఇది ప్రజాపాలన

>> సమయం లోపు ఆరు గ్యారెంటీలను అమలు పరచడానికి నా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందులో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశాం. మహలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని 15 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలనలో 1.28 కోట్లకు పైగా దరఖాస్తులు అందాయి. త్వరలోనే అర్హులైన కుటుంబాలకు మహలక్ష్మి పథకం కింద 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్‌ను అందిస్తాం. మా ప్రభుత్వం మహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉంది. రైతులు, యువత, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమాని మేము ఇచ్చిన వాగ్దానాల అమలుకు కట్టుబడి ఉన్నాం. కొత్తగా ఏర్పాటు చేసిన టిఎస్‌పిఎస్‌సి ద్వారా దాదాపు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం, పాలమూరు, రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టుల నుండి విద్యారంగం వరకూ తెలంగాణలోని వివిధ రంగాలు మా భవిష్యత్ ప్రణాళికలో ఉన్నాయి. కొత్తగా ఏర్పాటు చేసిన ధరణి కమిటీ ద్వారా భూమికి సంబంధించిన అనేక సమస్యలను పరిష్కారించే దిశగా నా ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు ముమ్మరం చేసింది. హైదరాబాద్‌కు గల గత వైభవాన్ని పునరుద్ధరించాలని, అదే సమయంలో రాష్ట్రం అంతటా అభివృద్ధిని వికేంద్రీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మా ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను, పారదర్శకతను పునరుద్ధరించేందుకు కట్టుబడి ఉంది. తెలంగాణ ప్రజలు గత ప్రభుత్వానికి ధనిక రాష్ట్రాన్ని అప్పగించగా, పదేళ్ల తర్వాత వారు మనికి అప్పులపాలైన రాష్ట్రాన్ని అప్పగించారు. ప్రజలపై భారం మోపకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే ప్రభుత్వానికి తక్షణ సవాలు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, నిర్వహణలో బాధ్యత, జవాబుదారీతనానిన అవలంబించడానికి ఈ బడ్జెట్ ఒక సదవకాశం. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన టిఎస్‌పిఎ'సి, ఎస్‌హెచ్‌ఆర్సీ, సమాచార కమిషన్, విశ్వవిద్యాలయాలు తదితర సంస్థలన్నింటికి బాధ్యతాయుతంగా, మంచిగా పనిచేసే స్వేచ్ఛను కల్పిస్తాం. రాష్ట్ర ఆర్థిక ముఖ చిత్ర కల్పనలో మన రైతుల శ్రమ కీలకం. మన సమాజిక, ఆర్థిక వ్యవసథలో వ్యవసాయం పోషించే కీలక పాత్రను గుర్తిస్తూ రైతుల సంక్షేమానికి నా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతు భరోసా, పంట రుణ మాఫీ, పంట మార్పిడి, ఉద్యానవన అభివృద్ధి, నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతాంగ సాధికారతను మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. వ్యవాసాయ ఉత్పాదకతను పెంపొందించడమే కాకుండా మన రైతులకు స్థిరమైన ప్రోత్సాహకాలను కల్పించడం కూడా మా లక్ష్యం. పారిశ్రామిక, సేవా రంగాల వృద్ధికి ఊతమిచ్చే సామర్థ్యం తెలంగాణకు ఉంది. నా ప్రభుత్వం కీలకమైన ఈ రెండు రంగాలను సంపుష్టి చేయడానికి నూతన ఒరవడిని తీసుకురావాలని భావిస్తోంది. నా ప్రభుత్వం అత్యుత్తమ నాణ్యత కలిగిన మౌలిక సదుపాయలను కల్పించడమే కాకుండా వాటి నిర్వహణకు కొత్త వ్యవస్థను తీసుకురానుంది. ప్రాంతీయ అసమానతలను తొలగించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వంటి ఎంఎస్‌ఎంఇలకు సహాయపడేందుకు, వారి ఇబ్బందులు నివారించగానికి ఒక ప్రత్యేక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తాం. పారిశ్రామిక రంగంలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మహిళ, వికలాంగులు, మైనార్టీ వర్గాల వారు ముందడుగు వేసే విధంగా ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు చేపడుతుంది. ప్రతీ రంగానికి ప్రత్యేక పారిశ్రామిక పార్కులు, అనుకూలమైన వ్యవస్థలను ఏర్పాటు చేసేలా చూస్తుంది. ఐటీ, ఫార్మా వంటి ప్రధాన రంగాలకు వెయ్యి నుండి 3 వేల ఎకరాల విస్తీర్ణంలో 10 నుండి 12 ఫార్మా విలేజీ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తోంది. దావోస్, స్విట్జర్లాండ్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశంలో ముఖ్యమంత్రి జరిపిన చర్చల ఫలితంగా 40 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక దిగ్గజాలు సంసిద్ధత వ్యక్తం చేశారు. పునరుత్పాదక ఇంధనం, జీవశాస్త్ర రంగాలు, తయారీ, డాటా సెంటర్స్, ఆహార ప్రాసెసింగ్, ఐటీ వంటి రంగాల్లో ఎంఓయులను కుదుర్చుకోవడం గొప్ప విషయం. ప్రతీ కుటుంబం వేగవంతమైన డిజిటల్ అనుసరణ అవకాశాల ద్వారా వచ్చే ప్రయోజనం పొందేందుకు సమగ్ర డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని మా ప్రభుత్వం అమలు చేస్తుంది. కొత్త సాంకేతికత ముఖ్యంగా కృత్రిమ మేధాశక్తిని వినియోగించుకోవాలని దృఢ నిశ్చయంతో ఉంది. హైదరాబాద్‌తో పాటు, తెలంగాణను కృత్రిమ మేధస్సుకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. 50 నుండి 100 ఎకరాలలో కృత్రిమ మేధా సిటీని ఏర్పాటు చేస్తాం. సమ్మిళిత, లక్షిత ప్రణాళికల అమలుతో నా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు పరిశ్రమలు, సేవా రంగాలు అందించే సామర్థ్యాన్ని సంపూర్ణంగా అందుబాటులోకి తెస్తుంది. లక్ష మంది యువతకు ప్రయోజనం కలిగించేలా సుమారు 2 వేల కోట్లన రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని ఐటీలను ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా మార్చబోతోంది. సౌర, పవన, హైబ్రిడ్‌తో పాటు, నిల్వ ఇంధనం వంటి అన్ని రకాల హరిత ఇంధనాలను ప్రోత్సహించేందుక సమగ్ర ఇంధన పాలసీతో ముందుకు రానుంది. హైదరాబాద్‌కు జీవనాడి అయిన మూసీ, దాని చుట్టూ ఉన్న మొత్తం పట్టణ ల్యాండ్ స్కేప్ పునరుజ్జీవింప చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రమంతటా నైపుణ్య విశ్వవిద్యాలయాలను ఏర్పాట్లు చేస్తుంది. వివిధ కులాలు ముక్యంగా బిసిల సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ అవకాశాల అంచనా కోసం మన ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయించింది. బడ్జెట్ కేవలం ఒక ఆర్థిక పత్రం మాత్రమే కాదు, మనం కోరుకున్న ఉమ్మడి భవిష్యత్‌కు ఒక నమూనా. బడ్జెట్‌లో వనరులను సమర్థవంతంగా కేటాయించి, ఖర్చు చేసే ప్రతి రూపాయి తెలంగాణ సంక్షేమం, పురోగతికి దోహద పడేలా చేయడమే నా ప్రభుత్వ లక్ష్యం" అంటూ ప్రముఖ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి మాటలను ప్రస్తావిస్తూ గవర్నర్ తమిళ సై తన ప్రసంగాన్ని ముగించారు.

## వారం - వర్జ్యం

తేది : 09-02-2024, శుక్రవారం, శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, పుష్య మాసం, ఉత్తరాయనం హేమంత ఋతువు, బహుళపక్షం
చతుర్దశి ఉ.8.03, అమావాస్య తె.4.28
శ్రవణం రా.11.28, వ.రా.2.59- తె.4.24
దు.ఉ.9.04-9.50
2) మ.12.53-1.39, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** విలువైన డాక్యుమెంట్స్ వస్తువులు భద్రపరిచే విషయంలో మెళకువలు అవసరం.

**వృషభం :** నూతనమైన స్థలం లేక గృహం కొనుగోలు దాదాపుగా ఖాయమవుతుంది.

**మిథునం :** వాయిదా చెల్లింపులను క్రమపద్ధతిలో సక్రమంగా చెల్లించగలుగుతారు.

**కర్కాటకం :** కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేయరు. నూతన ఋణ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం :** వృత్తి ఉద్యోగాల పరంగా అనుకూల ఫలితాలను సాధించగలుగుతారు.

**కన్య :** ప్రణాళికలను అమలు చేయడంలో పూర్తి స్థాయి విజయాన్ని సాధిస్తారు.

**తుల :** విదేశాలకు వెళ్ళాలనే ఆలోచనలు బలపడతాయి. ఆదాయపరంగా లోటు ఉండదు.

**వృశ్చికం :** కుటుంబ సభ్యులు మీకు అండగా నిలుస్తారు. వృత్తి ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెరుగుతుంది.

**ధనుస్సు :** ఏది ఏమైనా చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు మాత్రం ఏర్పడవు.

**మకరం :** వెన్ను నొప్పి బాధించే సూచనలున్నాయి. మీ ఆలోచనలకు కార్యరూపాన్ని ఇస్తారు.

**కుంభం :** సంతాన క్షేమము మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. కొత్తకొత్త ఆలోచనలు చేస్తారు.

**మీనం :** ఆదాయానికిచ్చిన ప్రాముఖ్యత ఆరోగ్యానికి ఇవ్వరు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## బడ్జెట్‌పై ఆమోదం తెలిపేందుకు
# నేడు కేబినెట్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి8:** ఈసారి అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది.ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఆమోదం తెలిపేందుకు శుక్రవారం మధ్యాహ్నం తర్వాత రాష్ట్ర కేబినెట్ సమావేశం కానుంది. గవర్నర్‌కు ధన్యవాద తీర్మాన చర్చలు అసెంబ్లీలో ముగిసిన తర్వాత అసెంబ్లీ సమావేశాలు వాయిదా పడగానే కమిటీ హాల్ నం.1లో కేబినెట్ సమావేశం జరుగనుంది. శనివారం ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో బడ్జెట్‌ను డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టనున్నారు.

# 'కొడంగల్' పథకానికి రూ.2945 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి8:** కొడంగల్ నారాయణపేట సాగునీటి ఎత్తిపోతల పథకానికి రూ.2945.50 కోట్ల నిధులు కేటాయించింది. ఈ మేరకు గురువారం సాయంత్రం పరిపాలనా అనుమతులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొడంగల్ నారాయణపేట్ మక్తల్ నియోజక వర్గాలలో లక్ష ఎకరాలకు సాగునీటిని అందించడం ఈ ఎత్తిపోతల పథకం లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది.

# AARTHI SCANS & LABS

In Association with GVR Naidu Social Services

36సంవత్సరాల నమ్మకం

12రాష్ట్రాలు& 250+శాఖలు

ఏడుగురు రేడియాలజీ నిపుణుల వలన నిజమైన రిపోర్ట్స్

నమ్మకమైన మరియు పారదర్శకమైన ధరలు




## పూర్తి బాడీ మాస్టర్ హెల్త్ చెకప్

*Amount upto Rs.5000/- eligible for claim as deduction u/s 80 D of income tax act*

Offer valid from Feb 09th- 14th

### ISHWARYAM - EMERALD

~~₹3750~~ ₹1499

84 Tests

- Complete Blood Count
- Diabetic Profile- Sugar(F), HbA1c
- Kidney Function Tests (Urea, Creatinine, Uric Acid)
- Electrolytes (Sodium, Potassium, Chloride, Bicarbonate)
- Lipid Profile
- Liver Function Tests
- Thyroid Function Tests
- Infection Screen - ESR
- Calcium Phosphorus Iron
- Complete Urine Analysis

హోమ్ కలెక్షన్ సౌకర్యం కలదు

### ISHWARYAM - PLATINUM

~~₹6250~~ ₹2499

91 Tests

- Cancer Screening
  - -Male - Prostate - PSA -Total
  - -Female - Ovaries - CA-125
  - -Colon, Liver, Pancreas - CEA
- Vitamin B12
- Vitamin -D
- Iron Deficiency Profile (Iron,TIBC, Tranfarin Saturation)
- Complete Blood Count
- Diabetic Profile- Sugar(F), HbA1c
- Kidney Function Tests
- Electrolytes
- Lipid Profile
- Liver Function Tests
- Thyroid Function Tests
- Infection Screen - ESR
- Calcium
- Phosphorus
- Complete Urine Analysis

హోమ్ కలెక్షన్ సౌకర్యం కలదు

## ఏడాది పొడవునా - రక్త పరీక్షలు మరియు స్కానింగ్ పరీక్షలు అందుబాటు ధరల్లో

### MRI స్కాన్

మార్కెట్ ధర: ~~₹7500~~

Starting from

₹2500

MRI Brain/Each Spine

### రక్త పరీక్షలు

మీద 50% వరకు తగ్గింపు

హోమ్ కలెక్షన్ సౌకర్యం కలదు

### CT స్కాన్

మార్కెట్ ధర: ~~₹3500~~

Starting from

₹1000

CT Brain/PNS

Fully Automatic Robotic Lab

Internal & External Quality Control

Reports Within 6Hours

కార్ఖానా పంజాగుట్ట కూకట్‌పల్లి దిల్ సుఖ్ నగర్ టోలిచౌకి షా అలీ బండా యూసుఫ్‌గూడ

ఇప్పుడు

చింతల్ – రాయల్ ఎన్ఫీల్డ్ షో రూమ్ ఎదురుగా

చందా నగర్ – లింగంపల్లి బస్ స్టేషన్ ఎదురుగా

బి.ఎన్.రెడ్డి నగర్ – సంపూర్ణ గ్రాండ్ హోటల్ ఎదురుగా

కొండాపూర్ – కిమ్స్ హాస్పిటల్ దగ్గర

76699 76699

aarthiscan.com

5% OFFER FOR SENIOR CITIZEN

Cashless Facility for CGHS

For Franchise Enquiry - 99400 80508

హైదరాబాద్ న్యూఢిల్లీ ముంబై బెంగళూరు చెన్నై కోల్‌కతా గురుగ్రామ్ పూణే అహ్మదాబాద్ విశాఖపట్నం త్రివేండ్రం పాండిచ్చేరి

వార్త

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# పొంచి ఉన్న మంచినీటి సమస్య!

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటేఅక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడు ఎడతెగక పారుయేరు...' ఉన్న చోటే ఎంపిక చేసుకొని ఉండమన్నారు సుమతీశతకకారుడు. బట్రెపోతే కానీ పాడిసంగతి తెలియదంటారు. అలాగే బావి ఎండిపోతేకానీ నీటి విలువ సంగతి తెలియదంటారు. వేసవి కాలం వస్తుందంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళనచెందడం సర్వసాధారణమైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనరాహిత్యం, ప్రకృతి సహాయనిరాకరణ తోడుకావడంతో తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది ప్రజలు గుక్కెడు మంచినీటి కోసం పడరానిపాట్లు పడకతప్పడం లేదు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. దాదాపు ముప్పైఆరు రకాల రోగాలు కేవలం జలకాలుష్యం వల్లనే వస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు మంచినీటి సమస్య దేశవ్యాప్తంగా తీవ్రంగానే ఉన్నట్లు చెప్పొచ్చు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అది సాధించాం, ఇది సాధించాం అని గొప్పలు చెప్పుకుంటున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లోనే ఉన్నాం. అలాని మంచినీటి కోసం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని చెప్పడంలేదు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు పనిచేస్తున్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధులు ఏమేరకు కిందిస్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనేకాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీవ్రంగానే ఉంటుంది. బోరుబావులపై ఆధారపడాల్సిన పరిస్థితులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. యేటా తెలుగు రాష్ట్రాల్లోనే పరిశీలించినా వేలాదిబావులు కొత్తగా పుట్టుకొస్తున్నాయి. భూగర్భజలాల వినియోగం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. అదేస్థాయిలో నీటి వృధా పెరిగిపోతున్నది. ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉచితవిద్యుత్ కూడా ఈ నీటివృధాను పెంచుతున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలో అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్‌లో యేటా 250ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నారు. దీనిపైఏదో నామమాత్రపు నిబంధనలు ఉన్నా పట్టించుకోకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. వాస్తవంగా దేశంలో ఆరువేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా వాటిల్లో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలు వాడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భజలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బోరుబావులసంఖ్య యాభైయేళ్లలో 120 రెట్లు పెరిగి దాదాపు మూడు కోట్లకుపైగా బోరుబావులు చేరుకున్నాయి. ఇటీవల సన్నకారు, చిన్నకారు, మధ్యతరగతి రైతులు కొంతమేరకు లాభపడిన మాటవాస్తవమే అయినా నానాటికీ బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి పెరిగిపోతే ఇది అనేక అనర్థాలకు దారితీస్తుంది. దేశంలో భూగర్భజలాల వినియోగం మూడింతలు పెరగడం నీటినియమాలు నీరుగారిపోతున్నాయనేందుకు సజీవసాక్ష్యాలుగా పేర్కొనవచ్చు. పంజాబ్‌లో 75శాతం, రాజస్థాన్‌లో 60శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం అధికంగా భూగర్భజలాలు వాడుకుంటున్నట్లు అనధికార అంచనాలే చెబుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో యేటా యాభైనాలుగు లక్షల కోట్ల లీటర్ల మేర భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేకప్రాంతాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవి కావని కేంద్రమే గతంలో ప్రకటించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా దేశంలోని 250 జిల్లాల్లో ఇనుము, 228 జిల్లాల్లో ఫ్లోరైడ్, 169 జిల్లాల్లో క్షారత, 39 జిల్లాల్లో భూగర్భజలాలు పాషాణ స్థాయికి అధికంగా ఉన్నాయని కేంద్రమే అంగీకరించింది. ముఖ్యంగారాజస్థాన్, గుజరాత్, కర్ణాటక పరిస్థితి తీవ్రస్థాయిలో ఉంది. పాతాళం లోతులోకి దిగజారిపోతున్న జలాలను పైకి తోడడానికి అటు విద్యుత్‌కానీ, ఇటు డీజిల్ కానీ వాడకం పెరిగిపోతున్నది. మంచినీటి కొరతను ఆసరా చేసుకొని కొందరు దళారులు మంచినీటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా నీటి వ్యాపారం కోట్లల్లోకి చేరుకున్నది. వేసవి వస్తుందంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారానికి అదుపు లేకుండాపోతున్నది. ఈ వ్యాపారం ఇప్పుడు నగరాలు, పట్టణాలకే కాక మండల, కేంద్రాలు, గ్రామాలు, శివారు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఏ కోణంలో చూసినా మంచినీటి పరిస్థితి రానురాను క్లిష్టంగా మారుతున్నది. భూగర్భజల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. మరొకపక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది. పాలకులు చిత్తశుద్ధితో నీటి దుర్వినియోగాన్ని కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన లోపించిన ఫలితంగానే భూగర్భజలాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. మంచినీటి సమస్య పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలుచేపట్టాలి.

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు, గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు అది అంతకంటే విలువైనదే.



నెపోలియన్

# సామాన్యుడి విశ్వాసం నాయకుడికి ముఖ్యం

*కనుచూపుమేర ప్రధాని మోడీని ఎదురించి నెగ్గే నాయకుడు కనపడటం లేదు. అది నిజమే కానీ ప్రజలు విస్మయపరిచే రీతిలో ఒక్కొక్కప్పుడు ఓటు ఆయుధాన్ని దిమ్మ తిరిగే రీతిలో వినియోగిస్తారు. తెలంగాణాలో అదేచేసి రేవంత్ రెడ్డిని గద్దెనెక్కించారు. ప్రధానమంత్రి నాయకత్వం వహిస్తున్న యన్.డి.ఏ కూటమి 370 సీట్లపైగా తెచ్చుకోవాలంటే ప్రజల విశ్వాసాన్ని దేశమంతటా మొదట గెలవగలగాలి! ఒక్కొక్కప్పుడు వాపు బలంగా కనపడుతుంది. అది జరగకుండా వుండాలని దానికి తగ్గరీతిలో ప్రజాదరణ కలిగిన నాయకుడు మోడీ కొన్నిమార్పులు ప్రభుత్వపరంగా ప్రజలను ఎన్నికల ముందేకాకుండా, గెలిచిన తర్వాత కూడా ఆకట్టుకొనే విధంగా తేవాలని సామాన్య ఓటరు కోరుకోవడం తప్పులేదు! అలా కోరుకోవటం అవసరం కూడా!*



రావులపాటి సీతారాం రావు

జార్ఖండ్ ఉదంతం మరో రాజకీయ డ్రామాకు తెరతీసింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను మనీ లాండరింగ్ అభియోగాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారించి అరెస్టు చేయటంతో, ఆయనకు రాజీనామా చేయక తప్పిందికాదు. ఆయన స్థానంలో జె.ఎంఎం (జార్ఖండ్ ముక్తి మోర్చా) చాంపై సోరెన్‌ను విశ్వాస పరీక్షలో నెగ్గి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంది. జంప్ జిలానీల రాజు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఈ ప్రక్రియలో తన ప్రజ్ఞాపాటవాలను మరోసారి ప్రదర్శించారు. ఈ విధమైన సిద్ధాంత మార్పిడి ఆయనకు ఎన్నోసారో చెప్పలేం! బిజెపికి ఆయన పరమ మిత్రుడు-పరమ శత్రువుగా, ఆయన అవసరాలూ, బిజెపి అవసరాలను బట్టి మారుతుంటారు! అధికార దాహం నితీష్ కుమార్ ప్రదర్శించిన ప్రతిసారీ కన్నార్పకుండా తన నిజాయితీని పదేపదే ప్రజలకు వివరిస్తూ, ఆవిధంగా చేయటం ఎంత అనివార్యమో తెలియజెప్పి తనను తానేసంతృప్తి పర్చుకుంటూ ప్రజలను సంతృప్తి పరిచాననుకుంటారు! 'ఛస్తే బిజెపి నితీష్‌తో జత కట్టదు అని అమిత్‌షా లాంటివారు చెబుతూనేవుంటారు కానీ కావాల్సిన కార్యం ప్రతిసారి గంధర్వుల్లా-ఇరుపక్షలవారూ తీర్చుకుంటూనే వుంటారు. కొత్తపార్టీ పేరుతో విజయ్ అనే ప్రసిద్ధ నటుడు తమిళనాడులో రాజకీయాల్లోకి ప్రవేశిస్తాననిప్రకటన ఇవ్వటంతో 2026లో జరగాల్సిన అసెంబ్లీ ఎన్నికల హడావిడి అప్పుడే అక్కడ మొదలయింది. ఈ ప్రసిద్ధ నటుడు తాడో పేడో తేల్చుకునే ఉంటారా (రాజకీయాల్లో)తేల్చాల్సిన విషయం. నిస్సదేహంగా ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్‌ను బలహీనపర్చటానికి వేసిన ఎత్తుగడగానే భావించవచ్చు. కర్ణాటకలో లౌకిక సిద్ధాంతానికి చాలా సంవత్సరాలు కట్టుబడి అదృష్టవశాత్తు ప్రధానమంత్రిగా కొన్నాళ్లు వున్న దేవగౌడ ఇప్పుడు మోడీపంచన చేరటంతో కర్ణాటక రాజకీయాలు రంజును పుంజుకున్నాయి. వ్యక్తులూ, సిద్ధాంతాల కంటే 'అధికారం' ముఖ్యమన్న విషయం సర్వత్రా రాజకీయాల్లో అంటూజాఢ్యంలా ప్రబలింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రజాస్వామ్యవాదులున్న పార్టీలే ఈ వలలో పడుతుంటే ఎవరైనా చేసేది చాలా తక్కువ అన్న భావన ఎవరికైనా కలగటం సహజం! కానీ ప్రజాస్వామ్యం బలహీనపడినా, ఏదోవిధంగా బలోపేతం చేయటం, లొసుగులు తొలగించటం తక్షణ కర్తవ్యంగా భావించినప్పుడే పక్కదేశాల ఒరవడిలోకి పోకుండా మనదేశం ప్రత్యేకతను నిలబెట్టుకొనే అవకాశం కోల్పోదు. రానున్న సార్వత్రిక ఎన్నికలు భారతదేశ ఎన్నికల చరిత్రలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయే అవకాశం వుందని చాలామంది భావిస్తున్నారు. దానికి కారణాలు అనేకమున్నా ముఖ్యంగా రెండు మూడు కొట్టొచ్చేట్లు కనపడుతున్నాయి. మతపరమైన విభజన అత్యంత స్పష్టంగా ఏర్పడుతుందేమోనన్నది ఒక ముఖ్యకారణంగా దేశ పరిస్థితుల మీద నిశిత పరిశీలన చేసేవారు భావిస్తున్నారు. రెండవది- ఉత్తర -దక్షిణ భాగాలుగా ఈ దేశం భౌగోళికంగా గుర్తించబడుతున్నప్పటికినీ, ఉత్తర ప్రాంతాల రాజకీయాలు దక్షిణ ప్రాంతాల రాజకీయాలలో కొట్టొచ్చే తేడాలు చోటు చేసుకొని ఎన్నికల ఫలితాలను ఆ విధంగా ప్రభావితం చేయొచ్చు అన్నది మరోకారణం. ఏక పార్టీ పాలన సంభవించి, స్వాతంత్ర్యం తదుపరి కొన్నేళ్ల ఏకపక్ష పాలన పునరావృతం అవుతుందేమోనన్నది మరో కారణంగా పరిశీలకులకు




కనబడుతున్నది. అయితే అప్పటి కాలంనాటి పరిస్థితులకూ ఇప్పటి కాలంనాటి పరిస్థితులకూ పొంతన లేకపోగా, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సిద్ధాంత పరంగా, వైవిధ్యాలు స్పష్టంగా కనపడుతున్నాయి. ఆలోచనాపరులు ఎక్కువయ్యారు. కానీ సామజిక బాధ్యతలను ఇంతకు మునుపు మాదిరి భుజాన వేసుకోవటం లేదు. సాంఘిక సంస్కర్తలు దేశంలో, రాష్ట్రాలలో జరుగుతున్న మార్పులు, ప్రభావాలూ, పరిణామాలు గమనిస్తున్నా సమాజం మీద ప్రభావం పడేంతగా మంచి చెడులు విశ్లేషించి మార్గదర్శకంగా నిలవటం లేదని ఒకఅభిప్రాయం. ఎన్నికలనేవి అయిదు సంవత్సరాల పాటు ఏపార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజారంజకంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించాలి! కానీ ఆ అయిదు సంవత్సరాల కాలాన్ని మరోఅయిదు సంవత్సరాల పాటు అధికారంలో వుండటానికి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం అంటూ ఊదరగొట్టూ, సంపదను సృష్టించకుండా అప్పుల మీదనే కాలక్షేపం చేస్తాం అన్నవిధానంతో కులమతాల పేరిట ప్రజలను విభజించి పాలించటం అనేది దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ పార్టీలకు అతీతంగా జరుగుతున్న తంతును ఎంతకాలం ప్రజలు సహించాలి? వెస్ట్ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఎన్.డి.ఏ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ఆరోపిస్తారు. కానీ అదేపని ఆమెప్రభుత్వం కూడా చేస్తున్నదంటే ఒప్పుకోరు. ఢిల్లీలోని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిజంగానే ఎన్.డి.ఏ తీవ్ర ఒత్తిడి ఇ.డి లాంటి సంస్థల వల్ల ఎదుర్కొంటున్నారు. ప్రధాన మంత్రే దానికికారణం అని బాహాటంగా విమర్శిస్తున్నారు. కానీ ఇండియా ప్రయోగ ఫలితాలుపొందటానికి సహకరించే దాఖలాలు చేతల ద్వారా వ్యక్తపర్చటం లేదు. మాయామంత్ర జాలం యు.పిలోనే కాదు ఇతర రాష్ట్రాలలో(అంతకు మునుపు కొంత పట్టు ప్రదర్శించిన )కూడా కనుమరుగయింది. ఆమె మేనల్లుడు వారసుడని ప్రకటించినా పెద్దగా ప్రభావం కనబడటంలేదు. ఒరిస్సాలోని నవీన్‌పట్నాయక్‌ఎప్పుడూ ఒంటరిగానే పోటీ చేస్తారు-గెలుస్తారు-జతకట్టే ఆలోచన లేదు- ఇకముందు కూడా వుండకపోవచ్చు! అయితే 'నొప్పింపక, తానొవ్వక' రీతిలోఒరిస్సాలో ప్రభుత్వాన్ని నడపటంలో విజయాన్ని సాధిస్తునేవున్నారు. బలాన్ని పెంచుకుంటున్న మోడీ ప్రభుత్వం రానున్న రోజుల్లో ఆయన ప్రకటించినట్లుగానే 370 సీట్లపైనే బిజెపి గెల్చుకోవచ్చు! 400పైనే ఎన్‌డియే సాధించి విజయ దుందుభిమ్రోగించవచ్చు! కానీ దేశంలో సామరస్య పూరిత వాతావరణం క్రమేపీతగ్గిపోతున్నది ఎన్.డి.యే హర్షాతిరేకాలా మధ్య గమనంలోకి తీసుకోపోకపోవచ్చు! ప్రజలు మాత్రం చోవాలాగా తమను ఆకట్టుకున్న మోడీ ఎప్పుడు ఒకప్పుడు దేశాన్ని, ప్రజలనూ సంఘటిత ధోరణిలో ప్రగతిపథంలోకి తీసుకొని పోగలరని బలంగా నమ్ము తున్నారు. వారి ఆశలు అడియాసలుకాకుండా వుండాలంటే కనీసం మళ్లీ 2024లో కేంద్రప్రభుత్వ పీఠాన్ని అధిష్ఠించిన తర్వాతనైనా కొన్నాళ్లయినా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్ లాంటి ఆయిల్ ధరలను అదుపులోకి తేవటం(ఎన్నికల కోసం చేసేవిధానం వదలేసి) సామరస్యమత వాతావరణాన్ని పెంపొందించటం చేయగలుగుతే పదిహేను ఏళ్లవున్నా, అంతకుమించి ఎన్ని సంవత్సరాలు పదవిలో వున్నా ఆమోదం సాధ్యమవుతుంది. అంతర్జాతీయంగా పేరున్నదని- చెప్పుకోవటం విదేశీ పర్యటనలకోసం ఎవరైనా చేయొచ్చు కనీసం పక్కననున్న దేశాల స్వచ్ఛంద సహాకారం లభ్యమయినప్పుడే దౌత్యపరంగా విజయాలు సాధించినవారవుతాము! కనుచూపుమేర ప్రధాని మోడీని ఎదురించి నెగ్గే నాయకుడు కనపడటం లేదు. అది నిజమే కానీ ప్రజలు విస్మయపరిచేరీతిలో ఒక్కొక్కప్పుడు ఓటుఆయుధాన్ని దిమ్మ తిరిగే రీతిలో వినియోగిస్తారు. తెలంగాణాలో అదేచేసిరేవంత్ రెడ్డిని గద్దెనెక్కించారు. ప్రధానమంత్రి నాయకత్వం వహిస్తున్న యన్.డి.ఏ కూటమి 370 సీట్లపైగా తెచ్చుకోవాలంటే ప్రజల విశ్వాసాన్ని దేశమంతటా మొదట గెలవగలగాలి! ఒక్కొక్కప్పుడు వాపు బలంగా కనపడుతుంది. అది జరగకుండావుండాలని దానికి తగ్గరీతిలో ప్రజాదరణ కలిగిన నాయకుడు మోడీ కొన్నిమార్పులు ప్రభుత్వపరంగా ప్రజలను ఎన్నికల ముందే కాకుండా, గెలిచిన తర్వాత గూడా ఆకట్టుకొనే విధంగా తేవాలని సామాన్య ఓటరు కోరుకోవడం తప్పులేదు! అలా కోరుకోవటం అవసరం కూడా! ●

# 'వాక్ స్వాతంత్ర్యం' అంటే తిట్ల దండకమా?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

సృష్టిలో ఏ జీవరాశికి లేనివరం మనిషికి ఉంది. అదే ఇతరులకు అర్థమయ్యే భాష. మాట్లాడే వరం. ఈ మాటలు ఎదుటి వారిని నొప్పించకుండా మాట్లాడాలి. ఎదుటివారు అర్థం చేసుకోకుండా అదేపనిగా మాట్లాడుతూ, మొండివాదనకు దిగుతూ ఉంటేవారిపట్ల మౌనంవహించడం మంచిది. మౌనం కూడా భాషే. మౌనం అనేది ఎదుటి మనిషిపై నిరసనతెలిపే పదునైన ఆయుధం. కొన్నిసార్లు అనేకమాటలలో వ్యక్తం చేయలేని భావోద్రేకాలను సైతం మౌనవ్రతంతో కనుచూపుతో వ్యక్తం చేయవచ్చు. పరుషంగా చెప్పవలసిన కఠినమైన సత్యాన్ని కూడా ప్రియంగా చెప్పాలని పెద్దలంటారు. మనిషి సమాజంలో బతుకుతున్నప్పుడు అనునిత్యం ఎదురయ్యే సంఘర్షణాయుత సందర్భాలలో సైతం భావోద్రేకాలను అదుపులో ఉంచుకుని శాంతంగా ప్రవర్తించడం. ప్రియంగా సంభాషించడం నిజంగా కత్తి మీద సామే. ఇక్కడ ఈ ప్రస్తావన ఎందుకంటే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు మాటల విలువల గురించి ఒక సభలో చెప్పారు. శాసనసభల్లోనూ, బయటా ప్రజాజీవితంలో ఉండే నాయకులు ఆచితూచి మాట్లాడాలని చెప్పారు. ఇప్పుడు ప్రతిచోటా అధికార, ప్రతిపక్షాల వారు మాట్లాడవలసిన విషయాన్ని వదిలేసి, అనవసరపు మాటలు మాట్లాడుతూ రాయలేని విధంగా వ్యక్తిగతదూషణలకు దిగుతున్నారని చెప్పారు. ఇది నిజంగా శోచనీయం. మన వెనుకటితరం ప్రజాప్రతినిధులు శాసనసభల్లో మాట్లేడేటప్పుడు విషయ ప్రధానంగా మాట్లాడేవారు. గణాంక వివరాలతో, బలంగా తమ వాదన వినిపించేవారు. మాట్లాడవలసిన విషయంపై 'హోంవర్క్' చేసి సభకువచ్చేవారు. చెప్పవలసినవిషయాన్ని సూటిగా, స్పష్టంగా ఆసక్తిదాయకంగా చెప్పేవారు. వారిమాటల్లో పొదుపు అదుపు ఉండేది. విషయం ఏదైనా వినసొంపుగా 'నస' లేకుండా ప్రసంగించడంఒక కళ. వారు ఉపన్యాస కళలో మంచి 'తర్ఫీదు' పొందారు. జనరంజకంగా ప్రసంగించేవారు. చట్టసభల్లో వారుమాట్లాడేటప్పుడు అధికార ప్రతిపక్షం పరస్పరం చలోక్తులోత, సరస సంభాషణలతో సున్నిత వ్యంగ్యంతో తమ వాదనలను వినిపించేవారు. ఇప్పుడు శాసనసభలోనూ, బయటా, బహిరంగ సభల్లోనూ నాయకులు తిట్ల పురాణంతోనే సంభాషణ మొదలవుతుంది. ఎక్కడ చూసినా వ్యక్తిగత దూషణలే వినిపిస్తాయి. చట్టసభల్లో కూడా నువ్వెంత? అంటే నువ్వెంత అనేవరకు పోయింది. సభలో లేని కుటుంబ సభ్యులను, వారి వ్యక్తిగత జీవితాలను తివ్వితీస్తూ దూషణ పర్వం మొదలైంది. చెప్పులు చూపిస్తూ ముఖ్యమంత్రిని నిందించే స్థాయికి యువ నాయకులు తయారయ్యారు. సభాగౌరవం, విలువలు దారుణంగా పడిపోయాయి. అలాగే ముఖ్యమంత్రి కూడా తన స్థాయి మరచి మాజీ ముఖ్యమంత్రిపై మాటలు తూలటం ఎవరికీ మంచిదికాదు. ఆ సీటు గౌరవం కాపాడాలి. ఒకరిని చూసి మరొకరు రెచ్చిపోవడం మంచిదికాదు. నేడు మనం ఉన్నది డిజిటల్ ఎలక్ట్రానిక్ మీడియా యుగంలో అని మరచిపోరాదు. ప్రతిమాట, కదలిక రికార్డు అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఆ విషయం చిలువలు పలువలు చేరి చిన్న విషయం కూడా రచ్చరచ్చ అవుతుంది. సీనియర్ శాసనసభ సభ్యులు, మంత్రులు నూతనంగా ఎన్నికై శాసనసభ్యులుగా వచ్చిన వారికి తమ మంచి నడవడిక ద్వారా విలువలు, శిక్షణ, నడవడి ఇవ్వాలి. తిరిగి పూర్వ వైభవంతో మన శాసనసభలు, పార్టీ అంతర్గత సభలు, బహిరంగ సభలు గౌరవపదంగా మంచి ఉపన్యాసాలతో, సంయమనంతో, మంచి భాషతో లోతైన అవగాహనతో, పార్టీ సిద్ధాంతాల పూనికతో, అర్థవంతమైన విమర్శలతో పరిధి దాటకుండా వారి ప్రవర్తన ఉండాలి. సభల్లో మర్యాదక పూర్వకంగా ప్రవర్తించాలి. ●

# ప్రజావాక్కు



### ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులు

**తల్లిదండ్రులు** అమృత హృదయులు. మన పుట్టుకకు తల్లిదండ్రులే సృష్టికర్తలు. వారు మనల్ని ఎంత చక్కగా సంరక్షించారో అంతకంటే ఎక్కువగా వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్యంచేయకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలి. జన్మనిచ్చిన వారు ప్రత్యక్ష దైవాలు. వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడం మన ధర్మం. వారు జీవించినంత కాలం కంటతడిపెట్టే పరిస్థితి కల్పించకూడదు. వారిని బాధపెట్టడం ఇంటికి అంత క్షేమం కాదు. మన జీవితం వారిచ్చిన భిక్షేనని మరవద్దు. మనం ఇలా జీవిస్తున్నామంటే అది వారి దయవల్లనే. ఇప్పుడు మనంఅనుభవిస్తున్న సిరిసంపదలు వారి పుణ్యఫలాలేనని గుర్తుంచుకోవాలి. వారి రుణం తీర్చుకోవడానికి ఈ జన్మ సరిపోదు. తల్లిదండ్రులను పుజ్యునీయులుగా చూడలేని వారు దైవారాధన చేయడం శుద్ధ దండగ. వృద్ధులు ఉన్న ఇల్లు వృద్ధి చెందును అన్న సూక్తిని మరవద్దు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### వాతావరణంలో మార్పులు

**అదేమి** కాలధర్మమో గాని ప్రతికూల పరిస్థితులో గాని ఇదివరకటి చలికాలాలు మనల్ని గజగజ వణికించేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చలికాలాలు మనుషులను గజగజ వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరుచెమటలు పట్టిస్తున్నాయి. అనేమాట సత్యదూరం కాదు. ఈ దెబ్బకు చలికాలంలో స్వెటర్లు, మఫ్లర్లు, శాలువాలు అమ్మే దుకాణాలు సైతం గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. అంటే పరిస్థితి ఎలాతయారు అయిందో ఊహించుకోవచ్చు. ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలి తీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది.

-బి. మధుపాళి, బేతంచెర్ల

### ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు!

కొత్త ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీబస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది. ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్నిదుర్వినియోగం చేయడమే.

-ఎం. సాగర్, సిద్దిపేట జిల్లా

### ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామస్వరాజ్యమని, సర్వమానవ సమానత్వమని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయి నుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకున్నా సమాజంలో సమతుల్యమనేది కరవై ప్రపంచం నలుమూలలా విస్తరించిపోయింది. ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి, ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు వీరంతా సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు మాత్రమే ఈపరిస్థితిని చక్కదిద్దగలరు. తుఫాను లాంటి విపత్తులు ఏర్పడినప్పుడు ఈనాటికి పునరావాసాల్లో ఆహారం కోసం అర్రులు చాస్తున్న స్థితి ఆర్థిక అసమానతలను మన కళ్లకు కడుతోంది. ఎందరో ధనవంతులుగాను, మరెందరో కనీసం తిండికిలేని వారుగాను ఉండడం వాతావరణ సమతుల్యానికి మించిన విపత్తు. ఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40 దేశాల సరసన భారతదేశం కూడా చేరడం అభివృద్ధి గణాంకాలకు అంతుచిక్కని విషయం.

-జి.వేణుగోపాల్, హైదరాబాద్

### చరిత్ర సృష్టించిన బుమ్రా

**టీం ఇండియా** స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ క్రికెట్లో చరిత్ర సృష్టించాడు. ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానాన్ని చేరుకోవడం యువ క్రికెటర్లకు స్ఫూర్తినిస్తోంది. భారత దిగ్గజ ఫాస్ట్ బౌలర్లు కపిల్ దేవ్, జవగళ్ శ్రీనాథ్, జహీర్‌ఖాన్‌లకు కూడా అగ్రస్థానంఅందని ద్రాక్షలా మిగిలిపోయింది. బుమ్రా 881 పాయింట్లతో అగ్రస్థానం చేరుకొని ఈ ఘనత సాధించిన తొలి భారత బౌలర్‌గా రికార్డు సృష్టించడం విశేషంగా చెప్పవచ్చు. టెస్ట్‌క్రికెట్ ప్రారంభం నుంచి వెస్టిండీస్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల ఫాస్ట్ బౌలర్లు తమ సత్తా చాటేవారు. స్వదేశంలో స్పిన్‌కు అనుకూలించే మైదానాలలో సైతంబుమ్రా విశేషంగారాణిస్తూవికెట్లు పడగొడుతున్నాడు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఉపాధి కల్పించడమే మంచిది

**అర్హులైన** నిరుద్యోగులకు వారి ప్రతిభను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. కూర్చుండి తింటే గుట్టలు కూడా కరిగిపోతాయి. పని చేయకుండా ఫలితం ఆశించడం సరికాదు. ఆర్థికంగా కుంటుపడిన వ్యవస్థను గాడిలో పెట్టడానికి కొత్త ప్రభుత్వం ప్రయత్నిస్తూనే నిరుద్యోగభృతిఇవ్వడం శుభపరిణామం. ఉపాధి కల్పిస్తే వారికాళ్లపైవారేనిలబడతారు. ఖర్చులు తగ్గుతాయి.

-పి.నారాయణ, హైదరాబాద్

# ప్లాస్టిక్‌తో పెరుగుతున్న కాలుష్యం



యోగి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ మానవాళిని వదిలివెళ్లడం లేదు. ఏదో ఒక రూపంలో అంటిపెట్టుకూనే ఉంటోంది. ఓ పక్క భయం, ఆందోళన ఉన్నప్పటికీ వాడకం తప్పడం లేదు. అత్యంత చౌక, సులువుగా జేబులోనో, చేతిలోనో మడత పెట్టుకోగలమన్న ఆలోచనతో ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి ఎదురులేకుండాపోయింది. ఎటు చూసినా వ్యర్థ పదార్థాలతో కూడిన కవర్లు దర్శనమిస్తున్నాయి. వీటి కారణంగా కాలువలు మూసుకుపోతున్నాయి. మురుగునీరు పారే అవకాశం లేక నిల్వ ఉండిపోయి దుర్వాసన తప్పడంలేదు. పారిశుధ్య కార్మికులు చెత్త తీసి మళ్లీ ఆ పక్కనే కుప్పలుగా పోస్తున్నారు. దీనివల్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతోంది. చిన్నచిన్న కుప్పలు కొన్నాళ్లకు పెద్దవిగా మారి, కొన్నిచోట్ల కొండల మాదిరిగా తయారవుతున్నాయి. వాటిని ఎత్తి వేరే చోటికి తరలించే అవకాశం లేక ఎక్కడికక్కడ కాల్చే పని మొదలు పెట్టారు. పొగ కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. వాస్తవానికి ప్లాస్టిక్ అద్భుత రసాయన మిశ్రమ పదార్థం. అందమైన వస్తువులు తయారు చేసే అవకాశం ఉంది. దీంతో అతివేగంగా ప్రచారంలోకి వచ్చేసింది. పాల ప్యాకెట్‌తో మొదలయ్యే రోజువారీ అనుబంధం జీవనవిధానంలో భాగమైపోయింది. విచక్షణ లేకుండా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడంవల్లపర్యావరణ సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయి. అనారోగ్యం చుట్టుముడుతుందని తెలిసినా వినియోగం నానాటికీ పెరుగుతోంది తప్ప తగ్గుతున్న ఆనవాళ్లు కనిపించడం లేదు. చివరికి కేన్సర్‌వంటి ప్రమాదం పొంచి ఉందన్న హెచ్చరికను కూడా పట్టించుకోవడం లేదు. మిగిలిపోయిన ఆహారాన్ని మూటకట్టి దాన్ని మరో ప్లాస్టిక్ కవర్లో ఉంచి ఎక్కడో ఓ చోట విసిరికొట్టి చేతులుదులుపుకుంటున్న సంఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. రహదారుల పక్కన ఉన్న ప్లాస్టిక్ కవర్లు తిని మూగజీవులు వాటిని జీర్ణం చేసుకోలేక పడుతున్న ఇబ్బందులు కోకొల్లలు. భూగర్భజలాల సమస్య తీవ్రతరం అవుతుందని నిపుణులు చెబుతున్న మాట నీటి మూటగానే మిగిలిపోతోంది. ఓ పక్క ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఆశించిన స్థాయిలో ఫలితాలను ఇవ్వడం లేదు. ప్లాస్టిక్ లేకపోతే కాలుష్యంలేదు. భూమిని రక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని వాడకాన్ని పరిమితం చేసి భూమిని ఎక్కువ ప్రేమించాలని, ఇంకా ఇలాంటి ఎన్నోనినాదాలు వినడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదు. మందులేనివ్యాధిగా వ్యాపితం అవుతున్న ప్లాస్టిక్ వినియోగాన్నివీలైనంతమేరకు తగ్గించవలసిన సమయం దగ్గరపడింది. మానవాళి మీదపడుతున్న ఇబ్బందులను ఇప్పటికైనా గ్రహించకపోతే ముప్పు తప్పదు. మానవ జాతిని, వన్యప్రాణులు,



జలచరాలతో సహామొత్తం భూమిని ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్ వైరస్‌ను అరికడితే తప్ప ఉపయోగం ఉండదు. ప్రపంచ సమస్యగా మారిన ఈప్లాస్టిక్ సహజంగా విచ్ఛిన్నం అయ్యే అవకాశాలు లేవు. నదులు, మహాసముద్ర తీరాలు కలుషితం అయిపోతున్నాయి. పర్యావరణ సమతుల్యతపరంగా అత్యంత ఆందోళనకర పరిణామ అంశంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా యేటా బిలియన్ల కొద్దీ ప్లాస్టిక్ కవర్ల వినియోగం యథేచ్ఛగా సాగుతోంది. పర్యావరణం దెబ్బతినడానికి ఇంతకన్నా మరో రుజువు అవసరం లేదన్నమాట అక్షర సత్యం. ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం దేశంలో పది నుంచి పదిహేను వేలయూనిట్ల పాలిథిన్ ఉత్పత్తి అయ్యేది. ఇప్పుడు ఇది మూడు నుంచి నాలుగు లక్షల యూనిట్లకు చేరుకుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. భవిష్యత్తుకు అరిష్ట సంకేతంగా మారినప్లాస్టిక్ వినియోగానికి చరమగీతం పాడకపోతే మానవాళి చివరి అంకానికి చేరక తప్పదు. అందుకే ప్రపంచదేశాలన్నీ ప్లాస్టిక్ కాలుష్యకారక సమస్యలపైపోరాటం చేస్తున్నాయి. దీని వ్యర్థపదార్థాలు విష వాయువులు ఉత్పత్తికి దారితీయడాన్ని గమనించి నిషేధంవైపు దృష్టిపెట్టాయి. అయితే ఆధునిక నాగరికతలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గకపోగా పెద్ద సమస్యలే సృష్టిస్తున్నాయి. పాలిథిన్ కారణంగా ఏర్పడే కాలుష్యాన్ని అరికట్టి సాధారణ జీవన విధానం తీసుకురావడం ప్రభుత్వాల వల్ల అయ్యేపనికాదు. ప్రజలే ముందుకు రావాలి. ప్లాస్టిక్ నివారణలో భాగం కావాలి. భూమిమీద ప్లాస్టిక్ ఎంతతగ్గితే సముద్రంలో అంత తక్కువగా చేరుతుంది. ఇందులో సందేహం ఇసుమంతయినా లేదు. ఒకప్పుడు పట్టణాల్లో మాత్రమే కనిపించిన ప్లాస్టిక్ వస్తువులు రానురానూ మారుమూల ప్రాంతాలమధ్య తిరుగాడుతూ ప్రజలను బానిసల మాదిరిగా చేశాయి. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్‌వ్యర్థాల ఉత్పత్తిలో తొలిమూడు స్థానాల్లో సింగపూర్, ఆస్ట్రేలియా, ఒమన్ దేశాలు ఉన్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే మనం కొంతదిగువన ఉన్నా, చుట్టూ ఉన్న పరిసరాలను చూస్తే సమస్య పెనుభూతంలా కనిపించకమానదు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని భావిస్తే ఉత్పత్తి తగ్గించాలి. అందుకు ప్రభుత్వాలు ధైర్యం చేయవు. దానికి కారణాలు అనేకం. ఇప్పటి ఆంక్షలు ప్లాస్టిక్ వినియోగానికి అడ్డువచ్చినట్టు కనిపిస్తాయే తప్ప ఆ పని చేయలేవు. చేష్టలుడిగి చూస్తున్న వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు భవిష్యత్తులో భారీమూల్యం చెల్లించుకోవాల్సిన అవసరం వస్తుంది. ఎంతకాలమైనా భూమిలో కలిసిపోని ప్లాస్టిక్ కవర్ల నిషేధం ఆజ్ఞలు నీరుకారిపోతున్నాయి. ప్లాస్టిక్ వాడకం మీద విమర్శలు ఎదుర్కొంటున్న వేళ వాడిపారబోసిన వ్యర్థ పదార్థాలకు అర్థాన్ని, ప్రయోజనాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారు ఆంధ్రరాష్ట్ర అధికారులు. ప్లాస్టిక్ రహదారుల నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్న దశ కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ తరహా పనులు మొదలుపెట్టింది. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో ప్లాస్టిక్ వ్యర్థాలతో టైల్స్ తయారు చేయడం మొదలు పెట్టారు. ప్లాస్టిక్ కవర్లను రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణహిత టైల్స్ తయారు చేస్తున్నట్లు సదరు సంస్థ ప్రకటించింది. చట్టం చేసినా ప్రయోజనం అంతంత మాత్రం. అవగాహన ఫలితం కూడా అంతే. దాని ప్రభావం అతిస్వల్పంగానే ఉంటోంది. అందరూ పూర్తి భాగస్వాములైతే తప్ప ప్రయోజనం ఉండదు. అయితే ప్లాస్టిక్ నిషేధం చుట్టూ రాజకీయ కాలుష్యం ఉన్నంతవరకూ ఈ పీడ పోదు. భయాందోళన కూడా పోదు. ప్లాస్టిక్ భూతం మానవాళిని మింగేసే పనిలో ఉంది. ఆదమరిస్తే అమాంతం నోట్లో వేసుకోడానికి, మింగేయడానికి సిద్ధంగా ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అంతరిక్షంలో సరికొత్త విప్లవం



శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ అనుసంధానం

## • మరో శక్తిమంతమైన ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్ • కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం • 17న శ్రీహరికోటనుంచి ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మకమైన ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 17న కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. ఇండియన్ నేషనల్ శాటిలైట్ సిస్టం (ఇన్‌శాట్) సిరీస్‌లో ఇది ఎంతో శక్తివంతమైనదిగా భావిస్తున్నారు. ఇన్‌శాట్ సిరీస్‌లో భారత్ ఇప్పటిదాకా 23 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టి ఉంది. అందులో కొన్ని కాలంతీరాయి. మరికొన్ని పనిచేస్తున్నాయి.

ప్రస్తుతం ఇన్‌శాట్ 3డి, ఇన్ శాట్ 3డిఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగా ఇస్రో శాస్త్రవేత్తలు ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని రూపొందించారు. 2275 కిలోల బరువు ఉన్న ఈ ఒక్క ఉపగ్రహాన్ని మాత్రమే జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఈ నెల 17న శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి సాయంత్రం 5.30 గంటలకు ప్రయోగిస్తున్నారు. ఈ మేరకు గురువారం అధికారికంగా ప్రయోగ సమయాన్ని నిర్ధారించింది. 6 ఛానల్ ఇమేజర్, 19 ఛానల్ సౌండర్స్‌తో పాటు మెట్రోలాజికల్ పేలోడ్లు, కమ్యూనికేషన్ పేలోడ్లను ఈఉపగ్రహంలో పొందుపరిచారు.

వాతావరణ అంచనా, విపత్తుల హెచ్చరికల కోసం మాత్రమేకాకుండా భూమి మరియు సముద్ర ఉపరితల పర్యవేక్షణ కోసం ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. ప్రకృతి వైపరీత్యాలను పసిగట్టగల దిట్టగా ఇన్‌శాట్ 3డిఎస్‌ను పేర్కొంటున్నారు. ఎన్నో ఆధునిక శక్తివంతమైన పేలోడ్లను ఈ శాటిలైట్‌లో అమర్చారు. ఇప్పటికే ఉపగ్రహం బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించబడి షార్‌ను చేరుకొని ఇక్కడ కొన్ని పరీక్షలు పూర్తయిన తర్వాత రాకెట్‌లోని ఉష్ణకవచం మధ్య చేరిపోయింది. జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయబడి ప్రస్తుతం అనుసంధానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికవద్ద ఈ 16వ జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ ప్రయోగాన్ని విజయవంతంగా జరిపి మరోసారి అంతరిక్ష ప్రయోగాలలో తమ సత్తా చాటాలని భారత శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారు. ఇదిలా వుంటే ఈ రాకెట్ నిర్మాణంలో దేశంలోని పలు ప్రైవేటు కంపెనీలు కూడా భాగం పంచుకున్నట్లు తెలుస్తోంది. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ (ఎంఒఇఎస్) ఈ మిషన్‌కు సహకారం అందిస్తోంది.



గురువారం న్యూఢిల్లీలో బిజెపి అగ్రనేత అద్వానీని పరామర్శించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్

## శరద్ పవార్ వర్గానికి కొత్త పేరు



### మూడు ఛాయిస్‌లలో ఒకటి ఎంపిక

**ముంబయి, ఫిబ్రవరి 8:** అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తించడంతో శరద్‌పవార్ పార్టీ పేరు, గుర్తును కోల్పోయారు. దీంతో శరద్ పవార్ వర్గానికి ఇసి కొత్త పేరును ఖరారు చేసింది. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శరదచంద్రపవార్ అనే పేరుకు ఇసి ఆమోదం తెలిపింది. ఇకపై ఎన్నికల్లో ఎన్సీపి, శరద్ చంద్ర పవార్ పేరుతో పోటీ చేయనుంది. ఈ పేరుతోనే శరద్ పవార్ వర్గం మహారాష్ట్రలో ఫిబ్రవరి 27న జరిగే 6 రాజ్యసభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇసి సూచనల మేరకు మూడు పేర్లను శరద్‌పవార్ వర్గం అందచేసింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శరద్ చంద్రపవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్‌రావ్ పవార్, ఎన్‌సిపి , శరద్ పవార్ పేర్లను ప్రతిపాదించింది. వీటిలో మొదటి దానికే కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది. ఇసి నిర్ణయంతో ఎన్నికల గుర్తు గడియారం కోల్పోయిన శరద్ పవార్ తమ వర్గానికి వెదురు చెట్టు కేటాయించాలని కోరారు. మరోవైపు, ఇసి నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని శరద్ పవార్ వర్గం భావిస్తోంది. గతేడాది జులైలో ఎన్సీపిలో చీలిక తీసుకొచ్చిన అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో ఎన్డీఎలో చేరి బాబాయి శరద్ పవార్‌కు షాకిచ్చిన విషయం తెలిసిందే. దీంతో పార్టీపై పట్టుకోసం బాబాయి, అబ్బాయిలు ఇసిని ఆశ్రయించారు. దీంతో అజిత్ పవార్ వర్గానికి ఎన్సీపి పేరు, గుర్తు కేటాయిస్తూ ఇసి సంచలన నిర్ణయం వెలువరించింది. మెజార్టీ ఎమ్మెల్యేలు ఆయన వెంట ఉన్నారనే వారిదే అసలైన ఎన్సీపి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర నుంచి రాజ్యసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శరద్ పవార్ వర్గాన్ని మూడు పేర్లు సూచించాల్సిందిగా ఇసి కోరింది.



## లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాట ఇండియా కూటమి క్లీన్‌స్వీప్! -ఇండియాటుడే సర్వే

**చెన్నై, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నెల చివర్లో లేదా మార్చి మొదటి వారంలో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. దీంతో ఆయా సర్వే సంస్థలు ఏ రాష్ట్రంలో ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుందనే అంశాలపై దృష్టి సారించాయి. అయితే ఇండియా టుడే నిర్వహించిన సర్వే వివరాలు బయటకు వచ్చాయి. ఈ సర్వే ప్రకారం తమిళనాడులో ఇండియా కూటమి క్లీన్ స్వీప్ చేస్తున్నట్లు వెల్లడయింది. 39 లోక్‌సభ స్థానాలకుగాను అన్నింటా ఇండియా కూటమి అభ్యర్థులే గెలవబోతున్నట్లు తెలిపింది. తమిళనాడులో ఎన్డీఎతో పాటు ఇతర పార్టీలు గెలిచే పరిస్థితి లేదని పేర్కొంది. ఇండియా కూటమికి 47 శాతం ఓట్లు వస్తాయని, ఎన్డీయె కూటమికి 15శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఈ సర్వేను 2023, డిసెంబర్ 15 నుంచి 2024, జనవరి 28వ తేదీ వరకు నిర్వహించినట్లు ఇండియా టుడే పేర్కొంది. అయితే ఎన్నికల సమయం వచ్చేనాటికి ఓటింగ్ శాతం, అభ్యర్థుల గెలుపు విషయంలో కొంత తేడా రావచ్చని తెలిపింది.

## చెన్నై వ్యాప్తంగా పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

**చెన్నై, ఫిబ్రవరి 8:** తమిళనాడు రాజధాని చెన్నైలోని పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. నగరవ్యాప్తంగా ఐదు పాఠశాలలకు గురువారం బెదిరింపు ఇ-మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయా స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాయి. విద్యార్థులు, సిబ్బందిని తక్షణమే ఇంటికి పంపించి పాఠశాలలను మూసివేశారు. రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. గోపాలపురం, జేజేనగర్, ఆర్ఎ పురం, అన్నానగర్, పరిముణా ప్రాంతాల్లోని ఐదు ప్రముఖ పాఠశాలలకు గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఇ-మెయిల్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆయా స్కూళ్లలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని తెలుస్తోంది. ఘటనపై దర్యాప్తు చేపట్టామని, ఇ-మెయిల్ పంపిన వ్యక్తి ఆచూకీని కనుగొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## గోవా స్పీకర్ మంచి మనసు

### ఇద్దరు పిల్లలకు ఇల్లు!

**పనాజీ, ఫిబ్రవరి 8:** గోవా అసెంబ్లీ స్పీకర్ రమేశ్ తవాడ్కర్ మంచి మనసును చాటుకున్నారు. ఇద్దరు అనాథ పిల్లల కోసం ఇంటి నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, మహారాష్ట్రలోని మిరాజ్ తాలుకా అరాగ్ గ్రామానికి చెందిన ఇద్దరు పిల్లలు 2018లో తండ్రిని కోల్పోయారు. ఆ తర్వాత కొంతకాలానికే తల్లి కూడా మరణించింది. దీంతో వారి జీవనం దుర్భరంగా మారింది. ప్రస్తుతం వారు తలదాచుకుంటున్న ఇల్లు శిథిలావస్థకు చేరింది. తమకు కొత్త ఇంటిని నిర్మించి ఇవ్వాలని స్థానిక పంచాయతీలో అర్జీ పెట్టుకున్నారు. ఇది గోవా స్పీకర్ రమేశ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆ చిన్నారుల కోసం తన నియోజకవర్గంలో ఓ ఇంటిని సిద్ధం చేస్తున్నారు.

'శ్రమ్ ధామ్' పేరిట రమేశ్ గతంలోనే ఓ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న దక్షిణ గోవాలోని కెనకోనా నియోజకవర్గంలో నిరుపేదల కోసం ఈ కార్యక్రమంల కింద 20 ఇళ్లు నిర్మిస్తున్నారు. ఆ చిన్నారుల సమస్యను అరాగ్ పంచాయతీ ఆయన దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించారు. 'పేదలకు ఇళ్లు నిర్మించే ఈ కార్యక్రమాన్ని విస్తరించాలనుకున్నా. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల సమస్య నా దృష్టికి వచ్చింది. వారికి సాయం చేయడం నా కర్తవ్యం' అని రమేశ్ అన్నారు.

## ప్రధాని మోడీ ఒబిసి కులంలో పుట్టలేదు




### రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

**భువనేశ్వర్, ఫిబ్రవరి 8:** ప్రధాని మోడీ లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తాను ఒక ఒబిసిని అని చెప్పుకుంటారని పేర్కొన్న రాహుల్ గాంధీ అసలు ఆయన ఒబిసి కులంలోనే పుట్టలేదని పేర్కొనడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కులంవిషయంలో ప్రధాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఒడిశాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ జనరల్ కేటగిరీ వర్గానికి చెందినవారని, ఒబిసి కాదని పేర్కొన్నారు. తాను ఒబిసి కులంలో పుట్టానని ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఒడిశాలోని ఝూర్సుగూడలో సాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రసంగించిన రాహుల్ గాంధీ ప్రధాని మోడీ ఒబిసి కేటగిరిలో పుట్టలేదని, గుజరాత్‌లోని తెలీ అనే కులంలో జన్మించారని తెలిపారు. అయితే తెలీ అనే కులం ఒబిసి కేటగిరిలో లేదని ఒసి కేటగిరీలో ఉందని రాహుల్ ఆరోపించారు. అయితే తెలీ కులాన్ని 2000 సంవత్సరంలో ఒసి నుంచి ఒబిసిలోకి మార్చుతూ అప్పటి బిజెపి ప్రభుత్వం మార్పులు చేసిందని ఆరోపణలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒబిసిలో పుట్టలేదు కాబట్టే కులగణన చేయటంలేదని, కులగణనకు ప్రధాని మోడీ వ్యతిరేకం అని రాహుల్ గాంధీ తెలిపారు. నరేంద్ర మోడీ తన కులం గురించి ఎప్పుడూ అబద్ధాలే చెబుతారని ఆయన పుట్టింది తెలీ కులంలోఅని రాహుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి. ఇక మణిపూర్ నుంచి ముంబై వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర ప్రస్తుతం ఒడిశా నుంచి గురువారం చత్తీస్‌గఢ్‌లోకి ప్రవేశించనుంది. ఇటీవల అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఆ రాష్ట్రంలో రాహుల్‌గాంధీ తొలిసారి పర్యటిస్తున్నారు. జనవరి 14వ తేదీన మణిపూర్ నుంచి ప్రారంభమైన ఈ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఫిబ్రవరి 11వ తేదీన రాయ్‌గఢ్, శక్తి, కోర్బా జిల్లాల మీదుగా సాగనుంది. ఈ నెల 14న బలరాంపూర్‌లో యాత్ర కొనసాగనుంది.

## పాక్ ఎన్నికల్లో చెలరేగిన హింస



### బాంబు పేలుళ్లు, కాల్పుల్లో ఐదుగురు పోలీసులు మృతి, పలువురికి తీవ్రగాయాలు

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున పాకిస్థాన్ మరోసారి బాంబు పేలుళ్లు, కాల్పులతో వణికిపోయింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు దాడి చేశారు. బాంబులు విసిరి, కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఐదుగురు పోలీసులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరపగా.. ముష్కరులు అక్కడి నుంచి పరారయ్యారు. వారి కోసం పోలీసులు ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేపట్టారు. అటు బలూచిస్థాన్ లోనూ నేడు మరోసారి బాంబుపేలుళ్లు జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణనష్టంపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు.

పాక్‌లో గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల దృష్ట్యా.. నేటి ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంటర్నెంట్ సేవలను కూడా నిలిపివేశారు. అయినప్పటికీ తాజా పేలుళ్ల తీవ్ర కలకలం సృష్టించాయి. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. దేశవ్యాప్తంగా 90 వేల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 12.85 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఓటింగ్ పూర్తవగానే లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

**మొబైల్ ఇంటర్నెట్ బంద్!**

ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు హోంశాఖ ప్రతినిధి ఓ ప్రకటనలో వెల్లడించారు. అయితే, పాకిస్థాన్ టెలికమ్యూనికేషన్ అథారిటీ మాత్రం దీన్ని తోసిపుచ్చింది. ఆంక్షలు విధించాలని ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని పేర్కొంది. ఈ సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయని తెలిపింది. కానీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇంటర్నెట్ సర్వీసుల్లో అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది.

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓటేసిన ఇమ్రాన్..**

ఈ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం జైలులో ఉన్న ఆయన పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు వేసినట్లు పాక్ మీడియి కథనాలు వెల్లడించాయి. కాగ.. ఆయన సతీమణి బుష్రా బీబీ మాత్రం ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు.

## 56 రాజ్యసభ ఎంపిస్థానాలకు నోటిఫికేషన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రాజ్యసభలో ఖాళీ అయిన 58 స్థానాలకు నోటిఫికేషన్ విడుదలఅయింది. 15 రాష్ట్రాలపరిధిలో మొత్తం 56 మంది రాజ్యసభ సభ్యులుపదవీకాలం పూర్తికావడంతో బాటిని భర్తీచేసేందుకు నిర్ణయించింది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఈనెల 15వ తేదీ వరకూ దాఖలుచేసుకోవచ్చు. ఎన్నికల పోలింగ్ మాత్రం ఈనెల 27వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. పదిస్థానాలు ఉత్తరప్రదేశ్; మహారాష్ట్రలో ఆరు, బీహార్‌లో ఆరు, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్‌లలో ఐదేసి స్థానాలు, గుజరాత్; కర్ణాటకల్లో నాలుగేసి స్థానాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, ఒడిశాల్లో మూడేసిస్థానాలు ఖాళీ అయ్యాయి. ఇక ఉత్తరాఖండ్, ఛత్తీస్‌ఘర్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఒక్కొక్క స్థానం కూడా ఈసారి ఎన్నికలకు వెళుతోంది. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్; బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర మంత్రులు ధర్మేంద్రప్రధాన్, అశ్వినివైష్ణవ్, భూపేందర్‌యాదవ్, పురుషోత్తం రూపాలా, మన్సుక్ మాండవీయ, డా.ఎల్ మురుగన్, రాజీవ్‌చంద్రశేఖర్ వంటిప్రముఖుల పదవీకాలం ఏప్రిల్‌నెలతో పూర్తవుతోంది. ఈస్థానాలన్నింటికీ కూడా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయింది. రాజ్యసభ సభ్యులకు ఆరేళ్ల పదవీకాలం ఉంటుంది. వీరుకాకుండా ప్రతి రెండేళ్లకు ఒకసారి మరికొందరు రిటైర్ అవుతుంటారు. రాష్ట్ర శాసనసభలనుంచి నేరుగా ఈ ఎన్నికలు జరుగుతాయి. ఎమ్మెల్యేల ఓట్లు ఆధారంగా లెక్కిస్తారు. మొదటి రెండుప్రాధాన్యతల ఆధారంగా లెక్కింపు జరుగుతుంది. ఒక అభ్యర్థికి తక్కువ ఓట్లు వేస్తే వాటిని తొలగిస్తారు. వాటి ఓట్లను ఆ ఎమ్మెల్యేలు సూచించిన ప్రాధాన్యతలకు అనుగుణంగా బదలీచేస్తారు.

## లండన్ అంటే భయపడుతున్న భారత్ సిఇఒలు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** బ్రిటన్ రాజధాని లండన్‌లో పెరుగుతున్న నేరాలపై వ్యాపారలవేత్తలు హడలెత్తిపోతున్నారు. తమ విలువైన వస్తువులుచోరీకి గురవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందాలపై చర్చల వేళ పలువురు భారతీయ సిఇవోలు అక్కడ పరిస్థితులపై యుకె విదేశాంగ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బ్రిటన్ షాడో విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో సమావేశమైనట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఒక కథనంలో పేర్కొంది. ఈ భేటీలోలండన్‌లో జరుగుతున్న రోలెక్స్ వాచ్‌ల దొంగతనాలపై ఫిర్యాదుచేసినట్లు వెల్లడయింది. సమావేశాలు, వ్యాపారపనులకోసం లండన్‌కు వచ్చినప్పుడు తమవద్ద ఉండే ఖరీదైన వస్తువులు చోరీకి గురవుతున్నట్లు భారతీయ సిఇఒలు ఆరోపించారు. దీనిపై ఢిల్లీకి చెందిన సన్‌దేవ్ రీన్యూబుల్స్ కంపెనీ సిఇఒ దేవిన్ నారంగ్ మాట్లాడుతూ ఇటీవల లండన్ పర్యటకువెళ్లిన భారతీయ సిఇఒలలో చాలా మంది దోపిడీకి గురయ్యారు. వారి వద్ద ఉండే ఖరీదైన వాచ్‌లు, మొబైల్‌ఫోన్లు, ఇతర వస్తువులే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయి. దీనిపై లండన్ పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఇది చాలా ఆందోళనకలిగించే విషయం. మాకు సౌకర్యంగా లేని ప్రాంతానికి ఎందుకు వెళ్లాలి? అని బ్రిటన్ ప్రభుత్వానికి మా ఆందోళన తెలియజేశామన్నారు. వీధుల్లో దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్న నగరానికి వెళ్లాలని మనం కోరుకోం. ఇది మీకు సుఖంగా ఉండదు. మీరు ఢిల్లీలో ఎక్కడికైనా నడిచి వెళ్లవచ్చు. ఎటువంటి చోరీలు జరగవు అని దేవిన్ వ్యాఖ్యానించారు.

## నాకు స్ఫూర్తిప్రదాత మన్మోహన్‌జీ!

### పార్లమెంటులో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కేంద్రం ఆనాటి పాలకుల పదేళ్ల కాలంపై విమర్శలు గుప్పిస్తే ప్రధానిమోడీ మాత్రం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయన తనకు స్ఫూరి ప్రధాత అని మనకు మార్గదర్శకులుగా ఆయన చిరకాలం జీవించి ఉండాలని ఆకాంక్షను వ్యక్తంచేసారు. యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కొన్ని గంటలకే ప్రధానిమోడీ మన్మోహన్‌ను ప్రశంసించడం ఆయన్ను ఆకాశానికెత్తేసినఅంశాలు ఇపుడు మోడీ వ్యూహం అంతు బట్టకుండా ఉంది. ఎన్డీయే,యుపీఎ ప్రభుత్వ దశాబ్దపాలనలను బేరీజువేస్తూ కాంగ్రెస్ వైఫల్యాలంటూ ఎండగట్టిన ఎన్డీయే కూటమి ప్రధాని మోడీ ఆనాటి యుపిఎ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రశంసించారు. ఆర్థికమంత్రిగాను, ప్రధానిగాను విశేషసేవలందించిన మన్మోహన్‌ను మెచ్చుకుం టూనే అమలులో లోపాలంటూ ఎన్డీయే ప్రభుత్వం ఎండగట్టింది.

అయితే గత హయాంలో నాయకత్వలోపమే ఎక్కువ ఉందని, ఒక ఆర్డినెన్స్ ప్రతులను చట్టసభలో చించి వేస్తే పట్టించుకున్నవారులేరని ఆరోపించారు.

2013లో కాంగ్రెస్ ఎంపిగా ఉన్న రాహుల్‌గాంధీ పార్లమెంటులో ఆర్డినెన్స్ ప్రతు లను చించివేసి నిరసన ప్రకటించారు. శిక్షపడిన ఎంపిలు, ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేసేందుకే ఈ ఆర్డినెన్స్‌ను తెచ్చారు.

## భారత్-మయన్మార్ మధ్య ఇక యధేచ్ఛగా రాకపోకలు కుదరవు: అమిత్‌షా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పొరుగుదేశం మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో అక్కడి నుంచి కొందరు సైనికులు సరిహద్దులను దాటి భారత్‌లోకి ప్రవేశించడం ఇటీవల కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన కేంద్రం సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం చేపట్టింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరు దేశాల మధ్య యథేచ్ఛగా జరుగుతున్న రాకపోకలను నిలిపివేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. 'సరిహద్దులను మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ భద్రత, ఈశాన్య రాష్ట్రాల్లో జనాభా సమతుల్యత తదితర కారణాల దృష్ట్యా భారత్, మయన్మార్ మధ్య 'స్వేచ్ఛాయుత రాకపోకల విధానాన్ని' రద్దు చేయాలని హోంశాఖ నిర్ణయించింది. ఈ దిశగా చర్యలు మొదలు పెట్టాం. అందువల్ల తక్షణమే ఈ ఎఫ్ఎంఆర్‌ను నిలిపివేస్తున్నాం'అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌ల మయన్మార్‌తో సరిహద్దును పంచుకుంటున్నాయి.

ఇప్పటివరకు సరిహద్దు నుంచి ఇరువైపులా 16 కిలోమీటర్ల వరకు ఎలాంటివీసాలేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగే వెసులుబాటు ఉంది. అయితే ఇటీవల ఆ దేశం నుంచి భారత్‌లోకి అక్రమ చొరబాట్లు పెరిగాయి. దీంతో వీటిని అరికట్టేందుకు సరిహద్దులో 1,643 కిలో మీటర్ల పొడవునా కంచను నిర్మించనున్నట్లు అమిత్ షా ఇటీవల వెల్లడించారు. ఇప్పటికే మణిపూర్‌లోని మోరేలో 10 కిలోమీటర్ల మేర పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. హైబ్రిడ్ నిఘా వ్యవస్థ ద్వారా మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో కిలోమీటరు చొప్పున ఫెన్సింగ్ ఏర్పాటుకు పైలట్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి.

## ఆర్థికవ్యవస్థను నిర్వీర్యంచేసిన యుపిఎ

### పార్లమెంటులో శ్వేతపత్రం విడుదలచేసిన ఎన్డీయే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశాన్ని యుపిఎ పాలించిన పదేళ్లకాలంలో ఆర్థికవ్యవస్థను నిరర్థకంగా మార్చివేసిందని ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేసింది. ప్రభుత్వం అనుసరించిన విధి విధానాలకారణంగా ద్రవ్యోల్బణాన్ని విపరీతంగా పెంచిందని కేంద్రం 50 పేజీల శ్వేతపత్రంలో వివరించింది. సరళీకృత ఆర్థిక విధానాల ప్రాథమిక సూత్రాలను అమలుపరచలేకపోయిందని విమర్శించింది. యుపిఎ పదేళ్లపాలన తీరుతెన్నులను ఎన్డీయే పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని బేరీజువేస్తూ శ్వేతపత్రంలో గణాంకాలను పొందుపరిచింది. ప్రభుత్వ ఆర్థిక పరిపుష్టిని నిర్వీర్యంచేసిందని, లోపభూయిష్ట విధానాలవల్లనే 2014లో అధికారంపోగొట్టుకున్నదని ఎన్డీయే తన శ్వేతపత్రంలో వెల్లడించింది.

సరళీకృత ఆర్థికవిధానాల మౌలికసూత్రాలను పూర్తిగా విస్మరించిందని, దీనివల్లఅంతేలేని అవినీతిపెరిగిందని కేంద్రం ధనమాడింది. యుపిఎ హయాంలో రెండుసార్లు ప్రధానిగాపనిచేసిన మన్మోహన్‌సింగ్ రాజ్యసభ పదవీకాలం పూర్తి అయిన రోజుననే ఎన్డీయే ఈ శ్వేతపత్రం విడుదలచేయడం రాజకీయ కోణం నుంచే ఈ వ్యూహం అమలుచేసిందని కాంగ్రెస్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. ప్రపంచస్థాయిలో ఆర్థిక వాతావరణం మెరుగు పడుతున్న తరుణంలో ఆర్థికవేత్తలు, ఆర్థికనిపుణులు ఎందరో ఉన్న తరుణంలో కూడా ఆర్థికవ్య వస్థను అస్తవ్యస్తం చేసారని శ్వేతపత్రంలో పొందుపరి చింది. శ్వేతపత్రం వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. సంస్కరణలను ముందుకు తీసుకుపోవాల్సిందిపోయి యుపిఎ కేవలం ఆర్థిక వృద్ధి గణాంకాలతోనే సరిపెట్టిందన్నారు. యుపిఎ ప్రభుత్వంలో ఆర్థికలోటు పెరిగిందని, బయటి నుంచి ఎక్కువ రుణాలను సమీక రించిందని, పునరుత్పాదకతలేని రంగాలపై ఎక్కువ నిధులను వెచ్చించిందని, మౌలిక వనరులను నిర్లక్ష్యంచేసిందని అందువల్లనే అభివృద్ధి కుంటుపడిందని ఎన్డీయే ప్రభుత్వం ఆరోపించింది.

## మహేందర్‌రెడ్డి అవినీతిపరుడైతే

# డిజిపిగా ఎందుకు కొనసాగించారు?

### ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కౌంటర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** టీఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. మహేందర్‌రెడ్డిపై అవినీతి ఆరోపణలు వస్తున్నాయనీ, ఆయనను వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని కవిత వ్యాఖ్యానించిన విష యం తెలిసిందే. మహేందర్‌రెడ్డి నియామకంపై గవర్నర్‌ను కూడా కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు కవిత వ్యాఖ్యానించారు. ఆయనను వెంటనే ఆ పదవి నుంచి తప్పించి ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై జ్యుడీషియల్ విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. అలాగే, రాజకీయాల్లో ఉన్న వ్యక్తిని కమిషన్ సభ్యులుగా ఎలా నియమించారని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా కవిత వ్యాఖ్యలకు శుక్రవారం మంత్రి కొండా సురేఖ అసెంబ్లీ మీడియా పాయింట్ వేదికగా ఘాటైన కౌంటర్ ఇచ్చారు. మహేందర్‌రెడ్డికి అవినీతి మరక ఉంటే బిఆర్ఎస్ హయాంలో డిజిపిగా ఎందుకు కూర్చోబెట్టారని ప్రశ్నించారు. ఆయన ఏమైనా మీలా లిక్కర్ స్కాం చేశారా ? పేపర్లు లీక్ చేశారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవడాన్ని జీర్ణించుకోలేక తమపై అక్కసుతో కవిత విమర్శలు చేస్తున్నారని మంత్రి కొండా మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ధ్వంసం చేసి నిధులను మెదక్, గజ్వేల్, సిరిసిల్లకు తరలించుకు పోయిందనీ, విమర్శించారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా ప్రతీ అవినీతి కేసులో వాటా కలిగిన బీఆర్ఎస్ నాయకులకు సింగరేణి అవినీతిలో ఎంత ముట్టిందో కవిత చెప్పాలని ఈ సందర్భంగా మంత్రి కొండా డిమాండ్ చేశారు.



# బస్సెక్కిన బల్మూరి.. ఆటోలో కౌశిక్

### అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక ఆకర్షణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన గురువారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిద్దరిదీ ఒకే నియోజకవర్గం హుజూరాబాద్ కావడం విశేషం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయా ణం పథకం ఏ విధంగా అమలవుతుందో తెలు సుకునేందుకు ఎమ్మెల్సీ బల్మూరి అసెంబ్లీకి నాం పల్లి నుంచి అసెంబ్లీ వరకు ఆర్టీసీ బస్సులో టికెట్ తీసుకుని ప్రయాణించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంపై మహిళల అభి ప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అమలుచేస్తున్న ఉచిత ప్రయాణం పథ కం ఎంతో సౌకర్యవంతంగా ఉందని మహి ళలు ఎమ్మెల్సీ బల్మూరికి తెలిపారు. కాగా, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గతానికి భిన్నంగా ఆటోలో అసెంబ్లీకి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు కల్పించిన ఉచిత ప్రయాణ పథకంతో ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోల్పోతున్నారనీ, ఆటో డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులకు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావ డానికి ఆటోలో ప్రయాణించినట్లు పాడి వెల్లడిం చారు. అయితే, కౌశిక్ రెడ్డిని ఆటోలో అసెం బ్లీలోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. దీంతో పోలీసులకు పాడికి మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది.

## నడిరోడ్డుపై ప్రియురాలి హత్య

### అడ్డువచ్చిన మరో ఇద్దరిపై దాడి..

### నిర్మల్‌లో ప్రేమోన్మాది ఘాతుకం



జూకంటి శ్రీకాంత్ (ఫైల్)

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త నెట్‌వర్క్:** తాను ప్రేమిస్తున్న యువతికి మరొకరితో పెళ్లికి నిశ్చితార్థం అయ్యిందన్న విషయం తెలుసుకుని ఆమెను నడిరోడ్డుపై గొడ్డలితో నరికి హత్య చేసిన దారుణ ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో జరిగింది. ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన యువతిని అదే ప్రాంతానికి చెందిన జూకంటి శ్రీకాంత్ (27) ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. ఈ దాడిలో షెట్పల్లి అలేఖ్య (23) అనే యువతి అక్కడికక్కడే మృతి చెందగా, అడ్డుకోబోయిన ఆమె వదిన షెట్పల్లి జయ (25), జయ కుమారుడు రెయాన్స్ (3)లపై కూడా శ్రీకాంత్ దాడి చేశాడు. వీరు ముగ్గురు ఖానాపూర్ మార్కెట్‌కు వెళ్లి సామాన్లు కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో శివాజీనగర్ శివారులో శ్రీకాంత్ దాడికి పాల్పడ్డాడు. శ్రీకాంత్ గత కొంతకాలంగా అలేఖ్యను ప్రేమిస్తున్నాడు. అయితే ఇటీవల ఇంటి పెద్దలు అలేఖ్యను వేరొకరితో వివాహం చేయడానికి నిర్ణయిం చడంతో తట్టుకోలేని శ్రీకాంత్ ఉన్మాదిగా మారాడు. డిఎస్‌పి గంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాంత్, అలేఖ్యలు సుమారు తొమ్మిదేళ్లుగా ప్రేమించుకుం టున్నారు. ఈక్రమంలో ఇటీవల యువతి తల్లిదండ్రులు ఆమెను వేరొకరితో వివాహం చేయడానికి నిశ్చయించారు. ఈ విషయం తెలిసిన వెంటనే శ్రీకాంత్ యువతి ఇంటికి వెళ్లి గొడవకు దిగాడు. పెద్దలు జోక్యం చేసుకుని వివాదాన్ని పరస్పర సామరస్యగా పరిష్కరించారు. ఆమెకు పెళ్లి నిశ్చయం అయ్యింది కాబట్టి ఆమెను మరిచిపోవాలని, వెంట పడవద్దని హెచ్చరించారు. వారి ముందు శ్రీకాంత్ అంగీకరించాడు. అయితే అమెపై కసి పెంచుకున్న శ్రీకాంత్ అదునుచూసి గురువారం మధ్యాహ్నం దాడి చేశాడు.

ఆమెపైనే కాకుండా పక్కనే ఉన్న ఆమె వదిన, చిన్నారిపై సైతం దాడి చేశాడు. స్థానికులు గమనించి అక్కడికి వచ్చే సరికే శ్రీకాంత్ పరారయ్యాడు. గాయపడిన ఇద్దరినీ స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే డిఎస్‌పీ ఆధ్వర్యంలో సిఐ మోహన్, ఎస్ఐ లింబాద్రిలు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. పరారీలో ఉన్న శ్రీకాంత్‌ను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. ఈ ఘటనపై మంత్రి సీతక్క స్పందించారు. గాయపడిన వారిని మెరుగైన చికిత్స అందించడంతో పాటు పరారీలో ఉన్న నిందితుడిని త్వరగా పట్టుకుని న్యాయ స్థానంలో ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు.

## మల్లారెడ్డి కళాశాలలో విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అనుమాస్పదస్థితిలో బీటెక్ చదువు తున్న విద్యార్థి హాస్టల్‌లో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా పెబ్బరి మండలం అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన ఎండి మహ్మద్ (21) నగరంలో మేడ్చల్ మైసమ్మగూడ మల్లారెడ్డి కళాశాలలో బీటెక్ నాలుగవ సంవత్సరం చదువుతూ అక్కడే హాస్టల్‌లో ఉంటున్నాడు. కాగా గత కన్ని రోజుల నుండి ఒంటరిగా ఉంటూ తోటి స్నేహితులతో ఏమి మాట్లాడకుండా ఉండేవాడు. బుధవారం తన రూమ్‌లో ఒంటరిగా ఉన్నాడు. సాయంత్రం తోటి స్నేహితులు వచ్చి చూసే సరికి డోర్ వేసుకుని ఎంత పిలిచినా తెరువకపోవడంతో 100కు డయిల్ చేశారు. పోలీసుల సంఘటన స్థలానికి వెళ్ళి డోర్ బద్దలు కొట్టి తీయగా లోపల ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ వైద్యశాలకు తరలించి, మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఎన్నికల హామీలపై ప్రస్తావనలేని గవర్నర్ ప్రసంగం

### బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను కూలంకషంగా ప్రస్తావి స్తారని అనుకున్నామని, కానీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నో ఆశలతో ఉన్న రాష్ట్ర ప్రజానీకానికి తేట తెల్లంగా అందరికి అర్థమయ్యేలా ప్రభుత్వం తరుపున గవర్నర్ ప్రసంగంలో మాట్లాడిస్తారని అనుకున్నాం కానీ అలా లేదన్నారు. కానీ ప్రజలను మోసం చేసేలా, గవర్నర్ స్థాయి దిగజార్చేలా గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం మాట్లాడించిందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఏ ఫైల్ ముట్టుకున్నా వేల కోట్ల రూపాయల కుంభకోణాలే బయటకు వస్తున్నారన్నారు. తమ తడాఖా చూపిస్తం. గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన తీరును తెలంగాణ సమాజం ముందు పెడతామని ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు డైలాగులు చెప్పారన్నారు. లక్షల కోట్ల అవినీతి గురించి, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి, అప్పుల విషయం గురించి గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా పొందుపరచలేదన్నారు. రైతులకు ఏక మొత్తంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామన్న బిఆర్ఎస్ సర్కారు అమలు చేయలేదని, కాంగ్రెస్ సర్కారు చెప్పిన రూ.2లక్షల రూపాయల రుణమాఫీ ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. సోనియాగాంధీ గురించి పొగడ్తలు కురిపించేలా గవర్నర్ ప్రసంగం రూపొందించారు. కానీ తెలంగాణ ప్రజల చిన్నమ్మగా చెప్పుకునే సుష్మాస్వరాజ్ పేరు ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. గతంలో సిబిఐ విచారణ కోరిన రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని గవర్నర్ ప్రసంగంలోచేర్చి ఉంటే ప్రజలు కొంచమైనా నమ్మేవారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై బిజెపి నిలదీస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనలను, బిఆర్ఎస్ పార్టీ చేసిన వ్యవహారాల మీద రాష్ట్ర ప్రజల తరుపున అన్ని విషయాల్లో అసెంబ్లీలో నిలదీస్తామన్నారు.

## వినియోగదారుల కమిషన్ సభ్యుల నియామకం చెల్లదు: హైకోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల వినియోగదారుల కమిషన్ సభ్యుల ఎన్నిక చెల్లదని రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా కమిషన్ సభ్యులుగా బి రాజిరెడ్డి, కె కాత్యాయిని నియామకాలను సవాల్ చేస్తూ నగరానికి చెందిన కె సరిత దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ పి మాధవీదేవి పలుమార్లు విచారించారు. వారి నియామకాలు చెల్లవని గురువారం తీర్పు వెలువరించారు. అయితే, చట్టపరమైన ప్రత్యామ్నాయాలకు గానూ తీర్పు అమలును న్యాయమూర్తి 4 వారాలు వాయిదా వేశారు.

## సెక్యూరిటీ, విద్యార్థుల మధ్య వాగ్వాదం

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మల్లారెడ్డి యూనివర్సిటీ యాజమాన్యం ఇద్దరి సెక్యూరిటీ గార్డులపై విద్యార్థి నాయకులు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తినే ఆహారంలో పురుగులు వస్తున్నాయని యూనివర్సిటీ వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులు బుధవారం సాయంత్రం ఆందోళనకు దిగారు. ఎవరో విద్యార్థులు ద్వారా విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని సెక్యూరిటీ గార్డు అడ్డుకోవడంతో ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో వివాదాస్పదంగా మారింది. దీంతో సెక్యూరిటీ గార్డ్స్ ఏబీవీపీ నాయకులపై దాడి చేశారు. ఈ దాడిలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయని దీంతో ఏబీవీపీ నాయకులు మృత్యుంజయు నగేష్ నాగేంద్ర నాయకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బాల్క సుమన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

### మాల సంఘాల ఫోరం డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, తీవ్రమైన విమర్శలు చేస్తూ చెప్పులు చూపించడంపై తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల ఫోరం తీవ్రంగా ఖండించింది. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలతో పూర్తిగా విఫలమైనందున తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని విశ్వసించి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంపూర్ణ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని గుర్తుచేసింది. ప్రజల విశ్వాసాన్ని పొందిన సిఎం రేవంత్‌రెడ్డిపై ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అహంకార బుద్ధితో, కెసిఆర్ మెప్పు పొందడానికి అర్థరహితమైన ఆరోపణలు బాల్కా సుమన్ చేశారని ఫోరం చైర్మన్ కె.బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు నియోజకవర్గం ప్రజలు చెప్పులతో పరుగెత్తించి చిత్తు చిత్తుగా ఓడించినా బాల్కా సుమన్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు.ఇసుక మాఫియా, భూదందాలు చేసి అక్రమంగా కోట్లకొద్ది ఆర్జించారని తెలిపారు.దళితుల సమాజిక న్యాయం కోసం పోరాటం చేయని దౌర్భాగ్యుడు బాల్కా సుమన్ అని, తన స్వప్రయోజనాల కోసం కెసిఆర్, కెటిఆర్‌లను పొగుడుతాడని తెలిపారు. బాల్కా సుమన్ చేష్టల ద్వారా దళిత సమాజం తలదించుకొని సిగ్గుపడేలా చేశారని, ఆయనను దళిత సమాజం నుండి వెలివేస్తున్నట్లు తీర్మానించి ప్రకటిస్తున్నామని తెలిపారు. పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దళితులకు చెందకుండా దారి మళ్లించారని ఆరోపించారు. దళితబంధు పథకం బిఆర్ఎస్ కార్యకర్తలకు కమీషన్లు దండుకొని కేవలం కొంతమందికే ఇచ్చారని, దళితులకు 3 ఎకరాల భూమి పంపిణి చేయలేదన్నారు.

## కోరుట్లలో ఒకరి దారుణహత్య

### అక్రమ సంబంధాలే హత్యకు కారణమా?

### పోలీసుల అదుపులో నిందితుడు



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని అర్బన్‌కాలనీ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల పక్క గల్లీలో గురువారం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల ప్రకారం పట్టణంలోని మార్కండేయ టెంపుల్ వెనుక భాగంలో నివాసం ఉంటున్న అనుమల్ల వెంకట రమణ (50) పట్టణ శివారులోని అర్బన్‌కాలనీకి పనినిమిత్తం వచ్చాడు. ఈక్రమంలో అదే కాలనీకి చెందిన వాసాల రఘు అనే యువకుడు కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి పారిపోయినట్లు సమాచారం, ఈ దాడిలో రమణ తీవ్ర రక్తస్రావమై అక్కడికక క్కడే మృతి చెందాడు. రమణ హత్యకు అక్రమ సంబంధమే కారణమా..? లేదా మరేదైనా కారణం ఉందా అన్న పూర్తి వివరాలి ్ల తెలియాల్సి ఉంది. రమణ హత్యపై సంఘటన స్థలానికి డీఎస్పీ రవీంద్రరెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్ చేరుకొని దర్యాప్తు చేపడుతున్నాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున ్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ వివరించారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై జాతీయ సదస్సు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (నిమ్స్మే)హైదరాబాద్ క్యాంపస్‌లో ఈనెల 15,16తేదీల్లో శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై 2రోజుల జాతీయ సదస్సును ఎనిర్వహించనున్నట్లు ఫ్యాకల్టీ వి.బి రాజేంద్రప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్ వర్మ, కులకర్ణిలు తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తేనేకు అంతర్జాతీయ స్థాయిలో విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో రాయల్ జెల్లీ, పోలెన్ బాల్స్, వ్యాక్స్,ప్రొపొలీస్, వెనమ్ వంటి హానీబీ ఉత్పత్తులను పెంచేందుకు గాను ఔత్సాహిక రైతులను ప్రోత్సహించేందుకు ఈసదస్సును నిర్వహిస్తున్నా మన్నారు.దీనికి నేషనల్ బీబోర్డు అధికారులు, సైంటిస్టులు, తేనెటీగల పెంపకంపై అనుభవం ఉన్నవారు పాల్గొని భవిష్యత్‌లో తేనే ఇతర ఉత్పత్తులోని పెట్టుబడి అంశాలపై సమగ్రంగా చర్చిస్తారని తెలిపారు. ఈసదస్సులో అగ్రికల్చర్ ,ఆర్టికల్చర్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, అగ్రికల్చర్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, నిరుద్యోగ యువత, రైతులు పాల్గొనవచ్చునని పేర్కొన్నారు.

# ప్రతిపక్ష నేతకు చిన్నఛాంబర్ అవమానకరం

### మాజీ మంత్రి వేములప్రశాంత్‌రెడ్డి




**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అసెంబ్లీలో లీడర్ ఆఫ్ అపోజిషన్ (ఎల్‌వోపి) కార్యాలయం మార్పుపై బిఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ప్రతిపక్ష నేతకు చిన్న రూమ్ కేటాయించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌లతో కలిసి మాట్లాడుతూ "ప్రతిపక్ష నేతలకు చిన్నఛాంబర్ కేటాయించడం అవమానకరం. ఎల్‌ఓపి ఛాంబర్ స్పీకర్ కావాలని అడిగితే ఆయనపై గౌరవంతో ఇచ్చాం. ఆసందర్భంలోనే మాఎల్‌వోపికి పెద్ద ఛాంబర్ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ చిన్నగది కేటాయించారు అదికరెక్ట్ కాదు. మేం అధికారంలో ఉన్నప్పుడు 5గురు సభ్యులున్నాప్పుడు కూడా కాంగ్రెస్‌కు ఎల్‌వోసి రూమ్ ఇచ్చాం.కావున పెద్దఛాంబర్ కేటాయించాలని స్పీకర్‌ను కోరాము "అని తెలిపారు.

**ఓడిపోయిన వారికి ప్రోటోకాలా?**

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచిన దగ్గర ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతన్నాయని సంగారెడ్డిలో చింతా ప్రభాకర్ ఎమ్మెల్యే అన్న విషయం మరిచిపోతున్నారన్నారు. సంగారెడ్డిలో ఓడిపోయిన ఎమ్మెల్యే భార్యకు ప్రోటోకాల్ ఇస్తున్నారని మండిపడ్డారు. స్థానిక ఆర్డీవో కూడా ఆలానే చేస్తున్నారన్నారు. దీంతో ఆర్డీవోపై ఫిర్యాదు చేశామని చెప్పారు. ఓడిపోయిన కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలకు పోలీస్ ఎస్కాట్ వెయికిల్స్ ఇస్తున్నారన్నారు. దీనిపై డిజిపి ఆలోచించాలని ప్రభుత్వాలు వస్తాయి పోతాయి ,ముఖ్య మంత్రులు వస్తారు పోతారని ప్రజాస్వామ్యాని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రశాంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**ఆరు గ్యారంటీల అమలుపై గవర్నర్ ప్రసంగంలో స్పష్టత లేదు : మాజీ మంత్రి హరీశ్‌రావు**



హామీల అమలుకోసం ఎదురు చూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశ మిగిల్చిందని మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు.కాంగ్రెస్ ఎన్నికల హామీలైన ఆరుగ్యారెంటీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కల్పించలేక పోయింద న్నారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతలక్ష్మారెడ్డిలతో కలిసి మాట్లాడారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు 2500 ఎప్పటి నుంచి ఇస్తారో గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదన్నారు. రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాట లేదని.. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిపై ఒక్కమాట కూడా చెప్పలేదన్నారు. నిరుద్యోగులకు రూ.4వేలు ఇచ్చే విషయాన్ని ప్రస్తావించలేదన్న హరీష్‌రావు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ గురించి మాత్రమే చెప్పారన్నారు. మేనిఫెస్టో అంశాల గురించి ఎక్కడా చెప్పలేదని, కాంగ్రెష్ ప్రభుత్వం అసెంబ్లీ, గవర్నర్ ప్రతిష్టను దిగదార్చిందన్నారు. 'ప్రజావాణి' కార్యక్రమం ప్రభావం చూపించలేక పోయిందని రోజూ విజ్ఞప్తులు స్వీకరిస్తామని చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి ఒక్క రోజు మాత్రమే వెళ్లారన్నారు. అలాగే ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని ప్రభుత్వం చెబుతుందని వాటిని పాక్షికంగానే అమలు

## అసెంబ్లీ మీడియా పాయింట్


చేశారన్నారు. గవర్నర్ ప్రసంగంలో ఆరోగ్యశ్రీ ప్రస్తావన లేదంటే దాని అమలు సరిగ్గా లేదని చెప్పకనే చెప్పారని విమర్శించారు. మరో 10-15రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తే హామీల అమలు ఎలా సాధ్యపడుతుంది ? వీరి నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని హరీష్‌రావు పేర్కొన్నారు.

**కాంగ్రెస్-బిఆర్ఎస్ లోపాయకారి ఒప్పందం: బిజెపి ఎమ్మెల్యేలు**



లోక్‌సభ ఎన్నికల కోసమే కేఆర్ఎంబీ పేరుతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు నాటకాలు ఆడుతున్నారని బిజెపి ఎమ్మెల్యేలు ఆరోపించారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆపార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రాజాసింగ్, పాయల్ శంకర్, పాల్వాయి హరీస్, రామారావు పటేల్, మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య లోపాయకారి ఒప్పందం జరిగిందని ఆరోపించారు. కృష్ణాజలాలపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ అవినీతిపై సిబిఐ విచారణ కోరిన ంరేవంత్‌రెడినడ ..ఇప్పుడెందుకు మాట్లాటం లేదని ప్రశ్నించారు. సిఎం రేవంత్ సిబిఐకి ఉత్తరం రాస్తే కెసిఆర్ అవినీతిపై విచారణ ప్రారంభమవుతుందన్నారు. సిబిఐ విచారణ చేస్తే బిఆర్ఎస్ నేతలు పట్టుబడతారని కాంగ్రెస్ భయపడుతుందని వారు ఎద్దేవా చేశారు. విభజనబిల్లులో అన్ని విషయాలు దగ్గరుండి రాపించానని కెసిఆర్ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న నీటికి అదనపు నీరు వాడుకోవాలని విభజన అంశాల్లో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటేనని ,ఎన్నికల సమయంలోనే ఇరు పార్టీలు తిట్టుకుంటాయని ఆరోపించారు. సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తుందనానరు. మోడీ వేవ్‌ను సైడ్‌ట్రాక్ చేసేందుకే రెండుపార్టీలు చూస్తున్నాయని ..రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ కెఆర్ఎంబీనే ఎందుకు ప్రస్తావిస్తున్నారని ప్రశ్నించారు.

**గవర్నర్ ప్రసంగం వినని కెసిఆర్ ప్రజలకు అవసరమా?: మల్‌రెడ్డి రంగారెడ్డి**



గవర్నర్ ప్రసంగం వినడానికి రాని కెసిఆర్ ప్రజలకు అవసరమా అని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విమర్శిం చారు. గవర్నర్ ప్రసంగం వినడానికి కెసిఆర్ అసెంబ్లీకి రావాలి కదా అని ప్రశ్నించారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఆస్తులను కూడబెట్టుకోవడం తప్ప కెసిఆర్ ప్రజలకు చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. ఇటీవల బిఆర్ఎస్ నేతలు అవాక్కులు చెవాక్కులు విసురుతున్నారని రెండు సార్లు అధికారంలో ఉన్నప్పుడు ఏంచేశారని ప్రశ్నించారు. తాము చెప్పిన ఆరుపథకాలను అమలు చేసి తీరుతామన్న రంగారెడ్డి ఇలా మాట్లాడితే బిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు ఉండవన్నారు. వారికి ప్రజలకు బుద్ధిచెప్పినా మారడం లేదని సిఎంపై విమర్శలు చేసే ముందు ఆలోచించాలని లేకుంటే ప్రజలే బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

# పాలమూరు రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య



సింగోటం రాము (ఫైల్)

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దారుణం చోటుచేసుకుంది. యూసుఫ్‌గూడలోని లక్ష్మీనరసింహనగర్‌లో అర్ధరాత్రి హత్య జరిగింది. పాలమూరుకు చెందిన సింగోటం రాము అనే వ్యక్తి మర్మాంగాలతోపాటు గొంతు కోసి అతి కిరాతకంగా హత్య చేశారు. రాత్రి 11గంటల సమయంలో పదిమంది వరకు గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై దాడిచేసి హత్య చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. సింగోటం రాము నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. రాము రియల్ ఎస్టేట్ వ్యాపారిగా, రాజకీయాలలోను ఆయన చురుకుగా పాల్గొనేవారు. గత శాసన సభ ఎన్నికల్లో బిజేపి పార్టీలో చేరారు. పార్లమెంటు ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు యోచిస్తున్నట్లు సమాచారం. ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈహత్య వెనుక రాజకీయ కోనాలు ఉన్నాయా, అనే ఉద్దేశ్యంతోనే ఎంక్వైరీ చేస్తున్నారు. ప్రస్తుతం బోరబండ ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్‌తో సహ ఐదుగురు నిందుతులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు సమాచారం. అయితే ఈమర్డర్ కేసులో హనీట్రాప్ కోణం వెలుగులోకి వచ్చింది. హత్యకు ముందు యువతితో ఫోన్ చేయించి సింగోటం రామును యూసుఫ్‌గూడకు మనీగ్యాంగ్ పిలిపించింది. అతను రాగానే వలపన్ని హత్య చేశారు. అయితే గత కొంత కాలం నుంచి యువతితో రాముకు పరిచయం ఉన్నట్లు తెలుస్తుంది. రాముని చంపి ఫ్లాట్‌లో పెట్టామని కుటుంబ సభ్యులకు రౌడీ షీటర్లు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లిహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని రాము మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఇప్పటికే మనీగ్యాంగ్ సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

### అధికారంలో ఉన్నప్పుడు బిసి, ఎస్సీ, ఎస్టీలు

## ఎమ్మెల్సీ కవితకు ఎందుకు గుర్తుకు రాలేదు?

### మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్నప్పుడు మీకు బిసి, ఎస్సీ, ఎస్టీలు ఎందుకు గుర్తుకు రాలేదని ఎమ్మెల్యే కల్వకుంట్ల కవితన మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు విషయంలో బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఏ సంఘం దగ్గరికి వెళ్లకుండా ఫాంహౌజ్ దగ్గరికి వెళ్లి కెసిఆర్‌ను నిలదీయాలన్నారు. బిఆర్ఎస్ నుంచి రాజ్యసభ సీటను మళిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఉద్యమకారుడు శ్రీకాంతచారి తల్లికి ఇవ్వాలని అడగాలన్నారు.

అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీకాంతచారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ సీటు ఇస్తామని సోషల్ మీడియాలో ప్రచారం చేయించి అవమానపరిచారన్నారు. దుబాయ్, అమెరికా, సింగపూర్‌లలో వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించడంలో బిఆర్ఎస్ పార్టీ ప్రసిడెంట్ కెటిఆర్ బిజిగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు ఒప్పుకుని కెసిఆర్ కుటుంబం మొత్తం తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాసి క్షమాపణ అడగాలని, వారు చేసిన పాపాలకు ప్రాయశ్చితం చేసుకోవాలన్నారు.

# కెసిఆర్ కాలం చెల్లిన ఔషధం

## మనుగడ కోసం మాట్లాడుతున్నారు..
## మేడిగడ్డ చర్చ పక్కదారికే కెఆర్ఎంబి ఎత్తుగడ: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:** కెసిఆర్, బిఆర్ఎస్ గురించి ప్రజలు ఆలోచించడం మానేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కెసిఆర్ కాలం చెల్లిన ఔషధమని పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై ప్రసంగం పూర్తి అయిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి రాలేదంటేనే కెసిఆర్ ఎంత బాధ్యతగా ఉన్నారో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ విపక్ష నేతగా అసెంబ్లీకి రావాలని తాను కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని హైకోర్టు చెప్పిందని, రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవాలని సూచించినట్లు చెప్పారు. ఉన్నత న్యాయస్థానం చెప్పిన అంశంపై మంత్రివర్గ సమావేశంలో లేదా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

మిషన్ భగీరథపైనా విచారణకు ఆదేశించామని సిఎం వెల్లడించారు. ఉద్యోగ నియామకాల విషయంలో స్పష్టతతో ఉన్నామన్నారు. విధానపరమైన లోపాలు లేకుండా పాలన సాగిస్తున్నామని సిఎం తెలిపారు. రాజ్యసభ ఎన్నికల్లో ఎంతమంది పోటీ చేసేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పారు. కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేస్తామని తెలిపారు. మా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉందని, ఆరు గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తామన్నారు. త్వరలోనే మరో రెండు గ్యారంటీలు అమల్లోకి వస్తాయని, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ గ్యారంటీల అమలుపై తీవ్రంగా కసరత్తు చేస్తున్నామన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు.

కెసిఆర్ సభకు వస్తారా? ఇవాలైతే రాలేదు..బిఏసీకి కూడా రాలేదు, ఏం చర్చ చేయాలి అనేది అక్కడే కదా అని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగంకే రాలేదని, కెసిఆర్ తెలంగాణ మీద ఎంత సీరియస్‌గా ఉన్నాడు అనేది అర్థం అవుతోందన్నారు. మరోవైపు బిఏసీ సమావేశానికి కెసిఆర్ స్థానంలో హరీశ్‌రావు వెళ్లడంపై సిఎం రేవంత్ స్పందించారు. బిఏసి సమావేశానికి అందులోని సభ్యులే రావాలని స్పష్టం చేశారు. రేపు హిమాన్షు(కెటిఆర్ తనయుడు) కూడా వస్తానంటే ఎలా అని ఎద్దేవా చేశారు. ఐదేళ్లపాటు అసెంబ్లీ వ్యవహారాల మంత్రిగా చేసిన హరీశ్‌రావుకు ఆ మాత్రం అవగాహన లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రతిపక్ష హోదా నేతకు చాంబర్ కేటాయింపుపైనా రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీలో బిఆర్ఎస్‌కు చాంబర్ ఇవ్వాలని వారు కోరారని, వారికి చాంబర్ ఎక్కడ ఇవ్వాలి. ఎక్కడ ఇవ్వ వద్దు అనేది తమ పరిధిలోని అంశం కాదని... ఇది స్పీకర్ పరిధిలోని అంశంగా ఆయన పేర్కొన్నారు. అంశాలు చర్చించాల్సిన అవసరం ఉందనుకుంటే స్పీకర్ సభ నిర్వహణ కాలం పొడిగించవచ్చని చెప్పారు. కెఆర్ఎంబీకి ప్రాజెక్టులను గత ప్రభుత్వం అప్పగించిందని ఆరోపించారు. మేడిగడ్డ మీద చర్చ పక్కదారి పట్టించేందుకే కెఆర్ఎంబీ ఇష్యూను కెసిఆర్ తీసుకుంటున్నారన్నారు. నీ ఆధీనంలో ఉన్న నాగార్జున సాగర్ మీదికి జగన్ తుపాలకులతో పోలీసులను పంపి గుంజుకునే పని చేశారని, మూడు రోజుల పాటు పోలీసులు ఉన్నారని అప్పుడు నువ్వు ఎక్కడ పడుకున్నావు? అని కెసిఆర్‌ను ప్రశ్నించారు. ఏపీ వాళ్ల ప్రతి రోజు 12.5 టిఎంసీలను తీసుకెళ్తుంటే కెసిఆర్ అడ్డుకోలేదని ధ్వజమెత్తారు.

బేసిన్‌లు లేవు, భేషజాలు లేవని కెసిఆర్ అన్నారు. అక్కడే ఆయన కమిట్‌మెంట్ ఏంటో తెలిసిపోతుందని ఆరోపించారు. రోజా పెట్టిన చేపల పలుసు తిని రాయలసీమను రత్నాలు చేస్తా అన్నారన్నారు. కెసిఆర్ కమిట్‌మెంట్ అంటే ప్రజలకు కూడా అర్థమైందని, కృష్ణా జలాల విషయంలో కెసిఆర్ చిత్తశుద్ధిని ప్రజలు చూశారన్నారు. కెసిఆర్ చిత్తశుద్ధిని గుర్తించి కృష్ణా బేసిన్ ప్రజలు బిఆర్ఎస్‌ను తిరస్కరిస్తూ తీర్పును ఇచ్చారన్నారు.

కెసిఆర్ కమిట్‌మెంట్ మీద ఎవడికైనా డౌట్ ఉందంటే హరీష్‌కే ఉందన్నారు. కెసిఆర్ కూడా వచ్చినా సిఎంగా తాను కలుస్తానని, కెసిఆర్ దగ్గరికి వెళ్లి కలిసినప్పుడు చర్చ చేయనప్పుడు ఎమ్మెల్యేలు నన్ను కలిసినప్పుడు చర్చ ఎందుకు అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విజయ్‌సాయిరెడ్డి నాన్ సీరియస్ పొలిటిషియన్, అలాంటి వాళ్లను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సిఎం రేవంత్ అన్నారు. సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని కోరామన్నారు.

## పేరుకే సౌకర్యాలు.. భక్తులకు తప్పని అవస్థలు!
### జంపన్నవాగు నుండి గద్దెల వరకు భక్తులకు వాహనాల ఇబ్బందులే
### కంటితుడుపుగా సమీక్షలు.. అవగాహన సదస్సులు

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర సందర్భంగా వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పన చేస్తున్నామని చెప్పడమే తప్ప సౌకర్యాలు కల్పించిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదని, అడుగడుగున చూసినా భక్తులకు ఇబ్బందులే ఏర్పడుతున్నా యని ఆరోపణలు వస్తున్నాయి. భక్తులకు తప్పని అవస్థలు అనే విధంగా ఉన్నాయంటున్నారు. పస్ర నుండి నార్లాపురం మీదుగా మేడారం వరకు ప్రైవేటు వాహనాల రద్దీ బాగానే ఉంటుంది. వాహనాలను నియంత్రించి భక్తులకు అనుగుణంగా చేసిన దాఖలాలు లేకపోలేదు. వాహనాలు వస్తున్న భక్తులకు సునాయసంగా ప్రయాణం చేసే విధంగా ఉండడం లేదంటున్నారు. పోలీసులు లేకపోవడంతో వాహనాల రద్దీ పెరిగిపోతూ ప్రతి రోజు కూడా ట్రాఫిక్ జామ్ జరుగుతుంది. ఆదివారం సెలవు దినం అవ్వడంతో భక్తుల రద్దీ కనుచూపు మేరలో ఉండడం లేదంటున్నారు. లక్షలాది మంది రావడంతో ఎక్కడికి అక్కడ వాహనాలు ఆగిపోతున్నాయి. గంటల తరబడి ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అంతేకాకుండా జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసిన భక్తులు గద్దెల వరకు ఖాళీ నడకన నూతన వస్త్రాలను అలంకరించి మొక్కుల కోసం వస్తున్నారు. వాహనాల రాకపోకల వలన గద్దెల వరకు వస్తున్న భక్తులు ఇబ్బందులు కలుగుతున్నాయి. వాహనాలను ఊరట్టం క్రాస్ వద్దే నిలుపు దల చేసినట్లు అయితే భక్తులకు ఆటంకం లేకుండా పోతుంది. అది చేయకపోవడం మూలంగా పోలీసు అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా జాతర స్టార్ట్ అయిన నాటి నుండి ఇప్పటి వరకు కూడా గద్దెల వరకు



వస్తున్న భక్తులు ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు అన్ని విధాల చేస్తున్నామని కలెక్టర్ చెప్పడమే తప్ప భక్తులకు ఇబ్బందులు తప్పలేకపోతున్నాయి. అధికారులు కూడా కలెక్టర్ సూచనల మేరకే కంటి తుడుపుగా పనిచేస్తున్నారు. కానీ నిర్లక్ష్యపు నీడలోనే ఇష్టారాజ్యంగా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కంటి తుడుపుగా సమీక్షలు అవగాహన సదస్సులు చేయడమే తప్ప సమీక్షలు నిర్వహించిన విధంగా ప్రభుత్వం విడుదల చేసిన నిధుల ప్రకారంగా సౌకర్యాలను చేపట్టిన దాఖలాలు లేకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. ఇప్పటికైనా అధికారులను పుర్మయించి జిల్లా కలెక్టర్ నిజ నిర్ధారణ తెలుసుకుని భక్తులకు ఎక్కడెక్కడ సౌకర్యాలు లోటు ఏర్పడుతుందో పర్యటించి తెలుసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## క్రిబ్‌కో ప్రతినిధులతో సిఎం రేవంత్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:** సచివాలయంలో కెఆర్ఐబిహెచ్‌సిఒ(క్రిబ్‌కో) ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, క్రబ్‌కో ఛైర్మన్ చంద్రపాల్ యాదవ్,సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## టిఎస్‌పిఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డిని తొలగించాల్సిందే: కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:** టిఎస్‌పిఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డిపైన అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అవినీతి ఆరోపణలు వస్తున్న మహేందర్‌రెడ్డి పైన జ్యుడిషియల్ ఎంక్వరీ వేయాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మహేందర్‌రెడ్డిని పదవి నుంచి తొలగించాలని అన్నారు. గురువారంనాడు ఆమె మీడియాతో మాట్లాడారు.

కెసిఆర్ చేసిన పనులను తాము చేసినట్లు ప్రభుత్వం చెప్పుకుంటోందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పడం సిఎం రేవంత్‌రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. డిపెండెంట్ ఉద్యోగాలు ఇస్తూ తామే ఉద్యోగాలు ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుం టున్నారని విమర్శించారు. ప్రభుత్వంలో ఉండి కెసిఆర్‌ను ఇష్టానుసారంగా దూషిస్తున్నారని విమర్శించారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-7-A

భూమి అమ్మకానికి సంబంధించిన నోటీసు
తహశీల్దార్ వారి కార్యాలయము, జహీరాబాద్ మండలము, సంగారెడ్డి

గజిట్ సంఖ్య : 45 తేది: 02.01.2024
లేఖ సంఖ్య : బి/1428/2023 తేది: 05.02.2024

డిఫాల్టర్ లేదా అతని తరపున వ్యవహరించే ఇతర వ్యక్తి లేదా, అట్టి భూమిపై ఆసక్తిని క్లెయిమ్ చేసే వ్యక్తి 1864 నాటి ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ రికవరీ చట్టం II నిబంధనల ప్రకారం కింద పేర్కొన్న భూములను అమ్మకం కోసం నియమించబడిన రోజు కంటే ముందు రోజు సూర్యాస్తమయానికి ముందు మొత్తం రెవిన్యూ బకాయిలు, వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో బకాయిల పూర్తి మొత్తాన్ని చెల్లించని యెడల రెవిన్యూ బకాయిల కోసం బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది.

| మండలము | గ్రామము | ఫీల్డ్ | | డిఫాల్టర్‌కు చెందిన భూమి (పంజా), పుంజ లేదా తోట (ఏదైనా) మరియు దానిపై భవనం వివరణ (ఉంటే) | అంచనా విస్తీర్ణం ఎ.గుం. లు | బకాయిల మొత్తం | డిఫాల్టర్ పేరు | విక్రయ తేది |
|---|---|---|---|---|---|---|---|---|
| | | సర్వే నెం. | సబ్ డివిజన్ | | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| జహీరాబాద్ | కొత్తూర్-బి | 18 | 18/2 | మెట్ట | ఎ.0.07గుం. | రూ. 9,01,06,341 | M/S ట్రైడెంట్ షుగర్స్ లిమిటెడ్ | 28.02.2024 |
| | | 19 | 19 | మెట్ట | ఎ.18.12గుం. | | | |
| | | 20 | 20 | మెట్ట | ఎ.15.23గుం. | | | |
| | | 26 | 26/1/1 | మెట్ట | ఎ.7.00గుం. | | | |
| | | 173 | 173/1/2 | మెట్ట | ఎ.0.05గుం. | | | |
| | | | మొత్తం | ఎ.41.07గుం. | రూ.9,01,06,341 | | | |

ప్లాంట్ మరియు మెషినరీ

| | | | |
|---|---|---|---|
| జహీరాబాద్ | కొత్తూరు-బి | M/S ట్రైడెంట్ షుగర్స్ లిమిటెడ్ | చెరుకు అందజేయడం, తయారీ & రసం తీసే యంత్రం |
| | | | మరిగే ఇల్లు, మరియు ప్రాసెస్ హౌస్ |
| | | | బాయిలర్ హౌస్, మరియు ఇంధన హ్యాండింగ్ పరికరాలు |
| | | | పవర్ హౌస్ మరియు దాని ప్యానెల్స్ కేబుల్స్ |
| | | | పంపులు మోటార్లు మరియు దాని ఇతర ఉపకరణాలు |
| | | | ఇన్‌స్ట్రుమెంటేషన్ మరియు ఇతర పిఎల్‌సి ఆధారిత నియంత్రణ వ్యవస్థ |
| | | | దుకాణాలు మరియు వర్క్ షాప్ |
| | | | ఫ్యాక్టరీ షెడ్లు, గోడౌన్లు మరియు దాని ఇతర కార్యాలయ ఫర్నిచర్ |
| | | | కొత్త పరికరాల జాబితా |

వేలం స్థలం, తేదీ & సమయం : M/S ట్రైడెంట్ షుగర్స్ లిమిటెడ్, కొత్తూరు (బి) గ్రామం, జహీరాబాద్(ఎం), సంగారెడ్డి (జిల్లా): 28.02.2024న ఉదయం 11.00 గంటలకు.

ఆసక్తి గల బిడ్డర్లు చెల్లించవలసిన EMD మొత్తం రూ.8.628 కోట్లు (ఎనిమిది కోట్ల అరవై రెండు లక్షల ఎనభై రెండు వేలు మాత్రమే) అంటే రిజర్వ్ ధరలో 10% (రూ.86.28 కోట్లు) రూపాయలు. శ్రీయుత జిల్లా కలెక్టర్, సంగారెడ్డి గారి ద్వారా నియమించబడిన అధికారి గారైన శ్రీయుత తహశీల్దార్, జహీరాబాద్ గారి పేరు మీద DD/RTGS తేదీ: 27.02.2024 సాయంత్రం 5.00 గంటల వరకు జమ చేయగలరు.

ప్రస్తుత ఫస్లీ మొత్తం (లేదా మిగిలిన సందర్భం) కోసం భూమిపై కొనుగోలుదారు చెల్లించాల్సిన ప్రస్తుత ఆదాయం రూపాయలు:- రూ. 9,01,06,341/- మరియు వడ్డీతో సహా, తనఖా పెట్టిన రూ. 24,50,05,896/- మరియు వడ్డీతో సహా మరియు ఇతరత్ర బకాయిలు.

పాల్గొనే బిడ్డర్ M/S ట్రైడెంట్ షుగర్ ఇండస్ట్రీ మొత్తం యూనిట్‌ని కొనుగోలు చేయాలి. మరియు షుగర్ ఇండస్ట్రీని నడపడంలో అనుభవం ఉండి, మరియు వచ్చే క్రషింగ్ సీజన్ నుండి షుగర్ ఫ్యాక్టరీని నడుపుతామని హామీ ఇవ్వాలి, మరియు చెరుకు సాగుదారుల ప్రయోజనాల కోసం ఆ మేరకు హామీ ఇవ్వాలి.

కలెక్టర్ లేదా దాని తరపున అధికారం పొందిన ఇతర అధికారి ధృవీకరించే వరకు విక్రయం అంతిమంగా ఉండదు మరియు అప్పీళ్లను సమర్పించే అటువంటి విక్రయాలకు సంబంధించి ఏదైనా ప్రొసీడింగ్‌ల ద్వారా బాధపడే పార్టీలను అంగీకరించడానికి విక్రయం మరియు నిర్ధారణ మధ్య ముప్పై రోజుల వ్యవధి అనుమతించబడుతుంది. విక్రయం జరిగినట్లు నిర్ధారించిన తర్వాత, ఆ భూములు కొనుగోలుదారు పేరుపై నమోదు చేయబడి, కలెక్టర్ సంతకం చేసి సీల్ చేసిన విక్రయ ధృవీకరణ పత్రాన్ని అతనికి మంజూరు చేస్తారు.

భూముల వివరణలో గానీ, వాటి అంచనా విస్తీర్ణంలో గానీ జరిగిన పొరపాట్లకు ప్రభుత్వం బాధ్యత వహించదని స్పష్టంగా అర్థం చేసుకోవాలి.

సేల్ రియలైజేషన్ మొత్తాలు చెరకు ధర బకాయిలు, మోర్ట్‌గేజీ బకాయిలు మరియు ఇతర చట్టబద్ధమైన బకాయిలకు చెల్లించబడతాయి. మిగిలిన మొత్తం M/S ట్రైడెంట్ షుగర్స్ లిమిటెడ్ యజమానికి చెల్లించబడుతుంది.

సం/- తహసిల్దార్
జహీరాబాద్ మండలము

DIPR Ro.NO: 896/LA/PP/Advt/Pub/2023-24


## ఇ-ఫార్ముల కార్ రేసు నిధుల విడుదలపై ప్రభుత్వం ఆగ్రహం
### అరవింద్‌కుమార్‌పై కేసు నమోదు?

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహణకు సంబంధించి నిధుల విడుదలపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఈ క్రమంలో ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్‌పై కేసు నమోదు చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ఫార్ముల కార్ రేసుల నిధుల విడుదల అంశం సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ మెడకు ఉచ్చుబిగుసుకుంది. నిబంధనలకు విరుద్ధంగా నిధులు ఎలా విడుదల చేశారు, పార్ములా రేసుకు సంబంధించిన ఒప్పందంపై వివరణ ఇవ్వాలంటూ సిఎస్ శాంతికుమారి అరవింద్‌కుమార్‌కు గత నెలలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మెమో జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే నిధుల విడుదల చేయడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా భావిస్తుంది. ఈక్రమంలోనే అరవింద్‌కుమార్‌పై కేసు నమోదు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ఫార్ములాతో త్రైపాక్షిక లాంగ్ ఫారం ఒప్పందం ఎందుకు నమోదు చేశారని, ప్రభుత్వ అనుమతి లేకుండా రూ.54కోట్లు రూపాయలు విడుదల చేశారంటూ అరవింద్‌కుమార్‌ను గతంలోనే ప్రశ్నించారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే హైదరాబాద్‌లో ఈ ఫార్ములా రేసింగ్ ఫిబ్రవరి 10వ తేదిన జరగాల్సి ఉంది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుత పరిస్థితులలో నిర్వహించలేమని ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో గత యేడాది అక్టోబరు 30వ తేదిన ఏర్పాటు చేసుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం ఉల్లంఘించిందని పేర్కొంటూ న్యాయపోరాటం చేసేందుకు రేస్ నిర్వాహకులు(ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషల్ ఆటోమొబైల్స్(ఎఫ్ఐఎ)) సిద్దమైంది. ఒప్పందం, నిధుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ ఆరోపిస్తూ ప్రభుత్వానికి సంస్థ నోటీసులు పంపించింది. సంస్థ నోటీజులు జారీ చేయడంపై ప్రభుత్వం ఘాటుగా స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందమే చట్టవిరుద్ధంగా ఉన్నప్పుడు ఉల్లంఘన ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. నిబంధనలు, చట్టాలకు వ్యతిరేకంగా ఎన్నికల కోడ్‌లో అమల్లో ఉన్నప్పుడు చేసుకున్న ఒప్పందం అన్నారు. అంతేకాకుండా అధికారి స్థాయిలో ఒప్పందం జరగడం ఏమిటని ప్రభుత్వం ప్రశ్నించడమే కాకుండా ప్రభుత్వం నుంచి తీసుకున్న డబ్బులను వెనక్కు ఇవ్వాలని నిర్వాహకులు ప్రభుత్వం సూచించింది. అంతేకాకుండా రేస్ నిర్వహణకు సంబంధించిన వాటిపై ప్రభుత్వ అధికారులు పలు అంశాలను ఆరా తీశారు. రేస్ నిర్వహణకు సంబందించి ఎన్నికల ప్రవర్తన నియామవళి ఉన్న సమయంలో నిధులు మంజూరు చేయడంపై ఆరా తీశారు.

## కోడి కత్తి కేసు నిందితుడు శ్రీనివాస్‌కు బెయిల్

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాస్ బెయిల్ లభించింది. అతడికి ఏపీ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ..25వేల పూచీకత్తుతో రెండూ ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. ప్రతి ఆదివారం ముమ్మిడివరం పీఎస్‌లో హాజరు కావాలని స్పష్టం చేసింది. కేసు గురించి మీడియాతో మాట్లాడవద్దని శ్రీనివాస్‌ను హైకోర్టు ఆదేశించింది. 2018 అక్టోబర్25న విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న నేటి సీఎం జగన్‌పై దాడి కేసులో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేసాడు,. న్యాయస్దానం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాడు, దీనిపై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని, నిందితుడు జైలులోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్దానం ఇటీవల తీర్పును రిజర్వు చేసింది. ఇక ఇప్పుడు కోడి కత్తి శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

## మహిళలకు ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు
### తెలంగాణ సర్కార్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తెలంగాణలో మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో లబ్ధి చేకూరేలా రాష్ట్ర సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. ఇందుకు గాను ప్రత్యక్ష నియామకాల్లో మహిళా అభ్యర్థులకు ప్రత్యేకంగా రోస్టర్ పాయింట్‌ను మార్క్ చేయకుండా ఓపెన్, రిజర్వుడ్ కేటగిరీల్లో 33 శాతంగా 1/3 రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం అన్ని బోర్డులకు కీలక ఆదేశాలు జారీ చేసింది.

దీంతో ఇక మీదట ప్రభుత్వ ఉద్యోగాల్లో వర్టికల్ రిజర్వేషన్లు వర్తించవు. కాగా మహిళా రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పష్టత రావడంతో అందుకు అనుగుణంగా టిఎస్‌పీఎస్సీ, ఇతర బోర్డుల ద్వారా నిర్వహించే వివిధ ఉద్యోగాల్లో మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రానున్నాయి.


తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

1. హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో, బంజారాహిల్స్, TSICCC, టవర్-B యొక్క 11వ అంతస్తు పై కార్యాలయ ఫర్నీచర్ యొక్క సరఫరా మరియు నెలకొల్పుటతో నిర్దేశింపబడిన సివిల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, నెట్‌వర్కింగ్, పార్టిషన్లు (గ్లాస్/లామినేటెడ్) ఇంటీరియర్/డిజైన్ పనులు, అగ్నిమాపక పద్ధతి నవీకరణ, ఫ్లోరింగ్, AC డక్ట్‌ల మరమ్మతులు, చేపట్టడానికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 2. టెండరుదారులు టెండర్ షెడ్యూల్‌ను 09.02.2024 ఉ.11.00గం. నుండి ఆపై ఇ-మార్కెట్ ప్లేస్ http://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 16.02.2024న లేదా ముందు ఉ.11.00గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ http://tender.telangana.gov.in పై చూడవచ్చును.

సం/-. డైరెక్టర్ తరఫున, తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్.
DIPR.No.2650-DP/CL/Advt/1/2023-24 తేది: 08.02.2024


## మానవతా చిహ్నం సాంస్కృతిక సౌజన్యమూర్తి కె.వి.రమణ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** యావత్ కళలు, కళాకారులపై అమిత ప్రేమానురాగాలకు మారుపేరు, మానవత్వానికి మూర్తికత్వం, అనురాగం మూర్తీభవించి సాంస్కృతిక సౌజన్యమూరి డా. కె.వి.రమణ అని ప్రముఖులు ప్రశంసించారు. ప్రతీ కళాకారుడిపెదాలపై చిరు నవ్వులు పూయాలి, కళ్లల్లో వెలుగు విరజిమ్మాలని నిరంతరం తపన పడుతూ మ్యాన్ ఆఫ్ యాక్షన్, ఐడియల్స్‌గా జీవితాన్ని కొనసాగిస్తున్న బ్యూరో కాట్, దయ, కరుణ, జాలి మనసున్న మనిషి, అధికారి మనిషిని మనిషిగా గౌరవించే వ్యక్తి ఆయనని కొనియాడారు.



డా. కె.వి.రమణ దంపతులను సన్మానిస్తున్న కొండలరావు, మామిడిహరికృష్ణ, ఒలేటి, బాద్మి, లంక, వంగ, సత్యనారాయణ తదితురులు

సాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు సారథ్యంలో, సత్యభాభారతి, యువకళావాహిని, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం సాయంత్రం 4 నుండి రాత్రి 10గంటల వరకు ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ సభాధ్యక్షతన జరిగిన సాంస్కృతిక సౌజన్యమూర్తి, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సారిపల్లి కొండలరావు విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ తొలి ఛైర్మన్ బాద్మి శివకుమార్, డా. ఒలేటి పార్వతీశం, దైవజ్ఞశర్మ, నిర్వహణ సంస్థల అధినేతలు జి.సత్యనారాయణ, లంక లక్ష్మీనారాయణ, వంగా శ్రీనివాస్‌గౌడ్, పలువురు ప్రముఖులు తదితరులతో కలిసి డా. కె.వి.రమణ దంపతులను ఘనంగా సన్మానించి ఆయన తెలుగుభాష, సాంస్కృతిక, సాహిత్య, కళా, ఆధ్యాత్మిక, సామాజిక రంగాలకు చేస్తున్న విశేషకృషి ప్రజాసేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## మాపై నమోదు చేసిన కేసును కొట్టివేయండి
### హైకోర్టులో గండ్ర దంపతుల పిటిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తమపై భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన కేసును కొట్టివేయాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి, ఆయన సతీమణి ,వరంగల్ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. భూపాలపల్లి పట్టణంలోని పుల్లూరి రామయ్యపల్లి శివారు చెరువు శిఖం భూవివాదానికి సంబంధించి జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులపై కేసు నమోదు చేశారు.

## రూ.26,913 కోట్ల లాభంతో ఎల్ఐసి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఎల్ఐసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడవ త్రైమాసిక లాభాల్లో దాదాపు 50 శాతం పెరుగుదల నమోదై 26,913 కోట్ల రూపాయల మేర లాభం చేకూరింది. బోర్డు ఆఫ్ డైరక్టర్లు మూడవ త్రైమాసిక వివరాలను గురువారం ఆమోదించారు. జీవిత బీమా వ్యాపారంలో మార్కెట్ వాటా 58.90 శాతం కలిగి ఉందని ఒక ప్రకటనలో తెలిపింది. వ్యక్తి గత వ్యాపారంలో 38.74 శాతం, సమూహ వ్యాపారంలో 72.24 శాతం మేర కలిగి ఉంది. డిసెంబరుతో ముగిసిన తొమ్మిది నెలల వ్యవధిలో మొత్తం ప్రీమియం ద్వారా సమకూరిన ఆదాయం 3,42,244 కోట్ల రూపాయలు కాగా, గత ఏడాది ఇదే కాలానికి 2,22,776 కోట్ల రూపాయలుగా ఉంది. వ్యక్తిగత వ్యాపార ప్రీమియం కూడా గత ఏడాదితో పోలిస్తే 2,00,429 కోట్ల రూపాయల నుండి 2,09,719 కోట్ల రూపాయలకు పెరిగింది. వ్యక్తిగత పాలసీలకు సంబంధించి గత ఏడాది 1,25,56,046 పాలసీలు కాగా, గత నెలాఖరు నాటికి 1,28,90,843 పాలసీలకు పెరుగుదల చోటు చేసుకుంది.




# 'గామి'.. మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతి...

మాస్ కా దాస్ విశ్వక్ సేన్, విద్యాధర్ కాగిత దర్శకత్వంలో విశ్వక్‌సేన్ చేస్తున్నప్రతిష్టాత్మక చిత్రం గామి.. కారీనతక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ అడ్వెంచర్‌డ్రామాను వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. ఈచిత్రం మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. విశ్వక్ సేన్ మాట్లాడుతూ, వారణాసిలోనగామి షూటింగ్ చేస్తున్నపుడు ఫోన్‌లో ఫలక్‌నామా దాస్‌టీజర్ ఎడిట్ చేస్తుండేవాడినని, దర్శకుడు విద్యాధర్ గామి కోసం చాలా రీసెర్చ్‌చేశారన్నారు. సినిమాలోని ప్రతి ఎలిమెంట్ గురించి చాలా లోగుగా రాసుకున్నాడని అన్నారు. ఈసినిమా మొదలు పెట్టినపుడు



సమయం పడుతుందని తెలుసు అని అన్నారు. దాదాపు నాలుగున్నరేళ్లపాటు చేశామన్నారు. ఇంత సమయం ఇచ్చాంకాబట్టి మంచి సీజీని రాబట్టుకున్నామని తెలిపారు. ఈసినిమా కోసం కష్టపడ్డామని, అయితే అవేమీ గుర్తులేవన్నారు.. అయితే నిజంగానే కుంభమేళాలో ఒకరిద్దరు నేను అఘోర అనుకోని ధర్మం చేశారన్నారు.. వారణాసిలోన చలికి వణుకుతూ ఓ మూలకూర్చునప్పుడు ఓ ముసలామె భోజనం పెట్టి టీ ఇచ్చిందన్నారు. సినిమా ట్రైలర్ చూశానని, మైండ్ బ్లోయింగ్‌గా ఉందన్నారు.. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందనే నమ్మకం ఉందన్నారు.. గామి మార్చి 8న రిలీజ్ అవుతుందని, కచ్చితంగా అందరినీ సరికొత్తగా అలరిస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్ కాగిత, నిర్మాత కారీనతక్ శబరీష్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రంలో కలర్‌ఫొటో ఫేమ్ చాందిని చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎంజి అభినయ, హారిక, మహ్మద్ సమద్ నటిస్తున్నారు.

# ప్రేమికుల జీవితాలను రిఫ్లెక్ట్ చేస్తుంది

మణికందన్, శ్రీగౌరి ప్రియ, కన్నడ రవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ట్రూ లవర్.. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్‌పీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు.. ఓ విభిన్న ప్రేమకథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు..స్టార్ డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ తెలుగుప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.ఈచిత్రం ఈనెల 10న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ శ్రీగౌరి ప్రియ మీడియాతో మాట్లాడింది..



ఆమె మాటల్లోనే..నేను హైదరాబాద్ అమ్మాయినే.. చిన్నతనం నుంచి కల్చరల్ యాక్టివిటీస్‌లో ఇంట్రెస్ట్ ఉండేది...స్కూలు, కాలేజీ ఈవెంట్స్‌లో పాల్గొనేదాన్ని మ్యూజిక్ నేర్చుకున్నా, పాటలు పాడతా.. 2018ల మిస్ హైదరాబాద్‌గా సెలెక్ట్ అయిన తర్వాత నాకు సినిమా ఇండస్ట్రీ నుంచి ఆఫర్లు మొలయ్యాయి.. ఆర్ట్స్ అంటే ఇష్టం ఉన్నా. హీరోయిన్ అయ్యింది మాత్రం యాక్సిడెంటల్‌గానే.. చిన్నప్పటి నుంచి హీరోయిన్ కావాలనే డ్రీమ్స్ లేవు. వైజయంతీ మూవీస్‌లో ప్రియదర్శితో కలిసి మెయిల్ వెబ్‌సిరీస్ చేశాను. ఆ సిరీస్ నాకుమంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆతర్వాత సుహాస్ హీరోగా నటించిన రైటర్ పద్మభూషణ్, సితార సంస్థలో మ్యాడ్ సినిమాల్లో నటించా. ఇదంతా లాక్‌డౌన్ టైమ్‌లో జరిగింది కాబట్టి నేను చేసిన సినిమాలన్నీ లాస్ ఇయర్ రిలీజ్‌కు వచ్చాయి..ఈమూవీస్ నాకు మంచి గుర్తింపుతెచ్చాయి. ఈచిత్రం విషయానికొస్తే దర్శకుడు ప్రభుదాస్ ట్రూలవర్ స్క్రిప్ట్ చెప్పినపుడుఎంతో ఎగ్జయిటింగ్‌గా అన్పించింది.. ఈ కథను మల్టీ డైమన్షన్‌తో తెరకెక్కించారు.. ఒక జంటమధ్య ఆరేళ్ల కాలంలోజరిగే కథ ఇది.. ప్రతిప్రేమికుడు ప్రేమికురాలు తమ జీవితాలతో ఈ సినిమాలోని సన్నివేశాలను, సందర్భాలను రిలేట్ చేసుకుంటారు.. అదే ఈసినిమాలోని యూనిక్ నెస్.. కమర్షియల్ అంశాల కోసం న్యాచురాలిటీకి దూరంగా వెళ్లకుండా సినిమా సాగుంది.. ఈచిత్రంలో దివ్య అనే క్యారెక్టర్‌లో నటించాను.. మణిచందన్‌తో కలిసి నటించటం హ్యాపీగా అన్పించింది.. ఈచిత్రాన్ని తెలుగులో ఎస్‌కెఎన్, మారుతిగార్లు రిలీజ్ చేస్తున్నారని తెలిసినపుడు చాలా హ్యాపీగా ఫీలయ్యా.. వాళ్ల రిలీజ్ చేస్తే తెలుగు ఆడియెన్స్‌కు బాగా రీచ్‌అవుతుంది. ఒక తెలుగమ్మాయిగా నా సినిమాను మన తెలుగుప్రేక్షకులు చూడాలని కోరుకోవటం సహజమే కదా..




# 'వెన్నెల' కిశోర్ హీరోగా 'చారి 111' రిలీజ్ డేట్

'వెన్నెల' కిశోర్ హీరోగా నటిస్తున్న సినిమా చారి 111. టీజె కీర్తికుమార్ దర్శకుడు సుమంత్ హీరోగా 'మళ్లీ మొదలైంది' వంటి ఫీల్‌గుడ్‌ఎంటర్‌టైనర్ తీసిన తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది.. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్తా విశ్వనాథన్ కథానాయిక.. మురళీ శర్మ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. మార్చి 1న థియేటర్లలో విడుదల కానుందని నిర్మాత తెలిపారు. ఈచిత్రం రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. థియేటంలో గూఢచారిగా ప్రేక్షకుల్ని నవ్వించటానికి వెన్నెల కిశోర్ వస్తున్నట్టు ఉంది.. ఈ జనరేషన్‌కమెడియన్లలో తనకంటూ సపరేట్ కామెడీ స్టైల్ క్రియేట్ చేసుకున్న ఆయన ఈసినిమాలో ఏవిధంగా నవ్విస్తారో థియేటర్లలో చూడాల్సిందే అంటున్నారు. ఈచిత్రం లో ఆయన కన్ఫ్యూజ్ అయ్యే గూఢచారిగా కన్పింస్తారని మేకర్స్ తెలిపారు.. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే యాక్షన్ సినిమా తీశామని, అన్నివర్గాల



ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అన్నారు. దర్శకుడు కీర్తికుమార్ మాట్లాడుతూ, ఇదొక స్పై యాక్షన్‌కామెడీ మూవీ అన్నారు.. సిల్లీ మిస్టేక్స్ చేసే ఒక స్పై పెద్ద కేసును ఎలా సాల్వ్ చేశాడనేది సినిమా అన్నారు. నిర్మాత ఆదితి సోనీ మాట్లాడుతూ,స్పై జాన్ సినిమాల్లో చారి 111 కొత్తగాఉంటుందన్నారు.అతి త్వరలో ట్రైలర్, పాటలు విడుదల చేయనున్నామని తెలిపారు.

**యంగ్ టాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యూజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ఊరుపేరు భైరవకోన. విఐ ఆనంద్ దర్శకత్వం వహించారు.. కావ్యాథాపర్ , వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్‌లో నిర్మించారు. ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా సహనిర్మాత.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.. ఈ చిత్రం ఫిబ్రవరి 16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు వస్తోంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ వర్ష బొల్లమ్మ ఈచిత్రం విశేషాలను పంచుకున్నారు.**

## ఎంజాయ్ చేస్తారు



**ఊరుపేరు భైరవకోన ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

దర్శకుడు విఐ ఆనంద్‌గారు ఈ కథ చెప్పారు. నాకు చాలా కొత్తగా అన్పించింది.. అద్భుతంగా ఉందఇ.. అసలు ఇలాంటి కథ ఎలా ఆలోచించగలిగారో అన్పించింది... ఇలాంటి పాత్ర గతంలో ఎపుడూ చేయలేదు.. చేయగలానా? లేదా? అని ఆలోచించుకోవటానికి కొంత సమయం అడిగాను.. తర్వాత ఆనంద్‌గారు కం ప్లీట్ నేరేషన్ ఇచ్చారు. అది వినగానే చాలా ఆనందంగా అన్పించింది.. చేయగలననే నమ్మకం కుదిరింది.

**ఈచిత్రంలో మీ పాత్ర గురించి?**

ఇందులో భూమి అనే పాత్రలో కన్పిస్తాను.. భూమి ట్రైబల్ గర్ల్... తను ఊర్లో తనొక్కరే చదువుకున్న అమ్మాయి. చూడటానికి అందంగా అమాయకంగా కన్పిస్తుంది. తప్పుని నిలదీసే ధైర్యం ఉన్న అమ్మా యి. ఆ పాత్ర బలం సినిమా చూస్తున్నపుడు ప్రేక్షకులకు అర్ధమవు తుంది.. స్వాతిముత్యం, మిడిల్‌క్లాస్ మెలోడీస్ చిత్రాల్లో గర్ల్ నెక్స్ట్‌డోర్ పాత్రల్లో కన్పించారు. ఇందులో మాత్రం గర్ల్ నెక్స్ట్ ఫారెస్ట్ పాత్ర అనాలి (నవ్వుతూ). ట్రైలర్‌లో చూస్తే నాయకు ఒక యాక్షన్ సీన్ ఉంటుంది.. భూమి పాత్రలో చాలా స్ట్రెంగ్త్, పవర్ ఉంది.

**సందీప్‌కిషన్‌తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

సందీప్ కిషన్‌గారు అందిరినీ చాలా గౌరవంతో చూస్తారు. ప్రతిఒక్కరితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడతాను.. ఆయన దయగల మనిషి. మంచి హ్యూమన్ బీయింగ్.గ్రేట్ కోస్టార్.

**ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ నిర్మాతల గురించి?**

చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్లు.. సినిమాను చాలా గ్రాండ్‌గా నిర్మించారు.

**మీ అప్‌కమింగ్ మూవీస్?**

ఒక మంచి ప్రాజెక్టు చేస్తున్నాను.. దాని గురించి నిర్మాతలు త్వరలో తెలియజేస్తారు. తెలుగు, తమిళ, మలయాళంలో చిత్రాలు చేశాను.




**మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ స్టయిలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈచిత్రం ఫిబ్రవరి 9న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈచిత్రం విశేషాలను వెల్లడించారు.**

**మీరు చాలా కూల్‌గా కన్పిస్తున్నారు. కానీ ఈగల్ ప్రమోషనల్ కంటెంట్‌లో అంతా విధ్వంసం కన్పిస్తోంది? అసలు ఈగల్ ఎలా ఉండబోతుంది?**

ఈగల్‌కాన్సెప్ట్‌లోనే విధ్వంసం ఉంది.. ఇది లార్జర్ దేన్ లైఫ్ ఎంటర్‌టైనర్.. అతని విధ్వంసం సమాజం కోసమే.. అదేమిటనేదిప్రస్తుతానికి సస్పెన్స్. ఇందులో కథానాయకుడు పత్తిపండించే రైతులా ఉంటాడు. అయితే అతను పోరాడుతున్న సమస్య అంతర్జాతీయంగా ఉండేది.. మనకి కూడా రిలవెంట్‌ఆ ఉంటుంది. రాంబో, టెర్మినేటర్ లాంటి సినిమాలను చాలా ఎంజాయ్ చేస్తాం.. అలాంటి ఒక సినిమా తీసుకురావాలనే ప్రస్తుతం ఈగల్ అద్భుతమైన యాక్షన్ డ్రామా ఎంటర్‌టైనర్... కచ్చి తంగా ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు.

**దర్శకుడిగా రెండో సినిమా ఇంత పెద్ద యాక్షన్ చేయటం ఎలా అన్పించింది?**

నాకు మందు నుంచి యాక్షన్ సినిమాలు చేయటం ఇష్టం. అయితే కెరీర్ బిగెనింగ్‌లో కొన్ని పరిమితులు ఉంటాయి. ఇపుడు ఈగల్‌తో పూర్తిస్థాయి యాక్షన్ కమర్షియల్ సినిమా చేసే అవకాశం రావటం ఆనందంగా ఉంది.

## కొత్త రవితేజను చూడబోతున్నారు



**రవితేజకు ఈ కథ ఎపుడు చెప్పారు?**

రవితేజగారితో ధమాకా సినిమాకు కెమెరామెన్‌గా పనిచేస్తున్న సమయంలో ఈ కథ ఆయనకు చెప్పాను.. ఆయన కథ విన్న వెంటనే ఇది మంచి కమర్షియల్ సినిమా చేసేద్దాం అన్నారు.

**నాకు నచ్చిన పాత్ర చేశానని రవితేజ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చెప్పటం ఎలా అన్పించింది?**

రవితేజగారు బ్రిలియంట్ యాక్టర్ అని అందరికీ తెలుసు.. కానీ కొన్నిసార్లు కమర్షియల్ రీజన్స్ వలన ఒకే సినిమాలో కామెడీ డ్యాన్స్ యాక్షన్ ఇలా చాలా రకాలు చేయాల్సి వస్తుంది.. .ఈగల్‌లో ఆయన ఒక క్యారెక్టర్‌లానే కన్పిస్తారు.. ఆ తేఆడ చూసే ప్రేక్షకులకు అర్ధమవుతుంద.. ఇంటెన్స్‌గా ఉంటూ కూల్‌గా ఉండటం ఆయనలో డిఫరెంట్ క్వాలిటీ.

**ట్రైలర్‌లో కథ, కాన్సెప్ట్ గురించి కాస్త హింట్ కూడ ఇవ్వలేదు కదా.. స్క్రీన్‌ప్లే ప్రత్యేకంగా ప్రయత్నించారా?**

ఈ కథకు సెకండరీ కాస్ట్ చాలా ముఖ్యం. ఆ పాత్రల ద్వారా కథనాయకుడు ఎవరనే చెప్పే స్టయిల్‌ని ఎక్స్‌ప్లోర్ చేశాం. విరుమాండి, రషోమన్ విక్రమ్ తరహా శైలి ప్రయత్నించాం.. కాన్సెప్ట్ అంతా ముందే చెప్పేస్తే ఆ ఎక్సయిట్‌మెంట్ పోతుంది.. సినిమాచూశాక మీరు ట్రైలర్ చూస్తే, కాన్సెప్ట్ క్లియర్‌గా ట్రైలర్‌లోనే చెప్పామని అర్ధమైపోతుంది.

**ఈసినిమాకు ఈగల్ అని పేరు పెట్టటానికి కారణం?**

ఈగల్ నాలుగు కిలోమీటర్ల ఎత్తులోఉన్నా కిందున్న రాబిట్‌ను చూడగలదు.. ఇందులో హీరోకి ఆ ఐ పవర్ ఉంది.. అలాగే ఈ పాత్రకు సినిమాలోకోడ్‌నేమ్ కూడ ఈగల్. హిందీలో కూడ ఈ పేరు పెట్టటానికి ప్రయత్నించాం. ఇదే పేరుతో అక్కడ ఓ సినిమా ఉంది. దీంతో ఈ కథలో హీరో పేరు సహదేవ్ వర్మ టైటిల్‌తో హిందీలో విడుదల చేస్తున్నాం.

**ఈచిత్రంలోమీకు సవాల్‌గా అన్పించిన అంశాలేంటి?**

ఫిల్మ్ మేకింగ్‌లో లోతుగా వెళ్లేకొలదీ సవాళ్లు ఎదరవుతూనే ఉంటాయి.. మనికి ఉన్న అనుభవంతో ఐదు రోజుల్లో ఓ సీక్వెన్స్‌ను పూర్తిచేసేస్తామని అనుకుంటాం. కానీ అనుకున్న సమయానికి ఫినిష్ కాదు. ఈగల్‌లో క్లైమాక్స్ ఎపిసోడ్‌ను వారం రోజుల్లో తీసేయొచ్చు అనుకున్నాను.. కానీ అది 17రాత్రిళ్లు పట్టింది.. దాని కోనసం అన్ని రియల్ ఎఫెక్ట్స్ ప్రయత్నించాం.. ఈ క్రమంలోదాదాపు నాలుగు వందల మంది సిబ్బందిని పెట్టాను(నవ్వుతూ) చాలా అద్భుతంగా వచ్చింది.


**పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో పనిచేయటం ఎలా అన్పిస్తుంది?**

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాకు హోం బ్యానర్‌లా అయిపోయింద..సినిమాకు కావాల్సిన ప్రతిదీ ఒక్క ఫోన్‌కాల్‌తో సమకూర్చారు.. నిర్మాత విశ్వప్రసాద్, వివేక్ గార్లకు కృతజ్ఞతలు.

**తదుపరి ప్రాజెక్టులు?**

తేజ సజ్జతో ఓ సినిమా చేస్తున్నాను. త్వరలోనే ఆ సినిమా గురించి తెలియజేస్తాం.

# హారర్ థ్రిల్లర్ 'తిమిరం' ప్రారంభం




నూతన నిర్మాణ సంస్థలు ఎస్‌కెఎం క్రియేషన్స్ అండ్ ప్రసన్న క్రియేషన్స్ పతాకంపై ఇన్నోటివ్ కాన్సెప్ట్‌తో రూపొందనున్నహారర్ థ్రిల్లర్ తిమిరం.. చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంద.. ప్రశాంత్ గురవాన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని రాహు ల్ అయ్యర్, ప్రసన్న , వేణుగోపాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇషా యాదవ్ కథానాయిక.. హైదరాబాద్‌లోని పరమేశ్వర రామాలయంలో చిత్రీకరణ ప్రారంభమైంది.. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాతల్లో ఒకరైన వేణుగోపాల్ స్విచ్చాన్ చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రసాద్ క్లాప్ ఇచ్చారు.. హీరో, దర్శకుడు ప్రశాంత్ గురువాన మాట్లాడారు.. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో సరికొత్త హారర్ థ్రిల్లర్‌గా ఈచిత్రం ఉంటుందన్నారు. కథ మీద నమ్మకంతో నిర్మాతలు నాకు ఈ అవకాశం ఇచ్చారన్నారు.. హీరోగా, దర్శకుడిగా ఇది నా తొలి చిత్రమన్నారు.. కొత్తదనంతో కూడిన ఈచిత్రం తప్పకుండా అందరికీ నచ్చుతుందని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, రెండు షెడ్యూల్స్‌లో30 రోజుల్లో చిత్రీకరణప పూర్తిచేస్తామన్నారు. వేసవిలో ఈమూవీ రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. సీనియర్ నటి జయలలిత, పల్సర్ బైక్ రమణ తదితరులు నటిస్తున్నారు.

# 'డ్రిల్' కాన్సెప్ట్ రివీల్



డ్రీమ్ టీమ్ బ్యానర్‌పై, దర్శక, నిర్మాత, కథానాయకుడు హరనాధ్ పొలిచెర్ల చేసిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ డ్రిల్.. కారుణ్య చౌదరి హీరోయిన్.. భవ్య, నిషిగంధ ప్రధాన పాత్రల్లో తనికెళ్ల భరణి, రఘుబాబు, జెమినీ సురేష్, కోటేశ్వరరావు తదితరులు నటిస్తున్నారు.. డ్రిల్ మూవీ అన్ని కార్యక్ర మాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 16న గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు వస్తున్న సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు. అనంతరం ముఖ్యఅతిథి ఆర్పీ పట్నాయక్, హీరో దర్శక నిర్మాత హరనాధ్ పొలిచెర్ల, జెమినీ సురేష్, హీరోయిన్‌కారుణ్యచౌదరి తదితరులు మాట్లాడారు.

# 'సోలో బాయ్' టైటిల్, ఫస్ట్‌లుక్



బిగ్‌బాస్ సీజన్7 ఫేమ్ గౌతమ్ కృష్ణ, శ్వేతా అవాస్తి, రమ్య పసుపులేటి లీడ్‌రోల్స్‌లో నటిస్తున్న చిత్రం సోలోబాయ్.. ఈసినిమాను సెవెన్‌హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సెవెన్‌హిల్స్ సతీష్ నిర్మించారు. దర్శకుడు పి.నవీన్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఈసినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్‌లుక్ పోస్టర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. నిర్మాత సెవెల్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ, ఈ జనరేషన్ ఆడియెన్స్ చూడాల్సిన సినిమా అన్నారు. వాళ్లకు ఈజీగా కనెక్ట్ అయ్యే అంశాలుంటాయన్నారు. రెండు పాటలు మినహా షూటింగ్ పూర్తయిందన్నారు. ఈసినిమాతో గౌతమ్‌కృష్ణ మళ్లీ మీ ముందుకు వస్తున్నాడని అన్నారు. త్వరలో టీజర్, ట్రైలర్‌ను విడుదల చేస్తామన్నారు..ఈసినిమాను ఆదరించి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో గౌతమ్‌కృష్ణ, దర్శకుడు పి.నవీన్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

# 15 పార్లమెంట్ స్థానాలు సాధిస్తాం

## శ్రీశైలం, నాగార్జునసాగర్ తెలంగాణ హక్కు

## పాలమూరు న్యాయయాత్రలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి పొంగులేటి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17ఎంపీ స్థానాల్లో 15స్థానాలను కైవసం చేసుకుంటామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచందర్‌రెడ్డి పాలమూరు నాయ్యయాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ఏం చేయలేరని స్పష్టం చేశారు. అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇల్లు అందజేస్తామన్నారు. 100రోజుల్లో ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేసి తీరుతామని చెప్పారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, 7లక్షల కోట్ల భారం మోపారని వెల్లడించారు. కాళేశ్వరంలో అవినీతి, నాసిరకం పనులే కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలగొట్టిందన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు తెలంగాణ హక్కని, ఈ హక్కునను వదులుకునేందుకు రాష్ట్రం సిద్ధంగా లేదన్నారు. ధరణిని ప్రక్షాళన చేస్తామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నామన్నారు. దేశంలో ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని పిలుపునిచ్చారు. రాముడి పేరుతో మోడీ రాజకీయ కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు.

# లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికే ఆధిక్యం

## కట్టడిచేస్తూ వెనువెంటే వస్తున్న 'ఇండియా'

## 'ఇండియా టుడే మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వే




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికల్లో వివిధ రాష్ట్రాల్లో ఎన్డీయే, ఇండియా కూటమి బలాబలాలపై ఇండియా టుడే మూడ్‌ఆఫ్‌దినేషన్ పేరిట నిర్వహించిన సర్వేలో కొన్ని చోట్ల బిజెపి కూటమి, మరికొన్ని చోట్ల ఇండియా కూటమికి ఆధిక్యత ఉన్నట్లు సర్వే వివరాలను వెల్లడించింది. జమ్ముకాశ్మీర్‌పరంగాచూస్తే ఇండియా కూటమికి మూడు, ఎన్డీయేకు రెండుస్థానాలువస్తాయని తేల్చింది. లోక్‌సభ స్థానాల్లో ఏరాష్ట్రానికి ఎలా వస్తాయన్న వివరాలను అంచనావేసింది. కీలక సమస్యలపై ప్రజల మనోభావాలను కూడా ఇండియా టుడే సర్వేచేసింది. రాజస్థాన్‌సర్వేలో బిజెపికే ఎకునకవ మొగ్గుచూపించారు. మొత్తం 25స్థానాల్లో అన్ని స్థానాల్లోను బిజెపి గెలుస్తుందని అంచనాకువచ్చారు. ఇకమహారానరష్టలో అయితే కొంతమేర కూటముల్లో చీలిక ఏర్పడింది. శివసేన, ఎన్సీపీల్లో రెండింటా చీలిక వచ్చింది. మొత్తం 48 లోక్‌సభ స్థానాల్లో బిజెపి మిత్రపక్షాలు కేవలం 22స్థానాలే గెలుచుకుంటాయని, మిగిలినవన్నీ ఇండియా కూటమికే వసానతయని తెలిపింది. ఇక మధ్యప్రదేశ్‌లో అయితే ఎన్డీయే మొత్తం 29స్థానాల్లో 27స్థానాలు గెలుస్తుందని సర్వేలో తేలింది. ఇక మహారానరష్టవరకూ చూస్తే 48స్థానాల్లో 26 స్థానాలు గెలుస్తుందని అంచనావేసింది. దేశరాజధాని ఢిల్లీపరంగాచూస్తే బిజెపి ఏడుస్థానాల్లోను గెలుస్తుందన్న అంచనాలున్నాయి. తెలంగాణలో ఇండియా కూటమి ఆధిపత్యంతో ఉందని, 17 స్థానాల్లో పదిస్థానాలు గెలుస్తుందని ప్రకటించింది. ఇక మరో తెలుగురాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు పార్టీకే కొంత ప్రయోజనం ఉంటుందని, మొత్తం 25 స్థానాల్లో టిడిపి 17 స్థానాలవరకూ గెలుస్తుందని వెల్లడించారు. ఇక కేరళలో అయితే ఇండియా కూటమి మొత్తం 20 లోక్‌సభ స్థానాల్లోను గెలుస్తుందన్న అంచనాఉన్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలో ఉన్నా 28 లోక్‌సభ స్థానాల్లో 24స్థానాలు కర్ణాటకలో బిజెపి గెలుస్తుందనిమూడ్ ఆఫ్‌ది నేషన్‌లో వెల్లడించింది. ఇక ఎన్డీయేపరంగా బీహార్‌లో కొంత మెలుజరుగుతుందని, ఇటీవల నితీష్ ఎన్డీయే కూటమికి చేరడం, ఆపై పాశ్వాన్ తనయుడు కూడా ఎన్డీయేవైపే ఉండటంతో బీహార్ మొత్తం ఎన్డీయేకేనన్న అంచనాలు వేసింది. ఇక తమిళనాడు పరంగా చూస్తే మొత్తం 39స్థానాల్లోనూ ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలే గెలుస్తాయని తేలింది. అస్సాంలోని 14 స్థానాల్లో 12స్థానాలు బిజెపి, ఇండియా బ్లాక్‌కు రెండు సీట్లు లభిస్తాయని అంచనావేసింది. ఇక ఉత్తరప్రదేశ్‌లోని 80 లోక్‌సభ స్థానాల్లో 70వరకూ ఎన్డీయేకే అంటే ప్రత్యేకించి బిజెపికే దక్కుతాయన్న అంచనాలున్నాయి. హర్యానాలో మొత్తం పది స్థానాల్లో బిజెపి రెండుస్థానాల్లో గెలుస్తుందని, మిగిలినవి ఇండియా బ్లాక్‌వేనని తెలిపిన ఈ సర్వేలో ఉత్తరాఖండ్‌లో మొత్తం ఐదు స్థానాలు కూడా ఎన్డీయేకే దక్కుతాయని తెలిపింది. ఇక మోడీ, అమిత్‌షాల స్వరాష్ట్రం అయిన గుజరాత్‌లో మొత్తం 26స్థానాల్లోను బిజెపి గెలుస్తుందని తేలినచంది. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా నాలుగు స్థానాల్లోనూ కమలం వికసిస్తుందని అంచనా వేసింది. అలాగే జార్ఖండ్‌లో 14 స్థానాలకుగాను 12, బెంగాల్‌లో 22 స్థానాలకుగాను తృణమూల్‌కాంగ్రెస్19 స్థానాలు గెలుస్తుందన్న అంచనావేసింది. ఇక పంజాబ్‌పరంగాచూస్తే ఆమ్ ఆద్మీపార్టీకే కొంత మెరుగ్గా ఉంది. 13స్థానాల్లో ఐదుస్థానాలు ఆప్ గెలుస్తుందని, ఇతరత్రా బిజెపికి రెండు, కాంగ్రెస్ ఐదు స్థానాలు గెలుస్తాయని

# కొండాపూర్‌లో ఇద్దరు డ్రగ్స్ విక్రయదారుల అరెస్టు

## 21గ్రా. ఎండిఎంఎ, 874 గ్రా గంజాయి స్వాధీనం




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి వినీత్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నిషేధిత డ్రగ్స్‌కు బానిసగా మారిన ఇద్దరు యువకులు అదే డ్రగ్స్ విక్రయించే వ్యాపారం ప్రారంభించారు. వీరిలో ఓ యువకుడు జోమాటో డెలివరీ బాయ్ కాగా ఆ ముసుగులో డ్రగ్స్‌ను రవాణా చేస్తూ విక్రయిస్తున్నాడు. వీరిద్దరిని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు వీరి నుంచి 21 గ్రాముల ఎండిఎంఎ, 874 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను గురువారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో మీడియాకు డిసిపి వినీత్ వెల్లడించారు. కొండాపూర్‌లో నివాసం ఉండే మారం పవన్‌కుమార్(31) నిషేధిత డ్రగ్స్‌ను ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించుకొని సేవించే వాడు. అలాగే బీహార్ నుంచి నగరానికి వచ్చి కొండా పూర్‌లో ఉంటూ జో మాటో డెలివరీ బాయ్ గా పనిచేస్తున్న ఆదర్శ్ కుమార్‌సింగ్(21) డ్రగ్స్‌కు బానిసే. ఈ క్రమంలో ఇద్దరు స్నేహితుల య్యా రు. వీరిద్దరు బెంగళూరు నుంచి ఎండిఎంఎ, ఆంధ్రా ఒడిశా సరిహద్దు నుంచి గంజాయిని కొనుగోలు చేసి నగరానికి తీసుకు వచ్చి ఇక్కడి యువతకు విక్రయిస్తున్నారు. ఆదర్శ్‌కుమార్ సింగ్ డెలివరీ బాయ్ ముసుగులో డ్రగ్స్‌కు రవాణా చేస్తూ కాలేజీ విద్యార్థులు, యువతకు విక్రయిస్తున్నారు. కాగా బుధవారం కొండాపూర్ శిల్పా పార్కు వద్ద డ్రగ్స్ విక్రయాలు సాగుతున్నాయనే సమాచా రంతో మాదాపూర్ పోలీసులు, ఎస్ఒటి పోలీసులు మాటువేసి కారులో వచ్చిన వీరిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ. 8లక్షల విలువైన 21.78 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్, 874 గ్రాముల గంజాయిని, మారుతి కారు, సెల్‌ఫోన్లు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

# విద్యుత్‌లో తెలంగాణకు అమెరికా సహకారం

## డిప్యూటీ సిఎం విక్రమార్కతో సంస్థ భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తెలంగాణలో విద్యుత్ రంగానికి సంబంధించి సహకారం అందించేందుకు అమెరికా విద్యుత్ సంస్థ ముందుకు వచ్చింది. విద్యుత్ పంపిణీ సంస్థలు, ఎనర్జీ స్టోరేజ్, సామర్థ్యం పెంపు, సమర్థవంతంగా వనరుల నిర్వహణ, మారుతున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవహరించడం వంటి అంశాల్లో తెలంగాణతో అవగాహన పెంచుకునేందుకు ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు దీనికి సంబంధించి అమెరికాలోని వాసింగ్టన్ డిసి కేంద్రంగా పనిచేస్తున్న సెంటర్ ఫర్ స్ట్రాటజీస్ సంస్థ చైర్మన్ రిచర్డ్ రూసో తెలంగాణ ప్రభుత్వం వద్ద వివిధ ప్రతిపాదనలు తెచ్చారు. సచివాలయంలో గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్కతో ఆయన భేటీ అయ్యారు. ఇందులో సోలార్, విండ్ పవర్ వంటి ప్రత్యమ్నాయ విద్యుత్ ఉత్పత్తి గురించి ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రంలో విద్యుత్ రంగానికి తక్కువ వడ్డీ రేటుతో పెట్టుబడి సాయం అందించే సాధ్యాసాధ్యాలను గూర్చి ఈ సందర్భంగా మంత్రి అమెరికా సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే తమ సంస్థ కార్యకలాపాలు, తెలంగాణకు తాము సహకారం అందించే అంశాలను గూర్చి రూసో మంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో మంత్రి స్పందిస్తూ తమ రాష్ట్రంలోని నిరుపేదలకు ఉచితంగా లేదా అత్యంత తక్కువ ధరలకు సోలార్ విద్యుత్‌ను అందుబాటులోకి తెచ్చే అవకాశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సెంటర్ ఫర్ స్ట్రాటజీస్ సంస్థతో పాటు, అమెరికాలోని ఇతర విద్యుత్ సంస్థలు తమతో కలసి పనిచేసేందుకు ఏ మేరకు ఆసక్తి చూపుతున్నాయని అడిగారు. ఈ చర్చల్లో మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ తదితరులు పాల్గొన్నారు.

# 'వ్యూహం' చిత్రం విడుదలకు లైన్‌క్లియర్

## సెన్సార్ సర్టిఫికెట్‌ను రెండోసారి జారీ చేసిన సిబిఎఫ్‌సి

## 16న విడుదలకు సన్నాహాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ప్రముఖ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ నిర్మించిన 'వ్యూహం' చిత్రం విడుదలకు అడ్డంకులు తొలిగాయి. 'వ్యూహం' చిత్రానికి జారీ చేసిన సెన్సార్ బోర్డు సర్టిఫికెట్‌ను రద్దు చేసి మరోమారు పరిశీలించాలని తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రెండోసారి కూడా బోర్డు పరిశీలించి చిత్రం విడుదలకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ( సిబిఎఫ్‌సి ) క్లియరెన్స్ సర్టిఫికెట్ జారీ చేసింది. బోర్డు క్లియరెన్స్ ఇవ్వడంతో చిత్రాన్ని విడుదల చేసేందుకు చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 16 విడుదలకు ప్రయత్ని స్తున్నారు. రెండు నెలల క్రితమే సినిమా విడుదల కావాల్సి ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా రాంగోపాల్ వర్మ 'వ్యూహం' చిత్రాన్ని నిర్మించారని, చిత్రం విడుదలను నిలిపివేయాలని అభ్యర్థిస్తూ ,టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌ను పలుమార్లు విచారించిన ఉన్నత న్యాయస్థానం ఇటీవల చిత్రానికి మంజూరు చేసిన సెన్సార్ బోర్డు సర్టిఫికెట్‌ను రద్దుచేసి మరోమారు పరిశీలించాలని ఆదేశం చింది. కోర్టు ఆదేశాల మేరకు సెన్సార్ బోర్డు పరిశీలించి సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జీవితం నేపథ్యంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు రాంగోపాల్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే.

## కూలడానికి మా ప్రభుత్వం

# కాళేశ్వరం బ్యారేజీ కాదు

## అంతర్యుద్ధం.. హరీశ్! మీ పార్టీలోనే ఉంది

## ప్రోటోకాల్ విషయంలో బిఆర్ఎస్ దారిలోనే మేం

## టిపిసిసి కార్యనిర్వహక అధ్యక్షుడు జగ్గారెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చడానికి కూలే మీరు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కాదని మేం ఐదేళ్ళు ప్రజారంజకంగా పాలిస్తామని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంతరెడ్డి హరీష్ దగ్గర కాళేశ్వరం అక్రమసంపాదన అనేకంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. మీదగ్గర కాళేశ్వరం సొమ్ము వుండటంతో మీ అభ్యర్థి గెలిచాడు. నాకు60 కోట్ల రూపాయలు ఉంటే పట్టపగలు మీకు చుక్కలు చూపేటోడిని ప్రజలను మభ్యపెట్టి మీ అభ్యర్థి గెలిచాడు. మీ అవినీతి వల్ల మీ ఇఎన్‌సి సస్పెన్షన్ వరకు వెళ్ళింది, తొమ్మిదేళ్ల పాలించిన ముఖ్యమంత్రి కామారెడ్డిలో ఎందుకు ఓడిపోయారు. 20 మంది ఎమ్మెల్యేలుమాకు టచ్‌లో ఉన్నారు. వాళ్ళే వచ్చితిరుగుతున్నారు పార్టీలో చేర్చుకోమని మా ప్రభుత్వం నాసిరకం సిమెంట్‌తో కట్టింది కాదు మీరు మా మిద మాట్లాడేప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలి. జగ్గారెడ్డికి పదవలు అవసరంలేదు నేను ఒక బ్రాండ్‌ను అని అన్నారు. అంతర్యుద్ధం కాంగ్రెస్‌లో కాదు బిఆర్ఎస్‌లో జరుగుతున్నది అని అన్నారు. కెసిఆర్ వెనుకనుంచి గడ్డపార గుచ్చడానికి హరీష్‌రావు సిద్దంగా ఉన్నాడు అని అన్నారు. మాతో యుద్దంకు వచ్చే ముందు ముస్లింలకు ఇవ్వాల్సిన 12శాతం రిజర్వేషన్ ఇచ్చాడాఅని ప్రశ్నించారు.

# సిద్ధమవుతున్న బిజెపి మొదటి జాబితా

## మూడోవారంలో ప్రకటించే అవకాశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కువ పార్లమెంటు స్థానాలను గెలిచేందుకు బిజెపి నాయకత్వం సన్నద్దం అవుతుంది. ఈ క్రమంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేశారు. ఇప్పటికే రాష్ట్ర నేతలతోపాటు అగ్రనాయకత్వం సమావేశాలు నిర్వహించారు. బుధవారం రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అభ్యర్థుల ఎంపికపై కసరతు_చేశారు. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ఇప్పటికే అభిప్రాయ సేకరణ సైతం పూర్తయినట్లు తెలిసింది. అందులో భాగంగానే అభ్య ర్థులను మూడవ వారంలో ప్రకటించే అవకాశం ఉంది. 17 స్థానాల్లో మెజారిటీ స్థానాల్లో అభ్యర్థుల పేర్లు మొదటి జాబితాలో ఉండేఅవకాశం ఉన్నట్లు సమాచారం. ఈనెల 16వ తేదిగానీ 17వ తేదిగానే ప్రకటించే అవకాశం ఉంది. తెలంగాణలో ఉన్న 17 పార్లమెంటు సీట్లలో కనీసం పది సీట్లు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ నేతలు సన్నద్ధమవుతున్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా ప్రచారం నిర్వహణ జరిగిందో అదే రీతిలో ప్రచారం నిర్వహించి పది స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో సామాజిక వర్గాలకు సైతం ప్రాధాన్యత ఇవ్వనున్నారు. బిసిలకు ఐదు స్థానాలు ఇచ్చే విధంగా ప్రణాళిక చేస్తున్నారు. మున్నూరు కాపు, గౌడ, ముదిరాజ్, యాదవ సామాజిక వర్గాలకు సీట్లు కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా పది సీట్లు గెలిచే రీతిలో ప్రణాళిక చేస్తున్నారు. ఈనెల 28న పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్, మార్చి 5న నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక ఈనెల 16, 17 తేదీలలో ప్రకటించే విధంగా బిజెపి నేతలు సిద్దమవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల విషయంలో ఏర్పడిన గందరగోళాన్ని దృష్టిలో ఉంచుకుని ఉందస్తుగానే అభ్యర్థులను ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నారు.

దాదాపు సిట్టింగ్ అభ్యర్థులకు ఆ స్థానాలను కేటాయించనున్నట్లు తెలిసింది. సికింద్రాబాద్ నుంచి కిషన్‌రెడ్డి, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్, చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, భువనగిరి బూరనర్సయ్యగౌడ్, మహబూబ్‌నగర్ నుంచి డికె అరుణ పేర్లు ఖరారు అయినట్లు పార్టీలో నేతలు పేర్కొంటున్నారు. మిగిలిన వాటిపై కసరత్తు చేస్తున్నారు. ఇతర పార్టీల నేతలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంతో ఆ అభ్యర్థుల ఆధారంగా సీట్లనే మూడవ వారంలో ప్రకటించనున్నారు.

# హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన కేతేపల్లి పోలీసులు

**కేతేపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఇప్పలగూడెం, కేతేపల్లి మండలానికి చెందిన వంటల సైదులు హత్య కేసు కేతేపల్లి పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నల్లగొండ డిఎస్‌పి లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం సైదులు తండ్రి జానయ్య హత్య చేశారని మృతుని కొడుకు చందు కేతేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయగా అదే గ్రామానికి చెందిన మోదాల శ్రవణ కుమార్ వ్యవసాయ భూమిలో మృతుడు సైదులు కూలి పనికి వెళ్లేవాడు అదే సమయంలో శ్రవణ్ భార్యతో సైదులు చనువుగా ఉండేవాడు. దీనితో శ్రవణ్‌కు తన భార్యతో అక్రమ సంబందం కొనసాగిస్తున్నాడని అనుమానంతో కోపం పెంచుకొన్నాడు. విషయం తన బామ్మర్థి బండారి వెంకటేశ్వర్లు వెంకట్‌కు చెప్పి ఎలాగైన సైదులును చంపాలని చెప్పగా అందుకు ఒప్పుకున్నాడు. ఈ నెల 2న శ్రవణ్‌కుమార్, వెంకటేష్, సైదులును చంపడినికి పథకం వేశారు. వెంకటేష్ బాబాయి కొడుకు సాయి కుమార్ కోరగా అతడు ఒప్పుకున్నాడు. అందరూ కలిసి ఊర్లో శ్రవణ్‌కుమార్ వ్యవసాయ భూమి వద్ద మద్యం తాగి ఇనుప సుత్తెను తమ బండిలో పెట్టుకున్నారు. రాత్రి 7.30కు సైదులు ఊర్లో బెల్ట్ షాప్ వద్ద మద్యం తాగుతుండగా వెంకటేష్, సాయి అక్కడికి వెళ్లి సైదులుతో బయటకు వెళ్లి మాట్లాడుకుంటూ మందు తాగుదామని తమ వెంట ఇప్పటగూడెం శివారులోని ఐకెపి సెంటర్ వద్ద తీసుకువెళ్లారు. ఇంతలో శ్రవణ్‌కుమార్ కూడా ఐకెపి సెంటర్ వద్ద రాగా, అక్కడ అందరూ కలిసి తమ వెంట తీసుకెళ్లి మద్యం తాగారు. ఇంతలో సైదులును తనభార్య వెంట పడుతున్నావు అని శ్రవణ్‌కుమార్ అడగగా ఇద్దరి మాటామాట పెరిగింది. దాంతో శ్రవణ్‌కుమార్, వెంకటేష్ తమతో తెచ్చుకున్న సుత్తెతో కుడి కన్ను పక్కన, కుడి చెవి మెడపై చాతిపై కుడి కణతపై ఎడమ కాలు తొంటిపై బలంగా కొట్టి చంపేశారు. నిందితులు మోదాల శ్రవణ్‌కుమార్, బండారి వెంకటేశ్వర్లు, బండారి సాయి కుమార్ నుంచి మూడు సెల్‌ఫోన్‌లు, 2 మోటార్ సైకిల్‌లు, ఒక సుత్తెను స్వాదీనం పర్చుకున్నారు. కేసును చేధించిన యస్.రాఘవరావు, సిఐ శాలిగౌరారం కేతేపల్లి యస్.ఐ శివతేజ మరియు సిబ్బంది మహేష్, అజిత్ రెడ్డిని డిఎస్‌పి లక్ష్మీనారాయణ అభినందించారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల వివాదంపై

# హైకోర్టులో నేడు మరోసారి విచారణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** గవర్నర్ కోటా ఎమ్మెల్సీల వివాదంపై హైకోర్టులో విచారణ శుక్రవారానికి వాయిదాపడింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు గవర్నర్ నామినేట్ చేసిన ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ నియామకాలను సవాల్ చేస్తూ బిఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ ,కుర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం మరోమారు హైకోర్టు విచారించింది. గత ప్రభుత్వంలో సిఎం కేసిఆర్ అధ్వర్యంలోని మంత్రి మండలి నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా తమ నియామకాలకు తీర్మానించి గవర్నర్ ఆమోదానికి పంపితే నిర్ణయం తీసుకోలేదని ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. అంతేగాక డిసెంబర్‌లో అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పంపిన పేర్లకు గవర్నర్ ఆమోదం తెలిపారని నివేదించారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

# హస్తం గూటికి బిఆర్ఎస్ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లోకి బాబా ఫసియుద్దీన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసి యుద్దీన్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షీ సమక్షంలో ఫసియుద్దీన్ కాంగ్రెస్‌లో చేరారు. దీంతో గ్రేటర్‌లో హైదరాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీకి సంస్థాగతంగా నష్టం వాటిల్లినున్నది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ తీరుపై బాబా ఫసియుద్దీన్ కొంత కాలంగా అసంతృప్తితో ఉన్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కు కెటిఆర్ ప్రాధన్యత ఇస్తుండటంతో గోపినాథ్ బాబాఫసియోద్దిన్ ఇబ్బందిపెడుతున్నారు. అంతే కాదు ఫసియోద్దిన్ తనకు ఎమ్మెల్యే నుంచి ప్రాణహానికూడా ఉండే అవకాశం ఉందని అభద్రతకు గురవుతున్నారు. ఇదే విషయం బిఆర్ఎస్ అదిష్ఠానంకు తెలిపినా బిజెపికి దగ్గరకావాలని అనుకుంటున్న ఆ పార్టీ మైనార్టీ లీడర్ ప్రాణాలకు హానికలిగించే చర్యలను నిలువరించే ప్రయత్నం చేయడంలేదని ఆరోపణులు కూడా ఆపార్టీపై వస్తున్నది. ఇలాంటి క్రమంలో ఇక లౌకిక పార్టీ కాంగ్రెస్‌లో చేరడం మంచిందని గురువారం ఈనిర్ణయం తీసుకొన్నారు. దీపాదాస్ మున్షీ ఈ సందర్భంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ మాట్లాడుతూ తెలంగాణలో లౌకిశక్తుల బలోపేతంకు కాంగ్రెస్‌కు మద్దతుగా మేధావులు రావాలనికోరారు. బిఆర్ఎస్ పార్టీనుంచి మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యకూడా రాజీనామాచేసి కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఫలితాలు వెల్లడైన నాటి నుంచి బిఆర్ఎస్ పార్టీకి అనేక ఆటుపోట్లను ఎదర్కొంటున్నది.

# తల్లీకొడుకులను ఢీకొట్టిన డిసిఎం వ్యాన్

## బాలుడి దుర్మరణం

**హైదరాబాద్ (అల్వాల్), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భర్తను చూడడానికి ఇద్దరు కొడుకులుతో వెళుతున్న తల్లి పైకి మృత్యు రూపంలో డిసిఎం వ్యాన్ దూసుకు వచ్చింది. ప్రమాదంలో తల్లి స్వల్ప గాయాలుతో బయట పడగా రెండవ కుమారుడు అక్కడిక్కడే మృతి చెందాడు. కుటుంబంలో విషాదాన్ని నింపిన ఈ ఘటనలో పోలీసులు,బాధితులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆర్మీ స్టోర్ డిపోలో పని చేస్తున్న భరత్ భార్య లత ఇద్దరు కొడుకులు నాని, తిరుపాల్(9)తో ఓల్డ్అల్వాల్‌లో నివాసం ఉంటున్నారు. రెండురోజులు క్రితం తిరపాల్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతనికి శుక్రవారం శస్త్ర చికిత్స జరగాల్సి ఉంది. గురువారం సాయంత్రం నాలుగున్నర గంటలు సమయంలో ఆసుపత్రిలో ఉన్న భర్తను చూడడానికి లత ఇద్దరు కొడుకులు నాని, తిరుపాల్‌ను తీసుకుని ఇంటి నుంచి బయలు దేరింది. ఓల్డ్అల్వాల్ రిలియన్స్ ఫ్రెష్ వద్దకు రాగానే ఆగి ఉన్న డిసిఎం వ్యాన్ ఒక్కసారిగా వారి మీదుకు వచ్చింది. వ్యాను మీదకు రావడాన్ని గమనించిన పెద్ద కొడుకు నాని పక్కకు తప్పుకోగా లత, తిరుపాల్‌ను గుద్దింది. లత స్వల్ప గాయాలుతో బయట పగా తిరుపాల్ పైకి వ్యాన్ దూసుకు వెళ్లింది. తీవ్రంగా గాయపడిన చిన్నారి అక్కడిక్కడే మరణించాడు. రిలియన్స్ ఫ్రెష్‌లో సురుకులు అన్‌లోడ్ సందర్భంగా డిసిఎం వ్యాన్ డ్రైవర్ హ్యాండ్ బ్రేక్ వేయడం మరిచి పోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒక పక్క భర్త ఆసుపత్రిలో ఉండగా కొడుకు మృత్యువాత పడడంతో లత కన్నీలుమున్నీరుగా రోదించడం కలిచి వేసింది. ప్రమాదానికి కారణమైన వ్యాను డ్రైవర్ సంఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బిసిల డిమాండ్లు పరిష్కరించేలా

# చర్యలు తీసుకోండి

## జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు ఎంపి. ఆర్.కృష్ణయ్య వినతి



చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న బిసిల డిమాండ్లను కేంద్రం పరిష్కరించేలా తగు ఆదేశాలివ్వాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారాంను కోరారు. ఈమేరకు గురువారం ఢిల్లీలోని చైర్మన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పూర్తిఫీజుల రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకం దేశమంతటా అమలు చేసేవిధంగా సిఫార్సు చేయాలన్నారు. అలాగే బిసిల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కేవలం 2150కోట్లు మాత్రమే కేటాయించి అవమానించిందని ఇది దేశంలోని బిసిలకు ఏమూలనా సరిపోదన్నారు.కావున బడ్జెట్ పెంచేవిధంగా కేంద్రానికి సూచించాలన్నారు. చైర్మన్‌ను కలిసినవారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, లాల్‌కృష్ణ, గవ్వల భరత్, పితాని ప్రసాద్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.




# ఈతరం బ్యాటర్లలో వాళ్లిద్దరే భేష్!

## ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ ప్రశంసలు కురిపించాడు. ఈ తరం ఆటగాళ్లలో ఈ ఇద్దరూ ఉత్తమ బ్యాటర్లని కొనియాడారు. వారు సాధించిన ఘనతలే ఈ విషయాన్ని తెలియ జేస్తాయన్నాడు. భారత్‌వర్సెస్ ఇంగ్లండ్‌మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లకు కోహ్లీ దూరం అయ్యాడు. తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా రెండో టెస్ట్‌లోభారత్ గెలిచింది. మూడోట ఎస్ట్‌ఫిబ్రవరి 15నుంచి రాజ్‌కోట్ వేదికగా జరగనుంది. ఈ క్రమంలో జోరూట్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. టెస్ట్‌సిరీస్‌లోభారత్ కూడా దూకుడుగా ఉంది. కోహ్లీ జట్టులో లేకపోయినా టీమిం డియా బలంగానే ఉంది. ఈతరం క్రికెటర్‌లలోకోహ్లీ, రోహిత్ ఉత్తమ ప్లేయర్లు. అందులో ఎలాంటి సందేహంలేదు. వారు సాధించిన ఘనతలే వీటిని సూచిస్తాయ న్నాడు. సీనియర్ ఆటగాళ్లయిన ఈ ఇద్దరూ మిగిలినవారికి స్ఫూర్తినిస్తారన్నాడు. భారీ స్కోర్లుచేయకుండా ఆపేందుకు మావ్యూహాలుంటాయని, త్వరగా ఔట్‌చేస్తేనే దాదాపు మాకు మ్యాచ్‌పై పట్టు ఉంటుందని, ఒక్కోసారి వాళ్లిద్దరూ క్రీజులో ఉంటే ఆపడం చాలాకష్టమేనని జోరూట్‌చెప్పాడు. ఇక మూడో టెస్ట్‌తోపాటు నాలుగోటెస్ట్‌కు కూడా కోహ్లీ దూరంగా ఉంటాడన్నది తెలిసిందే. రెండో బిడ్డకు తండ్రి అవుతున్నందున కోహ్లీ తన కుటుంబంతో గడపాలనే నిర్ణయించుకున్నాడు.

# ఇంగ్లండ్ సిరీస్‌లో అయ్యర్‌కు గడ్డుకాలం!



**ముంబయి:** భారత జట్టు స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ కెరీర్ లో గడ్డుకాలం ఎదుర్కొంటున్నాడు. పునరాగమనం తర్వాత ఆసియాకప్‌లో చెలరేగిన అయ్యర్ టెస్టుల్లో మాత్రం అదేజోరుచూపలేకపోతున్నాడు. స్పిన్ స్పెషలిస్టుగా ముద్రపడిన ఈ యంగ్‌స్టర్ వరుసగా నాలుగు టెస్టుల్లో కనీసం ఒక్క అర్థసెంచరీకూడా కొట్టలేకపోయాడు. దాంతో ఇంగ్లండ్‌తో చివరిమూడు టెస్టుల్లో ఆతడిపై వేటు పడనుంది. వన్డేల్లో దంచి కొడుతున్న అయ్యర్ టెస్టుల్లో మాత్రం తేలిపోతున్నాడు. దక్షిణాఫ్రికా పర్యటన వైఫల్యాన్ని ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కొనసాగిస్తూ నిరాశపరుస్తున్నాడు. అ్యర్ ఇప్పటివరకూ ఎనిమిది ఇన్నింగ్స్‌లో వరుసగా 31,6,0,4 నాటౌట్‌గా నిలిచాడు. 35,12,27,29రన్స్ సాధించాడు. దాంతో ఆతడిపై వేటు వేయాలనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంగ్లండ్‌తో రెండు టెస్టులు ముగియడంతో ఇతర మూడు టెస్టులకు బిసిసిఐ ప్రకటించిన స్క్వాడ్‌లో అయనయర్‌స్థానంలో ఎవరిని ఎంపికచేస్తారో చూడాలి. కోహ్లీ సిరీస్‌మొత్తం దూరం అవుతాడన్న వార్తల్లో రజత్‌పటీదార్‌కు మరొక మ్యాచ్ ఆడేఛాన్స్ ఉంది. గాయం కారణంగా దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు ఫిట్‌నెస్‌సాధిస్తే భారత్‌కు బ్యాటింగ్ కష్టాలు తప్పినట్లే. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్‌లు చెరొక మ్యాచ్‌గెలిచాయి. కీలకమైన మూడో టెస్టు రాజ్‌కోట్‌లో ఈనెల 15వ తేదీ జరుగుతుంది.




# బుమ్రా,ఆండర్సన్‌లు అద్భుత పేసర్లు!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక అసాధారణ క్రికెటర్ అని రెండో టెస్టులో భారత్; ఇంగ్లండ్‌ప్రధానపేసర్లు ఇద్దరూ చెలరేగిపోఎయారని ఆసీస్ మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ పేర్కొన్నాడు. బ్యాటింగ్ పిచ్‌పై పేసర్లకు పెద్దగా సహకారం లేనిపరిస్థితుల్లోను 14 వికెట్లు తీయడం ఆశ్చర్యమేనన్నాడు. బుమ్రాగురించి ప్రత్యేకించి చెప్పడానికి మాటలు రావడంలేదని, అతడొక అసాధారణ బౌలర్ అన్నాడు. కేవలం పేస్ బౌలింగ్‌లోనే తన నైపుణ్యం కనిపించడం కాకుంబా బంతిని స్వింగ్‌చేయడంలో దిట్ట అన్నాడు. స్పిన్‌పిచ్‌పైనా రివర్స్ స్వింగ్ రాబట్టి వికెట్లు తీసాడని క్లార్క్ చెప్పాడు. పేస్‌బౌలర్లలో ఒకవయసు వచ్చాక పేస్ తగ్గుతుందని, అలాగే బౌలింగ్ వేసే సామర్థ్యం కూడా కుంటుపడుతుందని, కానీ 41 ఏళ్ల ఆండర్సన్‌మాత్రం ఇప్పటికీ ఉత్సాహంగా బంతులను సంధించడం అభినందనీయం అన్నాడు.
రెండో టెస్టులో దాదాపు 35 ఓవర్లు బౌలింగ్ వేసాడని, ఆతడి కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను చవిచూసాడన్నాడు. గాయాలబారిన పడినా ఆండర్సన్ బౌలింగ్ దూకుడు ఏమాత్రతం తగ్గలేదని,అ ందుకే ఆతడు ఎంతకాలం ఆడాలనిభావిస్తాడో అప్పటివరకూ కొనసాగాలని ఇంగ్లండ్ తరపునచాలా రికార్డులు సాధించాడని మైకెల్ క్లార్క్ అన్నాడు. బెన్‌స్టోక్స్, బ్రెండన్ మెక్‌కల్లమ్‌కూడా సీనియర్ బౌలర్లకు స్వేచ్ఛనీయాలని సూచించాడు.

# ఐపిఎల్‌కు స్నేహితుడి బ్యాట్‌తో ధోనీ ప్రాక్టీస్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024కోసం ఎంఎస్‌ధోనీ సిద్ధం అవుతున్నాడు. ప్రస్తుతం ఆతడు నెట్‌ప్రాక్టీస్‌లో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత కేవలం ఐపిఎల్‌కే పరిమితమైన సంగతి తెలిసిందే. కెప్టెన్‌కూల్‌మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని ఇటీవలే కోలుకున్నాడు. ఇపుడు సాధన ప్రారంభించాడు. ప్రైమ్ స్పోర్ట్స్ అనే స్టిక్కర్ ఉన్న బ్యాట్‌తో ధోనీ నెట్స్ లోప్రాక్టీస్‌చేస్తున్నాడు. దీనితో అభిమానులు ఆకంపెనీ గురించి వెతికే పనిలో పడానడరు. తన చిన్ననాటి స్నేహితుడు పరమ్‌జిత్‌సింగ్‌కు చెందిన స్పోర్ట్స్ షాప్‌ను ధోనీ ప్రమోట్‌చేస్తున్నట్లు తేలింది. కెరీర్‌ప్రారంభంలో ఆతడికి తన స్నేహితులు ఎంతగానో సహకరించారు. తరచూ వారిగురించి ధోనీ చెపుతూ ధోనీ చెపుతుండేవాడు. ఇటీవల చాలాసమయం స్నేహితులతోనే గడిపిన ఫోటోలను షేర్‌చేసుకున్నాడు. 2016లోఒ ధోనీపై వచ్చిన సినిమాలోనూ వారి స్నేహబంధానిన చక్కగాచూపించారు. గత ఏడాది సీఎస్కేను విజయపథంలో నడిపించిన దోనీ మళ్లీఛాంపియన్‌గా నిలపాలనే లక్ష్యంతో బరిలోకి వస్తున్నాడు.

# ఇండియన్ వెల్స్‌కోసం టెన్నిస్‌స్టార్లు పోటీ!





**కాలిఫోర్నియా:** స్టార్ టెన్నిస్ ఆటగాళ్లు నొవాక్ జకోవిచ్, రఫెల్ నాదల్‌లు ఒక మెగా టోర్నీకి సిద్ధం అవుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో టైటిల్‌పోరుకు ముందే ఇంటిదారిపట్టిన ఈ ఇద్దరూ ఇండియన్ వెల్స్ మాస్టర్ టోర్నమెంట్‌లో బరిలోకిదిగుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్ విజేత జన్నిక్ సిన్నర్;యువకెరటం కార్లోస్ అలనకరాజ్‌లు వీరికి గట్టిపోటీ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. మహిళల విభాగంలో ఆసీస్ ఓపెన్ ఛాంపియన్ అరినా సబలెంక, ఇగా స్వియాటెక్‌లు ఫేవరేట్లుగాపోటీ పడుతున్నారు. ఇండియన్ వెల్స్ టోర్నీ మార్చి 3నుంచి 17వ తేదీవరకూ కాలిఫోర్నియాలో జరుగుతుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో చెలరేగుతాడనుకున్న నాదల్‌గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే వైదొలిగాడు. ప్రస్తుతం స్వదేశంలో కోలుకుంటున్న ఆతడు మళ్లీ రాకెట్ పట్టనున్నాడు. దోహాలో ఫిబ్రవరి 19న జరిగే ఏటిపి 250 టోర్నీలో నాదల్ ఆడనున్నాడు. మరోవైపు ఇటలీ యువకెరటం జన్నిక్ సిన్నర్‌చేతిలో సెమిఫైనల్‌లో కంగుతిన్న జకో విజయంతో టోర్నీని అరంభించాలన్న కసితో ఉన్నాడు. ఇండియన్ వెల్స్‌లో జకెఓవిచ్‌కు మంచి రికార్డు ఉంది. ఆతడు ఆరుసార్లు ఛాంపియన్‌గా నిలిచాడు. అయితే సిన్నర్, అలనకరాజ్‌లు బరిలోకి దిగుతుండటంతో ఈసారి టైటిల్ ఎవరు సాధిస్తారన్న ప్రశ్న నడుస్తోంది.

# టి20ప్రపంచకప్‌కు ఆరోన్‌ఫిచ్ టీమ్ ఎలెవెన్ ఇదే!




**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌కోసం వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. జూన్‌ఒకటవ తేదీనుంచి ఈ మెగాటోర్నీ ఆరంభం అవుతోంది. అయితే ఈక్రికెట్ మహాసంగ్రామానికి ఇంకా నాలుగునెలల వ్యవధి ఉన్నప్పటికీ మాజీక్రికెటర్లు అంచనాలు, అభిప్రాయలు ఇప్పటినుంచే మొదలెట్టేసారు. తాజాగా ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ టి20 ప్రపంచకప్‌కు తమ జట్టు ప్లేయింగ్ ఎలెవెన్‌ను ఎంపికచేసారు. పొట్టి వరల్డ్‌కప్‌లో భాగం అయ్యే ఆసీస్ ప్లేయింగ్ ఎలవెన్‌లో ఓపెనర్లుగా డేవిడ్‌వార్నర్, ట్రావిస్ హెడ్‌ను ఎంపికచేసిన ఫించ్ స్టార్ ఆటగాడు స్టీవ్‌స్మిత్‌కు తుదిజట్టులో చోటివ్వలేదు. ఫస్ట్ సెకెండ్ డైన్‌లో మిచెల్‌మార్ష్,గ్లెన్ మాక్స్‌వెల్‌కు చోటిచారు. పిచ్‌పరిస్థితులను బట్టి మార్కస్ స్టొయినిస్, మాత్యూ షార్ట్‌లో ఒకరికి ఛాన్స్ ఇవ్వాలని ఫించ్ అన్నాడు. వికెట్‌కీపర్‌గా జోష్ ఇంగ్లీష్ ఫినిషర్‌గా యువ ఆటగాడు టిమ్‌డేవిడ్‌కు చెఓటిచ్చాడు. ఇక పేసర్ల కోఎటాలో పాట్ కమిన్స్, మిచెల్‌స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్‌లకు చోటు దక్కింది. స్పెషలిస్టు స్పిన్నర్ల కోటాలో ఆడమ్ జంపా ఒక్కడికే చోటు దక్కింది.

# వాణిజ్యం

# 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి అదానీ

**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మళ్లీ 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన ధన వంతుల జాబితాలో చేరారు. గతేడాది హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత ఆయన సంపద భారీగా కుంగిన విషయం విదితమే. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాలో 101 బిలియన్ డాలర్లతో ప్రస్తుతం 12వ స్థానంలో కొనసాగుతున్నారు. గతవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పుంజుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 130 శాతం వరకు లాభపడింది. ఈ వారంలోనూ ఆ ర్యాలీ కొనసాగుతోంది. 2022లో 150 బిలియన్ డాలర్ల వద్ద గౌతమ్ అదానీ సంపద గరిష్టస్థాయికి చేరుకుంది. అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఆయన సంపద దాదాపు 37.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల జాబితాలో తొలి 25 మందిలో స్థానం కోల్పోయారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్ ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు తమ దర్యాప్తులో హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ తేల్చింది. మరోవైపు ఇదే విషయంపై దృష్టిపెట్టిన సెబి 22 అంశాల్లో దర్యాప్తు పూర్తిచేసింది., మరో రెండు అంశాలపై విచారణకు ఆదేశించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిరాకరించింది. సెబి దర్యాప్తుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అదనపు చర్యలు అవసరం లేదని తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో షేర్లు భారీగా పుంజుకున్నాయి.



# వడ్డీరేట్లు యధాతథం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపోరేట్లను 6.5శాతం వద్ద యధాతథంగా ఉంచింది. ఈ సారి కూడా వడ్డీ రేట్లు యధాతథంగా ఉంటాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వివరించారు. రెపో రేటును యధాతథంగా ఉంచడం ఇది వరుసగా ఐదోసారి. అందురూ ఊహించినట్లు ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ ఫిబ్రవరి 6 నుంచి సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాలు ఫిబ్రవరి 8న ముగిసాయి. సమావేశ వివరాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వివరించారు. చివరిగా రెపో రేటును ఫిబ్రవరి 2023లో పెంచారు. 6.25 నుంచి 6.5శాతానికి పెంచారు. 'సకాలంలో, స్థిరమైన పద్ధతి



లో ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించాలనే మా నిబద్ధతను మేము పునరుద్ఘాటిస్తున్నాము' అని ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారు. రెపోరేటు అనేది బ్యాంకులకు ఆర్‌బిఐ స్వల్పకాలిక నిధులను ఇచ్చే రేటు. దీనిపై ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రిటైల్ ద్రవ్యోల్బణం ఇప్పటికీ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగా ఉన్నందున ఎంపిసి రేటు నిర్ణయంలో ఆశ్చర్యం లేదని శక్తికాంత దాస్ అన్నారు. భారతదేశ ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబరులో నాలుగు నెలల గరిష్టస్థాయి 5.69 శాతానికి చేరుకుందని చెప్పారు. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, ఒక ప్రైవేట్ టెలివిజన్ ఛానెల్‌తో ఇంటరాక్షన్ సందర్భంగా, రేటు తగ్గింపు తక్షణ పరిశీలనలో లేదని తెలిపారు. 'ఈ సమయంలో, రేటు తగ్గింపు అంశం మా టేబుల్‌పై లేదు, అది చర్చలో కూడా లేదు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకురావడానికి, ద్రవ్యోల్బణాన్ని చురుకుగా కొనసాగించడమే మా దృష్టి అని గవర్నర్ పేర్కొన్నారు.

# మ్యాన్‌కైండ్ ఫార్మా షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 8:** మ్యాన్‌కైండ్ ఫార్మాకు సంబంధించి ఫిబ్రవరి 8న 24 బ్లాక్ డీల్స్‌లో దాదాపు 6.49 మిలియన్ షేర్లు అంటే 1.62శాతం వాటా మారిందని ఒక నివేదిక వెల్లడించింది. డీల్‌కు సంబంధించిన కొనుగోలు దారులు ఎవరు అనేది తెలియరాలేదు. మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రమోటర్లు శీతల్ అరోరా, అర్జున్ జునేజా, పూజ జునేజా కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ అవసరాలకు అనుగుణంగా కంపెనీలో 1.62శాతం వాటాను విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు మనీకంట్రోల్ తెలిపింది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి




నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని లిస్టెడ్ సంస్థలు కనీసం 25శాతం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ ఉండేలా చూసుకోవాలి. ఈ బ్లాక్ డీల్‌లో ఒక్కో షేరుకు రూ.2,050ఫ్లోర్‌ధరతో దాదాపు రూ.1,330 కోట్లకు విక్రయించినట్లు తెలుస్తోంది. కోటాక్ మహీంద్రా కేపిటల్, ఐఐఎఫ్ఎల్ కేపిటల్ ఈ ఒప్పందంలో సలహాదారులుగా వ్యవహరించాయి. గత ఆరు నెలల్లో మ్యాన్‌కైండ్ ఫార్మా స్టాక్ దాదాపు 20శాతం పెరిగింది. ఫిబ్రవరి 7 నాటికి మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ కంపెనీ మొత్తం పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ కేపిటల్‌లో 76.5శాతంగా ఉంది. విక్రయం పూర్తయిన తర్వాత, రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం కంపెనీలో మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ ఇప్పుడు 74.88 శాతానికి తగ్గింది. ప్రస్తుతానికి శీతల్ అరోరా కంపెనీలో 5.27శాతం వాటాను కలిగి ఉండగా, అర్జున్‌కు 2.64శాతం, పూజ జునేజాకు 3.45 శాతం వాటాలున్నాయి.

# డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు కొత్త వ్యవస్థ: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** ఏదైనా ఆన్‌లైన్ లావాదేవీ చేసినప్పుడు ఆ పేమెంట్‌ను ధ్రువీకరించడానికి ఓటిపిని వినియోగిస్తుంటాం. దాదాపు అన్నిబ్యాంకులూ ఈవిధానాన్నే అనుసరిస్తున్నాయి. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా త్వరలో డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు మరో కొత్త మెకానిజాన్ని అందుబాటులోకి తేనుంది. డిజిటల్ చెల్లింపుల విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, ఈ తరహా చెల్లింపులకు మరింత భద్రత కల్పించే ఉద్దేశంతో ఈవిధానాన్ని తీసుకు రానున్నారు. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ ఈ విషయాన్ని తెలియచేశారు. డిజిటల్ చెల్లింపులకు కొన్నేళ్లుగా ఆర్‌బిఐ ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా ఈ తరహా లావాదేవీల భద్రత కోసం అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్‌అథంటికేషన్‌ను బ్యాంకులకు సూచించింది. దీంతో చాలా వరకు బ్యాంకులు ఓటిపి ఆధారిత విధానాన్ని అనుసరిస్తున్నాయి. అయితే సాంకేతికతవృద్ధి చెందుతున్న వేళ పలు ప్రత్యామ్నాయ విధానాలు అందుబాటులోకి వచ్చాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపులకు మరింత భద్రత తీసుకొచ్చేందుకు గానూ విధిగా అనుసరించేలా కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొస్తామని చెప్పారు. దీనికి సంబంధించి విడిగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. డిజిటల్ లావాదేవీలు జరపడానికి ఒటిపికి ప్రత్యామ్నాయ విధానాలను సూచించొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్‌బిఐ ఎఫెక్ట్..

## వడ్డీరేట్లపై ఆర్‌బిఐ వ్యాఖ్యలే మూలం

**ముంబై, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరపతి విధాన నిర్ణయాల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఊహించినట్లుగానే మరోసారి వడ్డీరేట్లను ఉంచినప్పటికీ, ద్రవ్యోల్బణం విషయంలో గవర్నర్ శక్తికాంత దాస్ చేసిన వ్యాఖ్యలు ఇన్వెస్టర్లను మెప్పించలేదు. ఆర్‌బిఐ నిర్దేశించుకున్న లక్ష్యమైన 4శాతంపైన ద్రవ్యోల్బణం ఉందని చెబుతూనే, వడ్డీరేట్ల తగ్గింపు ఇప్పట్లో ఉండబోదన్న సంకేతాలిచ్చారు. దీంతో బ్యాంకు, ఆటో షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 723.57పాయింట్ల నష్టంతో 71,428.43 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 212.55 పాయింట్లు క్షీణించి 21,717.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగి సాయి. ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.95 రూపాయలుగా ఉంది.

# ఎడ్‌టెక్ కంపెనీకి లా ట్రిబ్యునల్ నోటీసులు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఫ్రాన్స్ కంపెనీ పిటీషన్ దాఖలు చేయడంతో బైజూస్ సంస్థ తాజాగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ (ఎన్‌సిఎల్‌టి) నోటీసులు అందుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ సర్వీసెస్ పిటీషన్ వేయడంతో బైజూస్‌కు నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్ నోటీసులు ఇష్యూ చేసింది. బైజూస్ ఎడ్‌టెక్ కంపెనీ రూ.4 కోట్లు అప్పు పడిందని, దాన్ని తిరిగి చెల్లించడం లేదని ఈ పిటీషన్‌లో టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ పేర్కొంది. నిబంధనల ప్రకారం నోటీసులపై బైజూస్ రెండు వారాల్లో స్పందించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, టెలీపెర్ఫార్మెన్స్‌తో పాటు ఇతర కొన్ని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలతో 2022 మధ్య వరకు బైజూస్ వ్యాపారం చేసింది. ఈ కంపెనీలు బైజూస్‌కు కాలింగ్ ఏజెంట్ల సేవలందించేవి. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా టెలీపెర్ఫార్మెన్స్, కోజెంట్ బైజూస్‌కు నిధులు నిలిపివేసినట్లు తెలిసింది. వడ్డీరేట్లు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు బైజూస్ అమెరికా విభాగం ఆల్ఫా 2021లో టెర్మ్‌లోన్ బీ తీసుకుంది.




అయితే కంపెనీ500మిలియన్ డాలర్ల మొత్తాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఇతరఅనుబంధ సంస్థలకు బదలాయించిందని, రుణ చెల్లింపులను వేగవంతం చేయాలని రుణదాతలు అమెరికాలోని డెలావేర్ కోర్టును గతంలో ఆశ్రయించిన విషయం విదితమే. దీన్ని న్యాయస్థానంలో సవాలు చేసిన బైజూస్, రుణ దాతలతో వివాదాన్ని పరిష్కరించుకునే ప్రయత్నాల్లో ఉంది.

# నిరంతర ఉల్లంఘనల వల్లే పేటిఎంపై ఆంక్షలు: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** పేటిఎం వ్యవహారంపై ఆర్‌బిఐ తొలిసారి స్పందించింది. ఈ విషయంలో వ్యవస్థాగతంగా ఎలాంటి లోపాలు లేవని, కేవలం తరచూ నిబంధనలను ఉల్లంఘించటం వల్లే చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అయితే ఏ విషయంలో నిబంధనలను పాటించలేదనేది చెప్పడానికి మాత్రం నిరాకరించారు. ఆర్‌బిఐ బాధ్యతాయుత నియంత్రణ సంస్థ అని దాస్ అన్నారు. వివిధ కంపెనీలతో పరస్పర అవగాహనతో పనిచేస్తుందని తెలిపారు. నిబంధనలు అమలు చేయడానికి తగినంత సమయం ఇస్తామని చెప్పారు. సమస్య తీవ్రతను బట్టే చర్యలు ఉంటాయని తెలిపారు. వ్యవస్థాగత స్థిరత్వం, కస్టమర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసమే పేటిఎంపై ఆంక్షలు విధించామని చెప్పారు. ఆర్థిక రంగంలో వచ్చే వినూత్న ఆవిష్కరణలకు




మద్దతునివ్వడానికి ఆర్‌బిఐ ఎప్పుడూ కట్టుబడి ఉందని, దాంట్లో ఎలాంటి అనుమానం లేదని దాస్ స్పష్టం చేశారు. పేటిఎం విషయంలో వివిధ వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, త్వరలోనే వాటికి సమాధానాలు చెబుతామని వెల్లడించారు. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో పేటిఎంకు చెందిన వివిధ వ్యాపార సంస్థలపై నియంత్రణ సంస్థలు దృష్టిసారించాయి. వివిధ అంశాల్లో నిబంధనలను పాటిస్తున్నాయా, లేదా అని తనిఖీ చేస్తున్నాయి. తాజాగా ఈ సంస్థకు చెందిన వెల్త్ మేనేజ్‌మెంట్ విభాగం 'పేటిఎం మనీ'పై 'సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్' సమీక్ష ప్రారంభించింది. కెవైసి నిబంధనలేమైనా ఉల్లంఘించిదేమో పరిశీలిస్తోంది. రెండో రోజు విరామం తర్వాత పేటిఎం షేర్లు మళ్లీ గురువారం నష్టాల్లోకి జారుకున్నాయి. బిఎస్‌ఇలో 9.99 శాతం క్షీణించి రూ.447.10 వద్ద లోయర్ సర్క్యూట్‌కి చేరాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.28,300 కోట్లకు పడిపోయింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.